

అనుదినం జనపక్షం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1 హన్మకొండ,వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్
శనివారం 06 మే 2023







అర్హులైన జర్నలిస్టులకు నివేశన స్థలాలివ్వాలి
మంత్రి కేటీఆర్‌కు వినతిపత్రం

నవతెలంగాణ-వరంగల్

గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ పరిధిలోని అర్హులైన జర్నలిస్టులందరికీ నివేశన స్థలాలివ్వాలని బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మున్సిపల్, ఐటి, పరిశ్రమల మంత్రి కేటీఆర్‌కు జర్నలిస్టు సంఘాలు, వరంగల్ ప్రెస్‌క్లబ్ నేతలు మెమరాండం సమర్పించి కోరారు. శుక్రవారం సాయంత్రం హన్మకొండ బిఆర్ఎస్ జిల్లా కార్యాలయం ప్రారంభించిన అనంతరం మంత్రి కేటీఆర్‌ను వరంగల్ ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారం సదయ్య, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి బొక్కా దయాసాగర్, టిడబ్ల్యూజెయు (ఐజెయు) జిల్లా అధ్యక్షులు గడ్డం రాజిరెడ్డి, టిడబ్ల్యూజెయు జిల్లా అధ్యక్షులు మస్కపురి సుధాకర్, ప్రెస్‌క్లబ్ కోశాధికారి అమర్, ఉపాధ్యక్షులు శ్యాంకుమార్, విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



మార్క్సిజం విశిష్టమైన సిద్ధాంతం
సీపీఐ(ఎం) జిల్లా కన్వీనర్ బొట్ల చక్రపాణి

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

ప్రపంచ మేధావి కారల్‌మార్క్స్ 205వ జయంతిని సీపీఐ(ఎం) హనుమకొండ జిల్లా కార్యాలయం లో శుక్రవారం గొడుగు వెంకట్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మార్క్స్ చిత్రపటానికి జిల్లా కన్వీనర్ బొట్ల చక్రపాణి, ఎం చుక్కయ్య పూలమాలవేసి నివాళులార్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మే 5న ప్రపంచ వ్యాప్తంగా కారల్ మార్క్స్ జయంతి ఉత్సవాలు జరుపుకుంటున్నారని అన్నారు. మార్క్స్ ప్రపంచాన్ని వీడిపోయిన అనంతరం మార్క్సిజానికి కాలం చెల్లిందని, అది ఇప్పటి కాలానికి వర్తించే సిద్ధాంతం కాదని ఎన్ని సార్లు చెప్తూ వచ్చారో పరిశీలిస్తే ఆశ్చర్యం కలుగుతుందన్నారు. అయితే ప్రతిసారీ మార్క్స్, అతని సిద్ధాంతం మళ్లీ, మళ్లీ ప్రజల దృష్టిని ఆకర్షిస్తూ తన ప్రాధాన్యతను చాటి చెప్తూనే వస్తుందని అన్నారు. మార్క్సిజం సమాజ గతిని, చారిత్రక మార్పును వివరించే విశిష్టమైన సిద్ధాంతం అని అన్నారు. ఎప్పటికీ ఆ సిద్ధాంతం సజీవంగానే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు టి ఉప్పలయ్య, మంద సంపత్, టోట్టే మల్లేశం రాజేందర్, రమ, రాధికా, స్నేహ, సుమలత తదితరులు పాల్గొన్నారు.



మానవాళి విముక్తికి మార్క్సిజమే సరైన మార్గం
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి

నవతెలంగాణ-జనగామ

మానవాళి విముక్తికి మార్క్సిజమే సరైన మార్గమని సిపిఎం జనగాం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక సిపిఎం జిల్లా కార్యాలయంలో కారల్ మార్క్స్ 205వ జయంతిని పురస్కరించుకొని జిల్లా నాయకత్వం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానిక పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షత వహించగా కనకారెడ్డి హాజరై మాట్లాడారు. పెట్టుబడిదారు సమాజంలో ఆర్థిక అసమానతలు రోజురోజుకు పెరుగుతున్నాయని అన్నారు. ఆర్థిక అసమానతలు లేని దోపిడి రహిత సమాజం రావాలంటే మార్క్సిజం తోనే సాధ్యమని తెలిపారు. ప్రతి ఒక్కరూ కారల్ మార్క్స్ జీవితాన్ని అధ్యయనం చేయాలని మార్క్సిజం వెలుగు బాటలో నడవాలని పిలుపునిచ్చారు. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్, పట్టణ కమిటీ సభ్యులు బాల్నే వెంకట మల్లయ్య, నాయకులు తూడి దేవాదానం, బి కరుణాకర్ కొండ పాండు, తదితరులు పాల్గొన్నారు.



బహిరంగ సభను విజయవంతం చేయాలి
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు

నవతెలంగాణ-భూపాలపల్లి

ఈనెల 7న జిల్లా కేంద్రంలో జరిగే బహిరంగ సభ ను విజయవంతం చేయాలని సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని విరివిరిగా విరాళాలు ఇవ్వండి అంటూ జాతాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడే వారోత్సవాల భాగంగా జిల్లాలో ఈ నెల ఒకటి నుండి ఏడో తారీఖు వరకు ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. కేంద్రంలో మోడీ సర్కారు అధికారంలోకి వచ్చిన ఇప్పటివరకు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు నిర్లక్ష్యం చేసిందన్నారు. సింగరేణి బొగ్గు బ్లాక్ లను ప్రవేటికరిస్తుందన్నారు. జీరో అకౌంట్ ఉన్న ఒక్కొక్కరి అకౌంట్‌లో రూ.15 లక్షలు ఇస్తామని చెప్పి పెద్ద నోట్లను రద్దు చేసి ప్రజల మీద పెనుబారం మోపిందన్నారు. ఉపాధి హామీ చట్టం అటవీ హక్కుల చట్టాలను నిర్వీర్యం చేస్తుందన్నారు. మోడీ ప్రభుత్వం లో దళితులు, గిరిజనులు, మహిళలు, మైనార్టీలకు హక్కులు లేకుండా ఉక్కు పాదం మోపుతుంది. రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతూ మనధర్మ శాస్త్రాన్ని అమలు చేస్తుందన్నారు. కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు కోడ్స్‌గా విభజించి పెట్టుబడుదారులకు దోచిపెడుతోందన్నారు. రోజుకూలి 176 రూపాయలుగా మోడీ ప్రభుత్వం నిర్ణయించడం దుర్మార్గం అన్నారు. ఈనెల 7న జరిగే బహిరంగ సభకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ నాయకులు జి నాగయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ వెంకటేష్, తదితరులు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెలిశెట్టి రాజయ్య, గుర్రం దేవేందర్, ఆతుకూరి శ్రీకాంత్ ,ఏ శ్రీధర్ శ్రావణ్, వెంకటేష్, మహేందర్, రవికుమార్,లక్ష్మి, రవి, కోమల,సుశీల,సుజాత, రాజక్క తదితరులు పాల్గొన్నారు.

మతం పేరిట మంటలు-నియంత్రుత్వానికి మోదీ యత్నం

విభజన చట్టానికి కేంద్రం తూట్లు
చిల్లరగాడు బండి సంజయ్
జీఓ 58, 59 ద్వారా 1,200 మందికి పట్టాలు
'దాస్యం'కు 70 మెజార్టీ ఇవ్వండి..
పురపాలక, ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి కేటీఆర్



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

మతం పేరిట మంటలు పెడుతూ, దేశంలో రాష్ట్రాల్లో ప్రభుత్వాలను పడగొట్టి నియంతృత్వాన్ని తీసుకురావడానికి ప్రధాని మోదీ ప్రయత్నిస్తున్నారని బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, పురపాలక, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ విమర్శించారు. శుక్రవారం హన్మకొండ జిల్లాకేంద్రం లో రూ.181.45 కోట్ల అభివృద్ధి పనులకు మంత్రి కేటీఆర్ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. హన్మకొండ జిల్లా బీఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కాజీపేట సెయింట్ గాబ్రియేల్స్ హై స్కూల్‌లో ఏర్పాటు చేసిన బహిరంగసభకు పార్టీ హన్మకొండ జిల్లా అధ్యక్షులు, ఛీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అధ్యక్షత వహించగా మంత్రి కేటీఆర్ పాల్గొని మాట్లాడారు. గతంలో నెత్తురు పారిన తెలంగాణలో రాష్ట్రం వచ్చాక నీళ్లు పారుతున్నాయన్నారు. బిజెపి నేతలు మాత్రం నెత్తురు పారే తెలంగాణ కోసం ప్రయత్నిస్తున్నారన్నారు. నీరు పారే తెలంగాణ కావాలా ? నెత్తురు పారే తెలంగాణ కావాలా ? ప్రజలు ఆలోచించాలన్నారు. మతం పేరిట మంటలు పెట్టడం తప్పా బిజెపి నేతలు ఒక్కటన్నా మంచి పని చేశారా ? అని ప్రశ్నించారు. మీకు దమ్ముంటే మేం ఒక్క మంచి పని చేస్తే, మీరు రెండు మంచి పనులు చేయాలని సవాల్ విసిరారు. అబద్ధాలు ఆడుతూ రాజకీయాలు చేయడం కాదని, దమ్ముంటే వరంగల్‌కు వచ్చి వరంగల్ అభివృద్ధికి ఏం చేశారో చెప్పాలన్నారు. జన్‌ధన్ ఖాతాలు తెరిస్తే నల్లధనం తెచ్చి ప్రతి ఒక్కరి ఖాతాలో వేస్తామని చెప్పిన ప్రధాని మోదీ నేటికీ ఒక్క రూపాయి కూడా వేయలేదన్నారు. యేటా 2 కోట్ల ఉద్యోగాలిస్తామని చెప్పి, ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదన్నారు. ఇప్పుడేమో బిజెపి నేతలు నిరుద్యోగ జంగ్ అంటూ డైలాగులు కొడుతున్నారన్నారు. ఈ విషయంలో రాజకీయ నిరుద్యోగులు చేస్తున్న అభద్ధాల ప్రచారం పట్ల అప్రమత్తంగా వుండాలన్నారు. బిజెపి దగా పార్టీగా అభివర్ణించారు. తెలంగాణలో ఐఐఎం సంస్థ ఏర్పాటుకు నాడు విద్యామంత్రిగా వున్న కడియం శ్రీహరి, వినోద్‌కుమార్ కృషి చేసినా కేంద్రం పట్టించుకోలేదన్నారు. వరంగల్‌ను నేడు హెల్త్ సిటీగా మార్చుతున్నామన్నారు. దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ ఆసుపత్రిని రూ.1,116 కోట్లతో నిర్మిస్తున్నామన్నారు. 2 వేల పడకలతో పేదలకు వైద్యం అందించడానికి కృషి చేస్తున్నామన్నారు. ఇప్పటికే వరంగల్‌కు పలు ఐటీ కంపెనీలు వచ్చాయని, నేడు 4 ఐటి కంపెనీలతో ఒప్పందాలు చేసుకోవడం జరిగిందన్నారు. జెన్‌పాక్, హెచ్‌ఆర్‌టి నెక్ట్స్, ఎల్‌టిఐ మైండ్‌ట్రీ, హెక్సాండ్రా కంపెనీలతో ఒప్పందాలు జరిగాయన్నారు. ఈ కంపెనీల ద్వారా ప్రస్తుతం 400 మందికి ఉపాధి అవకాశాలు లభించాయని, మరో 600 మందికి త్వరలోనే ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విభజన చట్టానికి తూట్లు పొడిచిందన్నారు. విభజన చట్టంలో కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని హామినిచ్చినా, సిగ్గులేని రైల్వే మంత్రి దేశంలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీల అవసరం లేదని నిస్సిగ్గుగా చెప్పారన్నారు. ప్రధాని మోదీ స్వరాష్ట్రం గుజరాత్‌లో మాత్రం రూ.20 వేల కోట్లతో రైల్వే కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తున్నారన్నారు. ములుగులో భూమి ఇచ్చినా నేటికి గిరిజన విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయలేకపోయారన్నారు. జీవో 58, 59 ద్వారా వరంగల్ నగరంలో 1,200 మందికి పట్టాలు రానున్నాయని మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. వరంగల్‌లో ఐటి హబ్ కాకుండా హెల్త్ హబ్‌గా తీర్చిదిద్దుతామన్నారు. వరంగల్ నగరంలో మిషన్ భగీరథకు రూ.640 కోట్లు ఖర్చు పెట్టామన్నారు. రూ.85 కోట్లతో కాళోజీ కళాక్షేత్రం నిర్మాణంలో ఉందన్నారు. ఆగస్టు లేదా సెప్టెంబర్ మాసంలో పూర్తి చేసి వరంగల్‌కు కానుకగా ఇస్తామన్నారు. రూ.75 కోట్లతో వరంగల్, హన్మకొండలలో నూతన బస్టాండ్‌లను నిర్మించనున్నట్లు చెప్పారు. ఫాతిమానగర్‌లో రూఐ.78 కోట్లతో ఆర్‌ఓబిని నిర్మిస్తున్నామని, దర్గాలోనూ మరో రూ. 65 కోట్లతో ఆర్‌ఓబీ నిర్మించనున్నట్లు చెప్పారు. చిల్లర మల్లర రాజకీయాలు చేసే బిజేపీ నాయకుడు ఇక్కడే పదో తరగతి పేపర్‌లను ఫోటో తీసి, లీకైందని అబద్ధాలు ప్రచారం చేసి ప్రభుత్వాన్ని బద్నామ్ చేయాలని చూశాడని మంత్రి కేటీఆర్, బండి సంజయ్‌నుద్దేశించి వ్యాఖ్యానించారు. ఇంత చిల్లర రాజకీయాలు చేసేటోన్ని ఎవరిని చూడలేదన్నారు. పోలీసులు కేసు పెట్టి జైలుకు పంపితే, బయటకు రాగానే ఆయన ఉద్యమం చేసి బయటకు వచ్చినట్టు పూల దండలేసి ఊరేగించారని, ఇదీ బిజెపి సంస్కృతి అని దుయ్యబట్టారు. వీళ్లను అరెస్ట్ చేశాక ఒక్క పేపర్ లీక్ కాలేదన్నారు.ఈ సభలో మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్, మేయర్ గుండు సుధారాణి, ఎంపీలు దయాకర్, మాలోత్ కవిత, ఎమ్మెల్సీలు కడియం శ్రీహరి, బస్వరాజ్ సారయ్య, పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, పాడి కౌశిక్‌రెడ్డి, టి. రవీందర్‌రావు, ఎమ్మెల్యేలు టి రాజయ్య, నన్నపునేని నరేందర్, అరూరి రమేష్, చల్లా ధర్మారెడ్డి, పెద్ది సుదర్శన్‌రెడ్డి, శంకర్‌నాయక్, వి సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వినయ్‌కి 70 వేల మెజార్టీ ఇవ్వండి..

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడిగా నేడు బాధ్యతలు తీసుకున్న దాస్యం వినయ్‌భాస్కర్‌ను గతంలో 35 వేల మెజార్టీతో గెలిపించారని, ఈసారి 70 వేల మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు మంత్రి కేటీఆర్ పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షుడిగా వినయ్ అన్ని మండలాలు తిరగాల్సి వుందని, ఇక ఆయన్ను గెలిపించే బాధ్యత మీదేనని పార్టీ శ్రేణులను కోరారు.

ఆధ్యాత్మిక, పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దండి : దాస్యం వినయ్‌భాస్కర్

వరంగల్ నగరాన్ని ఆధ్యాత్మిక, పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దాలని ఛీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ మంత్రి కేటీఆర్‌ను కోరారు. నా 30 ఏండ్ల రాజకీయ జీవితంలో ఎన్నో అవమానాలు, కష్టాలు, నష్టాలు చవిచూశానని, ఆయా సందర్భాల్లో నాకు అండగా నిలిచినవారంతా నేడు ఈ వేదిక ముందున్నారన్నారు. వారందరి అండదండలతోనే కార్పొరేటర్‌గా, ఎమ్మెల్యేగా గెలిచానని, ఈ పదవి సీఎం కేసీఆర్ భిక్షే నన్నారు. ప్రతి విషయంలో నాకు సలహాలు, సూచనలిచ్చి నన్ను ముందుకు నడిపిస్తున్న రామన్నకు హృదయపూర్వక కృతజ్ఞతలన్నారు. 30 ఏండ్లుగా పేదలు అభద్రతాభావంలో బతికారని, ఈరోజు జీవో 58 కింద వారికి పట్టాలివ్వడం నాకెంతో సంతృప్తిని ఛ్చిందన్నారు.

పర్యటనలో తీవ్ర జాప్యం

మంత్రి కేటీఆర్ పర్యటనలో భాగంగా ఏర్పాటు చేసిన బహిరంగసభ గంటన్నర ఆలస్యంగా ప్రారంభమైంది. సాయంత్రం 6.00 గంటలకు ప్రారంభం కావాల్సిన సభ 7.30కు ప్రారంభమైంది. దీంతో మంత్రి కేటీఆర్ సభకు వచ్చినా నగరవాసులు చాలా మంది సభ ప్రారంభానికి ముందే వెనుతిరగడం కనిపించింది. భారీగా ముందుగానే సభాప్రాంగణానికి చేరుకున్న ప్రజలు ఆలస్యంతో వెనుతిరిగారు. పెద్ద ఎత్తున కార్యక్రమాలు పెట్టడంతో జాప్యం జరిగింది. దీంతో సభలో మంత్రి కేటీఆర్‌తోపాటు ఛీఫ్ విప్ వినయ్‌భాస్కర్ మాత్రమే ప్రసంగించారు.

ముందస్తు అరెస్టులు

మంత్రి కేటీఆర్ పర్యటనలో భాగంగా సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శివర్గసభ్యులు టి. ఉప్పలయ్యను ముందస్తు అరెస్ట్ చేశారు. దీంతో సిపిఐ (ఎం) పార్టీ శ్రేణులు కెయు పోలీసు స్టేషన్ ముందు ఆందోళనకు దిగాయి. బిజెపి అధికార ప్రతినిధి రాకేష్‌రెడ్డిని హౌజ్ అరెస్ట్ చేశారు. కెయులో పలువురు విద్యార్థి నేతలను, ఎమ్మార్పీఎస్ నేతలను అదుపులోకి తీసుకున్నారు.



డీఎస్పీ రవీందర్‌ను కలిసిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా నూతన డీఎస్పీగా నియమితులైన ఎన్ రవిందర్ ని బిఆర్ఎస్ నాయకులు గంగ్రకోట సుదీర్ యాదవ్, పత్తిపల్లి ఎంపీటీసీ మహేష్ నాయక్‌లు శుక్రవారం తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

రైతాంగానికి అండగా తెలంగాణ ప్రభుత్వం
మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు





నవతెలంగాణ-పాలకుర్తి

రైతాంగానికి తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందనిరాష్ట్ర పంచాయతీల శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శుక్రవారం జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో రైతు సేవ సహకార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మక్కల కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సి హెచ్ శివలింగయ్య తో కలిసి మంత్రి దయాకర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. సిఎం కెసిఆర్ ఆధ్వర్యంలోనే రైతు రాజ్యం వచ్చిందని, ప్రతిపక్షాల మాటలు నమ్మితే నట్టేట మునిగినట్లేనని అన్నారు ప్రభుత్వానికి భారమైనా, రైతుల కోసమే ప్రభుత్వం ఒకవైపు ధాన్యం, మరోవైపు మక్కలను కోనుగోలు చేస్తుందన్నారు. ప్రకతి కోపిస్తే రైతులు నిండా మునుగుతుంటే అకాల వర్షాలు రైతాంగాన్ని అతలాకుతలం చేస్తుంటే దేశంలో ఎక్కడా లేని విధంగా ఎకరాకు రూ.10వేల పంట నష్ట పరిహారాన్ని ప్రకటించారని తెలిపారు. చివరకు ధాన్యం తడిసిపోయి మొలకెత్తుతుంటే, దాన్ని కూడా కొనుగోలు చేస్తామని ప్రకటించారని తెలిపారు.మక్కలను పంటలుగా వేయవద్దని చెప్పినా రైతులు వేశారని రైతుల పరిస్థితిని అర్థం చేసుకున్న కెసిఆర్ మక్కలను కొనుగోలు చేస్తామని మద్దతు ధర ప్రటించే సరికి ప్రైవేటు వ్యాపారులు కూడా మక్కలకు రేటు పెంచారని అన్నారు. రైతుల కోసం ఎన్నో విధాలుగా సీఎం కెసిఆర్ చేస్తుంటే, ప్రతిపక్షాలు మాత్రం లేనిపోని ఆరోపణలు చేస్తున్నాయని, ప్రతిపక్షాలను నమ్మకుంటే నట్టేట మునిగినట్లేనని అన్నారు. ఇంతకాలంగా రైతులను ప్రతిపక్షాలు అధికారంలో ఉన్నప్పుడు పట్టించుకుంటే. ఇవ్వాళ ఈ పరిస్థితి ఉండేదా? అని మంత్రి అన్నారు. రైతుల ధాన్యం కొనుగోలు తరహాలోనే, మక్కల కొనుగోలు కూడా జరగుతుందని,రైతులు సహకరించాలని కోరారు. అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా డి ఆర్ డి ఎ అధికారి రాంరెడ్డి, ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జెడ్పిటిసి పుస్కురి శ్రీనివాసరావు, సహకార బ్యాంకు చైర్మన్ బొబ్బల అశోక్ రెడ్డి జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఎండి మదార్, రైతు బంధు మండల కన్వీనర్ వీరమని యాకాంతరావు సహకార బ్యాంక్ వైస్ చైర్మన్ కారుపోతుల వేణు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్ కుమార్, ఉపాధ్యక్షులు పాము శ్రీనివాస్,ఎంపీటీసీ ఎడవల్లి పురుషోత్తం, అధికారులు పాల్గొన్నారు.

భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి

ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శుక్రవారం పాలకుర్తి మండల కేంద్రంలోని పాటి మీది ఆంజనేయస్వామి ఆలయం నుండి హనుమాన్ భక్తులు నిర్వహించిన హనుమాన్ శోభ యాత్రలో విజయవాడ హనుమాన్ తొలి మాలాదరణ పీఠాధిపతి శ్రీశ్రీ దుర్గాప్రసాద్‌తో కలిసి మంత్రి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాటి మీది ఆంజనేయ స్వామి గుడి నిర్మాణానికి కావలసి నన్ని నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. వెంటనే అంచనాలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. త్వరలో గుడి నిర్మాణం పూర్తి చేసుకొని ఇప్పుడు నిర్వహిస్తున్న హనుమాన్ ఉత్సవాలు మరింత ఘనంగా నిర్వహించాలని సూచించారు. కొందరు దేవుడు పేరుతో రాజకీయాలు చేస్తున్నారని అలాంటి వారిని ఇలాంటి ఉత్సవాలకు దూరంగా పెట్టాలని చెప్పారు. ఆలయంలో ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి హోమంలో పాల్గొన్నారు. ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జెడ్పిటిసి పుస్కూరి శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, ఆలయ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్యశర్మ, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్ కుమార్, ఉపాధ్యక్షుడు పాము శ్రీనివాస్,ఆలయ అర్చకులు గంగు రఘుశర్మ, చిట్ మట్ భరత్ కుమార్,హనుమాన్ భక్తులు, ధర్మకర్తలు, అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు మరమత్తు పనులు పూర్తి చేయాలి
జిల్లా కలెక్టర్ ఎస్ కష్ణ ఆదిత్య

నవతెలంగాణ - ములుగు

మారుముల ఏజెన్సీ ప్రాంతమైనందున అటవీ ఏరియాలో సెల్ టవర్స్ రిపేర్‌లో ఉంటే వాటిని త్వరగా పూర్తి చేయాలని జియో ఎయిర్టెల్ సిగ్నల్ ఎక్కువగా ఉండేలా చూడాలని అందుకు కొత్త టవర్స్ ఏర్పాటు చేసేలా ప్రతిపాదనలు పంపించాలని, ప్రభుత్వ స్థలం కేటాయించాలని జిల్లా కలెక్టర్ ఎస్ కృష్ణ ఆదిత్య ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ గౌస్ ఆలంతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఇప్పటివరకు పంచాయతీరాజ్ ఆర్ అండ్ బి జాతీయ రహదారుల మంజూరైన రోడ్డు పనులు త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీ మర్మాల అటవీ ప్రాంతాల్లో సెల్ సిగ్నల్స్ లేని ఏరియాలో సెల్ టవర్స్ ఏర్పాట్లు చేయాలని కోరారు. అందుకు ప్రత్యేక అధికారులు మండల తాహసిల్దార్లు ప్రతిపాదనలు పంపించాలని కలెక్టర్ ఆదేశించారు. స్వచ్ఛ భారత్ గ్రామీణ్ లో భాగంగా ప్రతి మండల ప్రత్యేక అధికారులు ఆయా గ్రామాలను సందర్శించే కార్యక్రమాన్ని ఈనెల 15 నుండి ప్రారంభించాలని అన్నారు. ప్రతి గ్రామంలో ఇరిగేషన్ వాటర్ ట్యాంకుల మరమ్మత్తులు చేయాలని కొత్త వాటికి ప్రతిపాదనలు పంపించాలని ఆదేశించారు. మంగపేట ఏటూరు నాగారం కన్నాయిగూడెం వాజేడు వెంకటాపురం తడువాయి ములుగు వెంకటాపూర్ గోవిందరావుపేట మండలాల్లో మంజూరైన రోడ్డు మరమ్మత్తులు ఈనెల 31 వరకు పూర్తి చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి పోలీస్ శాఖ సమన్వయంతో చర్యలు తీసుకోవాలని అన్నారు. సీఎం కప్ టోర్నమెంట్ జిల్లాలోని అండర్ 17 వయసు గల యువ క్రీడాకారులను ఎంపిక చేసి సీఎం కప్ టోర్నమెంట్ విజయవంతం చేయాలని అన్నారు. డిపిఓ వెంకయ్య జెడ్పి సీఈవో ప్రసన్నారాణి, డిఆర్డిఓ నాగ పద్మజ డిఎస్పి రవీందర్ ములుగు సిఐ రంజిత్ కుమార్ ఎస్సై పవన్ కుమార్ తాడువాయి తహసిల్దార్ శ్రీనివాస్, వెంకటాపురం తాహసిల్దార్ నాగరాజు,అయా మండలాల తహసిల్దార్లు సంజీవ, లక్ష్మణ్ రాజ్ కుమార్, ఎంపీడీవోలు, ఫణి, ప్రవీణ్ శ్రీనివాస్, ఎగ్బాల్, మండల పంచాయతీ అధికారులు రహీం, రాధిక, గ్రామపంచాయతీ ఈ ఆపరేటర్లు సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక లారీ బీభత్సం
ఆగివున్న ఆటోను ఢీకొట్టిన వైనం... నలుగురికి తీవ్రగాయాలు

నవతెలంగాణ-వెంకటాపురం



ములుగు జిల్లా వెంకటాపురం మండలం యోగీతా నగర్ వద్ద శుక్రవారం ఆగివున్న ఆటోను ఇసుక లారీ వేగంగా ఢీకొట్టింది. ఆటోలో ఉన్న పదిమందికి గాయాలు అయ్యాయి. నలుగురి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం భద్రాచలం తరలించారు. ఏటూరునాగారం నుంచి వెంకటాపురం ప్రయాణికులను తరలిస్తున్న ఆటో యోగితనగర్ (మైతాపురం) కాలనీ వద్ద ఆటో ఆపి ప్రయాణికులను దింపుతున్నారు. అదే సమయంలో చర్లనుంచి వేగంగా వస్తున్న ఇసుక లారీ ఆగివున్న ఆటోను బలంగా డీ కొట్టింది. అందులో ఉన్న ప్రయాణికులకు గాయాలయ్యాయి.వారిని హుటాహుటిన వెంకటాపురం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మొరుమూరుకు చెందిన ఉమామహేశ్వర రావు, మైతాపురం కుచెందిన భా వన, రజిత .భోధపురం కు చెందిన కష్టా రావు లకు తీవ్ర స్థాయిలో గాయలైనట్లు వారిని మెరుగైన వైద్యం కోసం భద్రాచలం తరలించినట్లు వైద్యాధికారి శ్రేష్ఠ పేర్కొన్నారు. పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రాణం తీసిన సెల్‌ఫోన్ వివాదం
అక్క చెల్లెల్ల మధ్య గొడవ... అక్క ఆత్మహత్య .. కుటుంబంలో విషాదం

నవతెలంగాణ-రేగొండ



సెల్ ఫోన్ విషయంలో అక్క చెల్లెళ్ళ మధ్య గొడవ జరిగి అక్క పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన రేగొండ, మండలం రామన్న గూడెం తండాలో గ్రామంలో జరిగింది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం రామన్న గూడెం,గ్రామానికి చెందిన, జగ్గు రవి కూతురు జగ్గు రమ్య(22) విద్యార్థిని గురువారం తన సెల్ ఫోన్ ఎక్కడో పోయిందని. తన సెల్ ఫోన్ జగ్గు రవి చెల్లెలి కూతురును జగ్గు కావ్యాను అడిగింది. కాగా తాను తియ్యలేదు నాకు తెలియదు అని చెప్పింది. అయినా జగ్గు రమ్య వినకుండా గొడవకు దిగింది.రవి నేను కొనిస్తాను గొడవ పడకండి అని చెప్పినా వినలేదు. అవేశంతో ఇంట్లోకి వెళ్లి పురుగుల మందు తీసుకొచ్చి కుటుంబ సభ్యుల ముందే తాగింది. దీంతో కుటుంబ సభ్యులు పరకాల సివిల్ హాస్పటల్‌కు ఆమెను తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో వరంగల్ తరలిస్తున్న క్రమంలో మృతి చెందినట్టు తెలిపారు. విషయం ఎస్ఐ ననిగంటి శ్రీకాంత్‌రెడ్డికి తెలిపారు. రమ్య తాతమ్మ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బీఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీల మధ్య ఒప్పంద రాజకీయం : బీజేపీ

నవతెలంగాణ - ములుగు

కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్‌ని గెలిపిస్తే బజరంగ్ దళ్‌ని రద్దు చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టడాన్ని నిరసిస్తూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ పిలుపుమేరకు బిజెపి ములుగు జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం కాంగ్రెస్ కార్యాలయ ముట్టడికి ప్రయత్నిస్తున్న బిజెపి శ్రేణులను పోలీసులు జిల్లా కార్యాలయం నందు అడుకున్నారు. శాంతియుతంగా నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడానికి అనుమతించాలని కోరిన పోలీసులు వినకపోవడంతో బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలోనే నిరసన చేపట్టి హనుమాన్ చాలీసాని పాటించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్ ,కాంగ్రెస్ పార్టీల మధ్య ఒప్పంద రాజకీయం నడుస్తుందని అన్నారు. రెండు పార్టీలు కలిపి హిందువులపై కుట్రపూరిత రాజకీయాలకు పాల్పడుతున్నారన్నారు. మత విద్వేషాలు రెచ్చగొట్టి అల్లర్లు జరిగేలా ప్రేరేపిస్తున్న పిఎఫ్ఐతో పోల్చడం కాంగ్రెస్ కుట్రపూరిత రాజకీయాలకి అద్దం పడుతుందన్నారు. కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్తారని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి నగరపు రమేష్,నియోజకవర్గం కన్వీనర్ సిరికొండ బలరాం, రాష్ట్ర గిరిజన పాలసీ అండ్ రీసెర్చ్ కన్వీనర్ భూక్య రాజు నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు అడప బిక్షపతి,కార్యదర్శి శీలమంతుల రవీంద్ర చారి, ప్రచార కార్యదర్శి దొంతి రెడ్డి రవి రెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షులు కృష్ణకర్రావు, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు పరమేశ్వర్, యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాకేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలి
తహసిల్దార్ కార్యాలయం ఎదుట రైతు కూలీ సంఘం ధర్నా

నవతెలంగాణ-గణపురం

అకాల వర్షం వడగండ్ల వాన వలన పంట నష్టపోయిన రైతులకు కేసీఆర్ ప్రకటించిన నష్ట పరిహారాన్ని వెంటనే చెల్లించాలని అఖిలభారత రైతు కూలి సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ మొగిలి, ప్రతాపరెడ్డిలు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో తాహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. అనంతరం ఎమ్మార్వై దేవేందర్‌కు మెమోరాండం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అకాల వర్షం వల్ల పంటలు మొత్తం దెబ్బతిన్నాయన్నారు. ఇప్పటివరకు పంట నష్టం అంచనా వేయకపోవడం విడ్డూరమన్నారు. ముఖ్యమంత్రి ప్రకటించిన నష్టపరిహారం పదివేల రూపాయలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు రైతుల సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యారన్నారు. వర్షాలతో పంట నష్టపోయిన రైతులను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. పంట నష్టపోయిన రైతులకు మొక్కజొన్న ఎకరాకు రూ.20.000వేలు, వరి పంటకు రూ.25000 మిర్చి పంటకు రూ.50,000వేలు, మామిడి పంటకు రూ.75 వేల చొప్పున చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మామిడి నరసింహ రాములు. వెంకన్న, బండారి ఎల్ల సాంబయ్య, ఐలయ్య, తిప్పని మొండయ్య, లింగమూర్తి. కుమార్, బిక్షపతి, రవి కిరణ్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు..

సంక్షిప్త వార్తలు............



మజ్జిగ పంపిణీని జెడ్పీ వైస్ చైర్మన్ ప్రారంభం

నవతెలంగాణ-మంగపేట

శ్రీహేమాచల లక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామి అమ్మవార్ల కల్యాణం సందర్భంగా హాజరైన భక్తులకు హన్మకొండకు చెందిన అభిరామ్ ఇన్ఫ్రా ప్రాజెక్టు యాజమాన్యం కుందూరు నవీన్ రెడ్డి, కొనారి రఘువీరారెడ్డిలు చల్లని మజ్జిగ ప్యాకెట్లు ఏర్పాటు చేయగా జడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి కౌంటర్ ప్రారంభించారు. బ్రహ్మోత్సవాలకు హాజరయ్యే భక్తులకు సుమారు 50వేల చల్లని మజ్జిగ ప్యాకెట్లను అందజేయడంతో అభిరామ్ ఇన్ ఫ్రా ప్రాజెక్టు యాజమాన్యం కుందూరు నవీన్‌రెడ్డి, కొనారి రఘువీరారెడ్డిని ఆమె అభినందించారు. మాజీ ఆలయ పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ పూజారి శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



మొదటి రోజు బొడ్రాయి వేడుకలు

నవతెలంగాణ-గోవిందరావుపేట

గ్రామ పొలిమేరల్లో మంగళ తోరణాలు గణపతి పూజతో మొదటి రోజు బొడ్రాయి వేడుకలు రాంపూర్ గ్రామంలో శుక్రవారం అంగరంగ వైభవంగా ప్రారంభం అయ్యాయి. పదిమంది రిత్వికులు సబ్బండ వర్గాలతో స్థానిక సర్పంచ్‌కి బొడ్రాయి కమిటీ సభ్యులకు గ్రామ పెద్దలకు ప్రజాప్రతినిధులకు కంకణ ధారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం రాంపూర్ గ్రామ పొలిమేరలో మంగళ తోరణాలను కట్టారు. సాయంత్రం 6 గంటలకు ఆడపడుచులు శ్రీదేవి భూదేవి బొడ్రాయిలకు జలాభిషేకం కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమం మరో రెండు రోజులపాటు నిర్విఘ్నంగా కొనసాగుతుందని బొడ్రాయి కమిటీ అధ్యక్షుడు ఈదునూరి వెంకట పాపిరెడ్డి తెలిపారు. నేడు వేద పారాయణం అంగవైకల్య హోమం గణపతి పూజ తదితర కార్యక్రమాలు ఉంటాయన్నారు. సాయంత్రం 6 గంటలకు ఆసక్తి గల దంపతుల చేత లక్ష్మి పూజలు జరిపిస్తూ ప్రత్యేక పూజలను నిర్వహిస్తారని తెలిపారు. గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.



రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : సర్పంచ్

నవతెలంగాణ- తాడ్వాయి

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని బయ్యక్కపేట సర్పంచ్ గుర్రం రమా సమిరెడ్డి అన్నారు. మండలంలోని బయ్యక్కపేట గ్రామంలో పి ఎ సి ఎస్ సీఈవో స్వాతి ఆధ్వర్యంలో వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గుర్రం రమ సుమిరెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తేవాలని, దళారులను నమ్మి మోసపోవద్దని రైతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించిందని, ప్రభుత్వం నిర్ణయించిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్య విక్రయించాలని సూచించారు. ఏఈఓ నవ్య, నాయకులు సిద్ధబోయిన శివరాజ్, పత్తి గోపాల్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కోటగుళ్ళ గోశాలకు ఎన్ఆర్ఐ చేయూత

నవతెలంగాణ-గణపురం

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ల గోశాలకు ఎన్ఆర్ఐ చేయూతనందించారు. గణపురం మండలం గాంధీనగర్ గ్రామానికి చెందిన మారగాని లక్ష్మీ సదానందం గౌడ్ దంపతుల కుమారుడు మారగాని కిరణ్ గౌడ్ అనూష దంపతులు వారి చిన్నారులైన చార్విగ్న చతుర్వేదుల జన్మదినం సందర్భంగా గోశాలకు రూ10 వేలతో దానా బస్తాలను అరటి పండ్లను అందజేశారు. ఈ సందర్భంగా న్యూజిలాండ్ లో నివసిస్తున్న కిరణ్ అనూష కుటుంబ సభ్యుల పేరున ఆలయంలో శుక్రవారం ఆలయ అర్చకులు ముసునూరు నరేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. దాన బస్తాలు అందజేసిన కిరణ్ అనూష దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కతజ్ఞతలు తెలిపింది.

భగీరథ మెయిన్ పైప్ లైన్ లీకేజీ మరమ్మత్తులు

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కేంద్రంలో గడి హనుమాన్ నగర్‌లో పగిలిన మిషన్ భగీరథ మెయిన్ పైప్ లైన్ లీకేజీకి మరమ్మత్తులు నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ శ్రీపతిబాపు తెలిపారు. శుక్రవారం పనులను పరిశీలించి ఆయన మాట్లాడారు. నల్లా నీరు వధా ను అరికట్టడానికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్కరికి నల్లా నీరు అందించాలనే లక్ష్యంతో కృషి చేస్తున్నామన్నారు. కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్ సిద్ధాంతి భాను ప్రకాష్,జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్, గ్రామ పంచాయతీ స్థాయి సంఘం కన్వీనర్ తోట వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

టాటా ప్లే బింగే 25 ప్లస్ యాప్ లీగ్లో చేరిన ఆహాలో

నవతెలంగాణ- వరంగల్

భారతదేశంలోని ప్రముఖ ఓటీటీ అగ్రి గేషన్ ప్లాట్ఫారమ్లలో ఒకటైన టాటా ప్లే బింగే, వేగంగా అభివృద్ధి చెందుతున్న 100శాతం తెలుగు ఓటీటీ యాప్ ఆహా, రెండూ ఒక్క తాటిపైకి వచ్చి ఉత్తేజకరమైన భాగస్వామ్యాన్ని ప్రకటించాయి. ఈసందర్భంగా టాటా ప్లే చీఫ్ కమర్షియల్ కంటెంట్ ఆఫీసర్ పల్లవి పురి మాట్లాడుతూ... తాము తమ సరికొత్త భాగస్వామి ఆహాను టాటా ప్లే బింగే కుటుంబానికి స్వాగతిస్తున్నామన్నారు. అతిపెద్ద అత్యంత జనాదరణ పొందిన తెలుగు కంటెంట్ ఓటీటీ యాప్, బింగేకి ఆహా సరిగ్గా సరిపోతుందన్నారు. తమ చందాదారులకు తెలుగులో సినిమాలు, ఒరిజినల్ల గొప ఎంపికను అందజేస్తుంది. అలాగే, 25ప్లస్ భాగస్వాముల నుంచి ఎప్పటికప్పుడు పెరుగుతున్న కేటలాగ్ కు జోడించబడుతుందని తెలిపారు. ఎసీఓడీ అండ్ బిజినెస్ స్ట్రాటజీ హెడ్ - రాకేష్ సీకే మాట్లాడుతూ.. టాటా ప్లే బింగేతో తమ భాగస్వామ్యానికి తాము సంతోషిస్తున్నామన్నారు. తెలుగు కంటెంట్ గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని వీక్షకులకు అందించేందుకు ఇది ఒక అద్భుతమైన అవకాశమన్నారు.

కాళేశ్వరం ఆలయాన్ని అధికారుల సందర్శన

నవతెలంగాణ-మహాదేవపూర్



మహాదేవపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వార్లను శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ ఈలా త్రిపాఠి దంపతులు దర్శించుకున్నారు. రాజగోపురం ముందు నుండి అర్చక స్వాములు పూర్ణకుంభ స్వాగతం పలికి స్వామివారికి అభిషేకం అమ్మవారి ఆలయంలో దర్శనం చేయించారు. ఆలయ చైర్మన్ లింగంపల్లి శ్రీనివాసరావు ధర్మకర్తలు అడప సమయ్య కామిడి రామ్ రెడ్డి శ్యాంసుందర్, దేవా, ఆరేవెల్లి సత్యనారాయణ గౌడ్ పాల్గొన్నారు.

దళితుల ఉన్నతే నా ఏకైక లక్ష్యం : ఎమ్మెల్యే రాజయ్య

నవతెలంగాణ - స్టేషన్‌ఘన్‌పూర్



సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా దళితులు ఎదిగేంతవరకు తాను కృషి చేస్తానని, దళితుల ఉన్నతే ఏకైక లక్ష్యమని మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని శివుని పల్లి గ్రామ కూడలి సమీపాన నిర్వహకులు తాటికొండ రవీందర్ నూతనంగా ఏర్పాటు చేసిన వినాయక ఫ్యామిలీ దాబాను ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ మనోధైర్యంతో స్వయం ఉపాధిపై ఆధారపడితే తప్పక ఉన్నత స్థాయికి చేరుకుంటారని అన్నారు. ఒదిగి ఉన్న వారు, తప్పక ఎదుగుతారని అన్నారు. ఈకార్యక్రమంలో చర్చి ఫాదర్లు, సర్పంచ్ సురేష్ కుమార్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు సింగ పురం దయాకర్, గుర్రం రాజు, యూత్ నాయకులు ప్రసాద్ అశోక్, మల్లేష్, రాజు, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

సమాచారాన్ని నవీకరించుకోవాలి : డిఇఓ

నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్



ప్రధాన ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండి జిల్లాకు ప్రభుత్వం పంపే సమాచారాన్ని ఎప్పటికప్పుడు నవీకరించుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి రాము సూచించారు. శుక్రవారం తన కార్యాలయంలో పీఎం శ్రీ సెలెక్టెడ్ స్కూల్స్ పై జిల్లాలో మూడు రోజుల నుండి జరుగు తున్న కార్యాశాల ముగింపు సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్యశాలను విజయవం తంగా ముగించినందుకు ఆయన ఉపాధ్యాయులను అభినందించారు. పాఠశాలల్లో పనులను కూడా ఎప్పటికప్పుడు వేగవంతంగా నడిపిస్తూ అభివద్ధి చేసుకోవాలని, ప్రభుత్వము ఆశిస్తున్న అభివద్ధి ఫలాలను పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి విద్యాశాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ రాజు అధ్యక్షత వహించగా జిల్లా కోఆర్డినేటర్లు శ్రీనివాస్, గౌసియా బేగం, నరసింహారావు, ఏ ఎస్ సి ఓ రమేష్, ఏపీవో శ్రీధర్, పిఎం శ్రీ సెలెక్ట్ అయిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్స్, మండల ఎమ్ ఐ ఎస్, తదితరులు పాల్గొన్నారు.

యువజన ఉద్యమాలను ఉధృతం చేస్తాం : డీవైఎఫ్ఐ

నవతెలంగాణ-భూపాలపల్లి



జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలని లేనట్లయితే ఉద్యమానికి మద్దతుగా యువజన ఉద్యమాలను ఉధృతం చేస్తామని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో కొనసాగుతున్న పంచాయతీ కార్యదర్శుల నిర వధిక దీక్షకు సంఘీభావం తెలిపి ఆయన మాట్లాడారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులకుఇప్పటివరకు ప్రభుత్వం సంక్లిష్టమైన జాబ్ చార్ట్ ఇవ్వలేదని అన్నారు. సమయపాలన లేకుండా మీటింగ్ కండక్ట్ చేస్తున్నారని, దీంతో ప్రాణాపాయ పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. సరైన టైమింగ్స్ కేటాయించకుండా రెవెన్యూ, హెల్త్ కు సంబంధించిన అధిక పని ఒత్తిడి వలన అనారోగ్యాల గురవుతున్నారన్నారు. మహిళ కార్యదర్శులకు కనీసం మెటర్నటీ సెలవులు కూడా ఇవ్వడం లేదని, ఉద్యోగ భద్రత లేదని వాపోయారు. ప్రొహిబిషన్ పీరియడ్ మూడు సంవత్సరాలకు పరిమితం చేస్తూ రెగ్యులర్ చేయాలని, పనిచేసిన మూడు సంవత్సరాల కాలాన్ని సర్వీస్ కాలంగా పరిగణించి సీనియర్ అసిస్టెంట్ పే స్కేలు అమలు చేయాలన్నారు. ఔట్సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శి వ్యవస్థను రద్దు చేస్తూప్రస్తుతం ఉన్న ఓపీఎస్‌లను జెపిఎస్‌లతో పాటు రెగ్యులర్ చేయాలన్నారు. జాబ్ చార్ట్ ఇచ్చి వారికి న్యాయం చేయకుంటే ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. గర్ల్స్ కన్వీనర్ స్వర్ణలత, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సుజాత, నాయకులు హకీం రవి నరేష్ పాల్గొన్నారు.

కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని గాంధీ విగ్రహానికి వినతి

నవతెలంగాణ-మల్హర్‌రావు



జూనియర్, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజేషన్ చేయాలని మండ లంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శుల శుక్రవారం మండల కేంద్రమైన తాడిచెర్లలో గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. అనంతరం కార్యదర్శులు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తాము చేపట్టిన నిరవధిక సమ్మె 8వ రోజుకు చెరుకున్నట్లుగా తెలిపారు. ప్రభుత్వం తమను నోటిఫికేషన్ ప్రకారం 3 సంవత్సరాలకే రెగ్యులరైజేషన్ చేయాల్సి ఉన్నా, ప్రొబేషనరీ కాలాన్ని ఇంకొక సంవత్సరం పొడిగించి 4 సంవత్సరాలుగా చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రొబేషనరి పూర్తియినప్పటికీ రెగ్యులరైజ్ చేయకపోవడం దురదష్టక రమన్నారు.గ్రామపంచాయతీ స్థాయిలో తాము పంచాయతీ సిబ్బందితో కలిసి కష్టపడి పనిచే యటం ద్వారా గ్రామలన్ని సస్యశ్యామలం అయ్యాయన్నారు. తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు. కార్యదర్శులు నరేశ్,ప్రసాద్,సాయి చరణ్, రాజు,కుమార స్వామి, ప్రవిన్, సమ్మరాజు, సునీత, సరిత, వెన్నెల, శివ ప్రసాద్ పాల్గొన్నారు.

పరిశుభ్రత ప్రతి పౌరుడి కర్తవ్యం కావాలి : సర్పంచ్

నవతెలంగాణ-మహాదేవపూర్



పరిశుభ్రత ప్రతి పౌరుడి కర్తవ్యం కావాలని సర్పంచ్ శ్రీపతి బాపు అన్నారు. శుక్రవారం మహాదేవపూర్ మండల కేంద్రంలో పరిశుభ్రతపై పరివర్తన కార్యక్రమంలో భాగంగా మూడవ రోజు గ్రామ పంచాయతీ ముందు నుండి గడి హనుమాన్ చౌరస్తా వరకు రోడ్డుకు ఇరువైపులా పిచ్చిమొక్కలు తొలగించారు. రోడ్డుపై చేరిన మట్టి,డ్రైనేజీ వ్యర్థాలను తొలగించడం జరిగింది. ప్రజల్లో చైతన్యం వస్తేనే మహాదేవపూర్ నూటికి నూరు శాతం పరిశుభ్రమైన గ్రామం అవు తుందని సర్పంచ్ అన్నారు. మహిళలు చైతన్యవంతులైతేనే పరిశుభ్రమైన గ్రామం సాధ్యమని అన్నారు. ఇల్లు పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత అన్నారు. చెత్త బుట్టల వినియో గంపై ప్రచారం చేసినా పాటించడం లేదన్నారు. కలిసికట్టుగా శ్రమిస్తే పరిశుభ్రతలో నెంబర్ వన్ గ్రామంగా మహాదేవపూర్ నిలువనుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్ సిద్ధాంతి భానుప్రకాష్, మొక్కలు పచ్చదనం స్థాయి సంఘం కన్వీనర్ తోట వెంకన్న, మండల పరిషత్ మాజీ కో ఆప్షన్ సభ్యులు ఆయుబొద్దీన్, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్, పారిశుధ్య కార్మికులు, జీపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

8న నిరుద్యోగ నిరసన సభ విజయవంతం చేయాలి

టిపిసిసి కార్యదర్శి పైడకుల అశోక్ పటేల్

నవతెలంగాణ - ములుగు



మే 8న హైదరాబాద్ సరూర్‌నగర్‌లో నిర్వహించే విద్యార్థి, నిరుద్యోగ నిరసన సభను విజయవంతం చేయాలని టీపీసీసీ కార్యదర్శి పైడాకుల అశోక్ పటేల్ పిలుపునిచ్చారు. శుక్రవారం ములుగు జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ములుగు నియోజక వర్గ కో ఆర్డినేటర్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో ములుగు నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల సమావేశంలో అశోక్ పటేల మాట్లాడారు. నిరసన సభ కార్యక్ర మానికి ప్రియాంక గాంధీ వస్తున్నారని, విజయవంతం చేయాలని కోరారు. స్వరాష్ట్రంలో దొరల ప్రభుత్వం వచ్చి ప్రజలను మోసగించిందని అన్నారు. ఇంటికో ఉద్యోగం నిరుద్యోగ భృతి, తదితర హామీలిచ్చి నేడు అన్యాయం చేసిందని అన్నారు. ఫీజ్ రీ- యింబర్సుమెంట్ ఇవ్వకుండా చోద్యం చేస్తుందన్నారు నిరసన సభకు జిల్లా నుండి భారీగా ప్రజలు తరలి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్ల నారాయణ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ పూజారి సురేందర్ బాబు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్, బ్లాక్ కాంగ్రెస్ బై రెడ్డి బాగ్ వాన్ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా చిట మట రఘు, జెడ్పీటీసీలు పుల్సం పుష్ప లత శ్రీనివాస్, ఈసం రమ సురేష్,ఫిషర్ మెన్ జిల్లా అధ్యక్షులు కంబాల రవి, సహకార సంఘం చైర్మన్ బొక్క సత్తి రెడ్డి,వైస్ చైర్మన్ మర్రి రాజు, తో పాటు తదితరులు పాల్గొన్నారు.



నర్సరీలను జిల్లా కలెక్టర్ శివలింగయ్య తనిఖీ

నవతెలంగాణ-లింగాలఘనపురం

లింగాలగణపురం మండలం, కిష్టాజిగూడెం, కుందారం గ్రామాల్లో నర్సరీలను, పల్లె ప్రకృతి వనాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ శివలింగయ్య అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజ కొనుగోలు చేస్తామని అన్నారు. జిల్లాలో మొక్కల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని, వినియోగించుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అనునిత్యం సమీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఇబ్బందులు లేకుండా రవాణా చేస్తున్నామ్నారు. నర్సరీలో డిమాండ్ అనుగుణంగా మొక్కలను సిద్ధం చేయాలని అన్నారు. ఉపాధి హామీ పనులలో కూలీల సంఖ్య పెంచి లేబర్ టర్నో ఓవర్ నమోదు చేయాలని అన్నారు. గ్రామస్థాయిలో నిర్వహించే అభివద్ధి కార్యక్రమాలను గ్రామ కార్యదర్శులు నిత్యం తనిఖీలు చేసి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ పర్యవేక్షణ కోసం ప్రత్యేక అధికారులను నియమించి ప్రతిరోజు సజావుగా ధాన్యాన్ని కొనుగోలు చేయుటకు ప్రత్యేక అధికారులు పనిచేస్తున్నారని తెలిపారు. గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి రామిరెడ్డి, జడ్పీ సీఈఓ వసంత డి సి ఎస్ రోజా రాణి, డి ఏ ఓ వినోద్ కుమార్, డిసిఓ కిరణ్ కుమార్, డిఎం సంధ్యారాణి, సంబంధిత విభాగాలు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో వసతులు కల్పించాలి : జేసీ

నవతెలంగాణ- కాటారం

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వసతులు కల్పించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా జాయింట్ కలెక్టర్ కూరాకుల స్వర్ణలత నిర్వాహకులను ఆదేశించారు. కాటారం మండలంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ధన్వాడ రేగులగూడెంలలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రం నిర్వాహణకు అవసరమైన వసతులు ఏర్పాటు చేయాలని. వర్షం వల్ల ధాన్యం తడిసిపోకుండా ఉండడానికి తార్పలిన్, ప్యాడి క్లీనర్, మాయిశ్చర్ మీటర్, తాగునీటి వసతి, కేంద్రం సూచించే బ్యానర్, వేసవికాలం ఎండ తాకిడి నుంచి తప్పించడానికి టెంటు నీడ ఏర్పాటు చేయాలని సూచించారు. సహకార శాఖ సహాయ రిజిస్ట్రార్, కాటారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ముఖ్య కార్యనిర్వహణ అధికారి ఎడ్ల సతీష్, ఉప తహసిల్దార్ రామ్మోహన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



సీఎం కప్ మండల స్థాయి క్రీడలు

నవతెలంగాణ-గోవిందరావుపేట

సీఎం కప్పు మండల స్థాయి క్రీడల పోటీలను ఈనెల 15 ,16, 17 తేదీలలో నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ శ్రీనివాసరెడ్డి తెలిపారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం కప్పు క్రీడల స్థాయి పోటీల నిర్వహణపై సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో 15 నుండి 36 సంవత్సరాల వయస్సు గల యువతీ యువకులకు పలు అంశాలలో మండల స్థాయి క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అథ్లెటిక్స్, కబడ్డీ, కోకో, వాలీబాల్ ఫుట్బాల్ క్రీడాంశాలలో యువతీ యువకులకు పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈనెల 15న కాబట్టి అథ్లెటిక్స్ 16న వాలీబాల్ 17న ఫుట్బాల్, ఖో ఖో క్రీడలను మండల కేంద్రంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల బాలికల పాఠశాలలో నిర్వహించినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని మండలంలోని అన్ని గ్రామీణ ప్రాంతాల యువత వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ నాగ పద్మజ, ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్ తాసిల్దార్ అల్లం రాజకుమార్, ఎస్ఐ సిహెచ్ కరుణాకర్ రావు, ఎంపీవోసాజిదా బేగం ఏపీవో ప్రసూన, ఎంపీటీసీ ఏడుకొండలు, వ్యాయామ ఉపాధ్యాయులు ఆదినారాయణ, దీప్తి తదితరులు పాల్గొన్నారు.

గోదావరిలో యువకుడు గల్లంతు

నవతెలంగాణ- వెంకటాపురం

మండల పరిధి వీరభద్రవరం గ్రామంలో జరిగిన తన స్నేహితుడి వివాహ వేడుకలకు వచ్చి గోదావరినది లో స్నానానికి వెళ్లి రహమాన్ అనే యువకుడు గల్లంతైన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది.హైదరాబాద్ కు చెందిన కొందరు యువకులు మండల కేంద్రంలోని వీరభద్రవరం గ్రామంలో తన స్నేహితుడి వివాహానికి వచ్చారు. కొందరు మిత్రులతో కలసి సమీపంలోని గోదావరి నదికి ఈతకు వెళ్లారు. ప్రమాదవశాత్తు నీటిలో రహమాన్ మునిగి గల్లంతయ్యాడు. సమీపంలో చేపలు పడుతున్న కొందరు చేపల వలలతో గాలింపు చర్యలు చేపట్టారు. అయినా ఆచూకి తెలియరాలేదని వారు తెలిపారు.

వైభవంగా ఉగ్ర లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం

నవతెలంగాణ- తాడ్వాయి



మండలంలోని గంగారం గ్రామపంచాయతీ పరిధిలో బంజర ఎల్లాపూర్ సమీపంలోని గుట్టపై వెలిసిన ఉగ్ర లక్ష్మీ నరసింహ స్వామి, ఆదిలక్ష్మి, చెంచులక్ష్మి ల కళ్యాణం శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగింది. స్థానిక సర్పంచ్ గౌర బోయిన నాగేశ్వరరావు ఆధ్వర్యంలో లక్ష్మీనరసింహస్వామి దేవతల దంపతులకు పట్టు వస్త్రాలు, పీతాంబరలు అందజేశారు. లక్ష్మీనరసింహస్వామి గుట్టపై కళ్యాణాన్ని వైభవంగా జరిపించారు. అనంతరం గరుడ వాహనంపై ఆదిలక్ష్మి చెంచులక్ష్మి సమేత నరసింహస్వామి ఊరేగింపు కార్యక్రమం జరిగింది. గౌరవమైన వంశీయులు, కోరం వంశీయులు ఇరు వర్గాల వారు కళ్యాణ మహోత్సవంలో పాల్గొంటారు. గంగారం, బంజర, నాంపల్లి, భూపతిపూర్ నర్సాపూర్ పంభాపూర్ సరిహద్దు మండలాల ప్రజలు భారీ ఎత్తున తరలొచ్చారు. గంగారం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో భక్తులకు సౌకర్యాలు అందించారు. గ్రామ పెద్దలు యాలం విక్రమ్ మల్లెల నాగేశ్వరావు గౌరవ నర్సయ్య గోరం కన్నయ్య మల్లెల రాంబాబు కోరం నాగేష్ యువకులు మహిళలు ఆదివాసి సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



ఘనంగా ఎమ్మెల్యే గండ్ర జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి 58వ జన్మదిన పురస్కరించుకొని బిఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షుడు కటకం జనార్ధన్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా భక్తాంజనేయ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అంబేద్కర్ సెంటర్లో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం వంద పడకల ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎమ్మెల్యే గండ్ర భూపాలపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశారని కొనియాడారు. విద్యవైద్యం తాగు నీటి రంగాల్లో నియోజకవర్గాన్ని అభివృద్ధి పరుస్తూ భూపాలపల్లి ప్రజలకు అనేకమైన సేవలందిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో, నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో రాబోయే అసెంబ్లీ ఎలక్షన్‌లో ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. మునిసిపల్ చైర్‌పర్సన్ సెగ్గం వెంకటరాణిసిద్ధు, జడ్పీ వైస్‌చైర్‌పర్సన్ శోభ రఘుపతిరావు, మునిసిపల్ వైస్ చైర్మెన్ కొత్త హరిబాబు, మండల అధ్యక్షులు పిన్ రెడ్డి రాజిరెడ్డి, ఆలయ కమిటీ చైర్మెన్ కుమార్ రెడ్డి, యూత్ అధ్యక్షులు బుర్ర రాజు, మహిళ అధ్యక్షురాలు తిరుపతమ్మ, మునిసిపల్ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.



గణపురం : మండలంలోని 17 గ్రామపంచాయతీలలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ముందుగా కేక్ కట్ చేసి స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పొట్ల నగేష్. సర్పంచులు నారగాని దేవేందర్ గౌడ్. నడిపెల్లి మధుసూదన్ రావు, ఐలోని శశిరేఖ రామచంద్రారెడ్డి. చెరుకు కుమారస్వామి, మామిడి రవి. రామంచ భద్రయ్య. ఎంపీటీసీలు మోటపోతుల శివశంకర్ గౌడ్, మంద అశోక్ రెడ్డి. చెన్నూరి రమాదేవి మధుకర్. సుధర్మ మలహలరావు, సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి. బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు పొలుసాని లక్ష్మీ నరసింహారావు, నాయకులు మోతే కరుణాకర్ రెడ్డి, గుర్రం తిరుపతి గౌడ్, ఉపసర్పంచ్ అశోక్, వైనాల వెంకటేష్, హఫీస్, గాజర్ల చింటూ తదితరులు పాల్గొన్నారు.



రేగొండ : భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి జన్మదిన వేడుకలను మండలంలో బీఆర్ఎస్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. శుక్రవారం మండలంలోని కొడవటంచ ఆలయ సన్నిధిలో మండల అధ్యక్షులు అంకం రాజేందర్ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. మండల కేంద్రంలో పార్టీ టౌన్ అధ్యక్షులు కోలేపాక బిక్షపతి, గోరకొత్తపల్లిలో గ్రామ కమిటీ అధ్యక్షులు తిరుపతిరావు, రూపురెడ్డిపల్లిలో గ్రామ కమిటీ అధ్యక్షులు పంచగిరి సుధాకర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. రూపురెడ్డిపల్లి గ్రామంలో జిల్లా నాయకులు రూపిరెడ్డి చంద్రారెడ్డి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించి ఆయన రక్త దానం చేసి తన అభిమానాన్ని చాటుకున్నారు. దాదాపు 30 మంది రక్తదానాన్ని ఇచ్చి అభిమానం చాటుకున్నారు. ఈ శిబిరాన్ని రేగొండ ఎస్సై శ్రీకాంత్ రెడ్డి సందర్శించారు. అలాగే మండలంలోని కొడవటాంచ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పోచంపల్లి ఎంపిటిసి కేసిరెడ్డి ప్రతాపరెడ్డి, బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు కే సి రెడ్డి సబితా ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఎంపీపీ పున్నం లక్ష్మి రవి, జెడ్పిటిసి సాయిని విజయ, పిఎసిఎస్ చైర్మన్ నడిపల్లి విజ్జన్ రావు, రైతుబంధు జిల్లా కోఆర్డినేటర్ హింగే మహేందర్, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు రవీందర్ రావు, వైస్ ఎంపీపీ ఉమారాణి విద్యాసాగర్ రెడ్డి, రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ సంతోష్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ పాపిరెడ్డి, జిల్లా నాయకులుఉమేష్ గౌడ్, ఎంపీటీసీలు హమీద్, శ్రీధర్ గౌడ్, సర్పంచులు శ్రీనివాస్, సంతోష్, నాయకులు పాల్గొన్నారు.



టేకుమట్ల : మండల కేంద్రంలో శుక్రవారం భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గంగా వెంకటరమణారెడ్డి 58వ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ మండల నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జెడ్పిటిసి పులి తిరుపతి, బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సట్ల రవి, అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, బిఆర్ఎస్ మండల, యువజన నాయకులు, గండ్ర అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాన్ని వినియోగించుకోవాలి

సర్పంచులు లావుడియా స్వాతి వాగ, ఈక రామంజయ్య

నవతెలంగాణ-గోవిందరావుపేట

ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కర్లపెల్లి లక్ష్మీపురం సర్పంచ్లు ఈక రామంజయ్య లావుడియా స్వాతి వాఘా నాయక్ లు అన్నారు. శుక్రవారం మండలంలోని కర్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సర్పంచులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచులు స్వాతి మరియు రామంజేయులు మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని బ్రోకర్లకు విక్రయించి నష్టపోకుండా రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రారంభించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించి లబ్ధి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ధరావత్ పూర్ణ గాంగు, పిఏసిఎస్ డైరెక్టర్ ఆదిరెడ్డి, కర్లపల్లి సెంటర్ ఇంచార్జి చింత క్రాంతి, బి.ఆర్.ఎస్ లక్ష్మీపూర్ గ్రామ అధ్యక్షుడు జెల్లెల కొమరయ్య, లక్ష్మీపూర్ వార్డ్ సభ్యులు తండా క్రిష్ణ, నర్సయ్య, లక్ష్మీపూర్, అమృతతండ, కర్లపల్లి, మొద్దులగుడెం గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.





మంత్రి కేటీఆర్‌కు సీపీ ఘన స్వాగతం



నవతెలంగాణ-హసన్‌పర్తి

హనుమకొండ పర్యాటనలో భాగంగా హెలికాప్టర్‌లో హసన్‌పర్తి కిట్స్ కళాశాల మైదానం చేరుకున్న మంత్రి కేటీఆర్‌ను వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి.రంగనాథ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛాలను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ఏసీపీలు రఘుచందర్, కొత్త దేవేందర్ రెడ్డి, సంజీవరావు, పోలీసు ఉన్నతాధికారులున్నారు.

బీఆర్ఎస్ నాయకులకు ఎమ్మెల్యే పెద్ది నివాళి



నవతెలంగాణ-ఖానాపురం

మండలంలోని బుధరావుపేట సీనియర్ బీఆర్ఎస్ నాయకుడు పులిగిల్ల రాజారాం, ఖానాపురంకు చెందిన కందుల వెంకటనర్సులు అనారోగ్యంతో మృతి చెందగా శుక్రవారం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మృతదేహాలకు నివాళులర్పించి కుటుంబసభ్యులను ఓదార్చారు. ఎమ్మెల్యేవెంటఎంపీపీ ప్రకాష్‌రావు, మండలపార్టీ అధ్యక్షుడు వెంకటనర్సయ్య, బత్తిని శ్రీనివాస్‌గౌడ్, కుంచారపు వెంకటరెడ్డి, సర్పంచ్ కాస ప్రవీణ్, ఎంపీటీసీ షేక్ సుబాన్ బీ-మౌలానా, బొప్పిడి పూర్ణ చందర్ రావు, మచ్చిక అశోక్,షేక్ యాకూబ్ పాషా, నాయకులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల పరిధిలోని పాపయ్య పేట గ్రామానికి చెందిన జాటోత్ నరసింహ అనారోగ్యంతో మృతిచెందిన విషయం తెలుసుకొని మృతుడి కుటుంబాన్ని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కంచ ప్రభాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి మొగిలి వెంకటరెడ్డి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి అమీరుద్దీన్, మాజీ ఎంపీటీసీ బిల్లా ఇంద్రసేనారెడ్డి పరామర్శించారు. ఈ సం దర్భంగా మాజీ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు బాధిత కుటుంబానికి రూ.5వేలు, 25కేజీల బియ్యాన్ని ఆర్థిక సహాయం అందించారు. వారి వెంట నాయకులు ఉప్పరి వీరస్వామి, ఉప్పరినరసింహస్వామి, బత్తిని యాకాంబ రం, ఎండి.ఫయాజ్, ఉప్పరి కొమురయ్య, అన్నబోయిన రవి, గొడుగు బిక్షపతి, పాషా, లాల్యా, మాన్సింగ్, అన్నబోయిన సునీల్, అన్నబోయిన అనిల్, హంస వినోద్, తాడూరి సాంబరాజు, మేడి సాయికృష్ణ, అంగిరేకుల రవిచంద్, చిరుతరామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-శాయంపేట

మండల పరిధిలోని గ్రామాలలో శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు, సర్పంచులు, ఎంపిటిసిల ఆధ్వర్యంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్‌రెడ్డి కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గ అభివద్ధి కోసం అనునిత్యం పరితపించే నిరంతర శ్రామికుడని, యూత్ ఐకాన్ అని కొనియాడారు. నియోజకవర్గ అభివద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తూ, అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేస్తూ, ప్రజాస్వామ్య విలువలతో ముందుకు సాగుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల ఏఎంసీ మాజీ చైర్మన్ పోలేపల్లి శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపీపీ రామ్ శెట్టి లతా లక్ష్మారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ శరత్, సర్పంచులు కందకట్ల రవి, గోలి మాధురి మహేందర్‌రెడ్డి, అరికిళ్ల ప్రసాద్, పోతు సుమలత రమణారెడ్డి, అబ్బు ప్రకాష్‌రెడ్డి, చిట్టిరెడ్డి రాజిరెడ్డి, బొమ్మకంటి సాంబయ్య, దుంపల శ్రీలత మహేందర్ రెడ్డి, శానం మంజుల, బైరి శ్రీనివాస్, గజ్జల లావణ్య రాజు, ఎంపిటిసి బాసాని చంద్రప్రకాష్, ధైనంపల్లి జమున సుమన్, నాయకులు పాల్గొన్నారు.

పచ్చిరొట్ట ఎరువులతో భూసారం పెంపు



నవతెలంగాణ-శాయంపేట

నవధాన్యాలతో పచ్చిరొట్ట ఎరువు తయారు చేసుకొనటం వలన సేంద్రియ కర్బనం పెరిగి నేలలో చౌడు బారకుండ, క్షార భూములుకాకుండా కాపాడుకొనడమే కాక, భూసారాన్ని పెంపొందించు కోవచ్చని మారి స్వచ్ఛంద సంస్థ ఫీల్డ్ ఫెసిలిటీర్ కల్పన అన్నారు. మండలంలోని గట్లకానిపర్తి గ్రామంలో శుక్రవారం మారి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రైతులకు పచ్చిరొట్టె ఎరువువినియోగంపై ఆమె రైతులకు అవగాహన కల్పించారు. రసాయనక ఎరువులు వినియోగించడం వల్ల నేలలో ఉత్పాదక శక్తి తగ్గిపోయి, చౌడు నేలలుగా, ఉప్పు నేలలుగా మారిపోయి భూసారం క్షీణించిపోతుందని అన్నారు. రైతులు వీటిని ఎదుర్కొనుటకు పచ్చిరొట్ట ఎరువు, చెరువు మట్టి, ఎఫ్ వై ఎం వినియోగించడం వల్ల ఎరువుల వాడకాన్ని దాదాపు 30శాతం తగ్గించుకోవచ్చని సూచించారు. భూమిలో కలియదున్నటానికి తరి, కుష్కి, నేలల్లో 45 రోజుల వరకు పెంచుకొని ఆ తర్వాత నేలలో కలియ దున్నటంవలన నేలలో కుళ్ళిపోయి సహజ సిద్ధంగా ఎరువు తయారవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు సురేందర్, రాజయ్య, రమేష్, మొగిలి, సునీత, నాగరాజు, మహేష్, భాస్కర్, పున్నం, సురేష్, సాంబయ్య, రామన్న, రామ్మూర్తి, సంతోష్, కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం : కాంగ్రెస్

నవతెలంగాణ-పర్వతగిరి

కాంగ్రెస్ నాయకులను అరెస్ట్ చేయడం అప్రజాస్వామికం అని మండల పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ తీవ్రంగా ఖండించారు.మండల కేంద్రం లో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రెండు రోజుల నుండి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలను పోలీసులు అక్రమ అరెస్టు చేస్తున్నారన్నారు.మంత్రి కల్వకుంట్ల తారకరామారావు, కల్వకుంట్ల కుటుంబం ఎవరు జిల్లాకు వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులను అరెస్టు చేయడం ఈ ప్రభుత్వానికి సిగ్గుచేటని విమర్శించారు. జిల్లాలో రాష్ట్ర మంత్రులు పర్యటించినప్పుడు లేని భయం ఒక కేటీఆర్ కు కల్వకుంట్ల కుటుంబానికి ఎందుకింత భయము సమాధానం చెప్పాలన్నారు. ఆనాడు కాంగ్రెస్ పార్టీ సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రకటించకపోతే కేటీ రామారావుకు జెడ్ ప్లస్ కేటగిరి బందోబస్తు ఉండేదన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చూసిన నాయకులను చూసినా టిఆర్ఎస్ నాయకులకు ముచ్చట పడుతుందన్నారు. ఈ సమావేశంలో అర్బన్ జిల్లా యూత్ ఉపాధ్యక్షులు అనిల్ యూత్ అధ్యక్షుడు కష్ణ, ఎస్సీ సెల్ మండల కన్వీనర్ నరకుడు రవీందర్,ఎంపీటీసీ లు సూరం రమేష్, అత్తి రేవతి, గుట్ల వెంకటేశ్వర్లు, బొక్కల ప్రమోద్ కుమార్ పెద్దలు పాల్గొన్నారు.

నమ్మకం లేకనే అక్రమ అరెస్టులు : బీజేపీ

నవతెలంగాణ-హసన్‌పర్తి

అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ నాయకులకు తమ పాలనపై నమ్మకం లేక ప్రజలు ఎక్కడ ప్రశ్నిస్తారోనని పోలీసు లచే అక్రమ అరెస్టులు చేయిస్తున్నారని కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్అన్నారు. మంత్రి కేటీఆర్ పర్యటన సందర్భంగా హసన్‌పర్తి మండల కేంద్రంలో బీజేపీ నాయకుల అక్రమ అరెస్టును నిరసిస్తూ ఆయన మాట్లాడారు. కేటీఆర్ పర్యటనని అడ్డుకుంటారనే భయంతో హసన్‌పర్తి పోలీస్ యంత్రాంగం బీజేపీ కార్యకర్తలను, నాయకులను అక్రమంగా అరెస్టు చేసి ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ నాయకుల వలె బీజేపీ కార్యకర్తలు అజ్ఞానులు కాదని, విచక్షణ జ్ఞానం గల నిక్కాసైన నాయకులు బీజేపీ కార్యకర్తలని అన్నారు. కేటీఆర్ గతంలో హసన్ పర్తి కేశవపూర్ రోడ్డుకి వేసిన అభివద్ధి శిలాఫలకాలా శంకుస్థాపన శిలగానే ఉందని అభివద్ధి ఏమైందని ప్రశ్నించారు.

వర్ధన్నపేట శాసనసభ్యులు ఆరూరి రమేష్ హసన్‌పర్తి నల్లగట్టుగుట్ట వద్ద రెండు శిలాఫలకాలు అభివద్ధి పేరిట వేసి మరిచారన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే అభివద్ధి గురించి మాట్లాడిన బీజేపీ నాయకులని బీఆర్ఎస్ ప్రభుత్వం ఓర్వ లేకుండా పోతుందన్నారు. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం తెచ్చేందుకు కార్యకర్తలు, నాయకులు ఆత్మస్థైర్యంతో పనిచేసి రాష్ట్ర ప్రభుత్వాన్ని గద్దె దింపాలని పిలుపునిచ్చారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో హసన్‌పర్తి మండల అధ్యక్షులు కడిపికొండ సంతోష్‌రెడ్డి, ప్రదాన కార్యద ర్శి గుజ్జుల సుదర్శన్ రెడ్డి, కిసాన్ మోర్చ మండల అధ్యక్షులు కడిపికొండ పట్టాభి రెడ్డి, డివిజన్ ప్రదాన కార్యదర్శి మట్టేడ సుమన్, కార్యదర్శి వెలుగటి తిరుపతి రెడ్డి, దాది మదుసుదన్, పప్పు ప్రవీణ్ రెడ్డి, బుర్ర రాజేష్ గౌడ్, తోకల రఘుపాల్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ శ్రీమతి నిమ్మ రజని W/o. రమణారెడ్డి, R/o. H.No.1-1-171, ప్రశాంత్ నగర్ కాలనీ, హన్మకొండ గారు శ్రీమతి ఉడుగుల మంజుల గారి నుండి ప్రశాంత్‌నగర్ కాలనీ, హన్మకొండ సిటీ & జిల్లా పరిధిలో గల ఇంటి నెం. 1-1-235/2/A (పార్ట్), సర్వే నెం. 748 (New) విస్తీర్ణం 112.00 చ॥గజములు గల ఆస్తిని కొనదలిచారు. మరియు ఇట్టి ఆస్తిపై Tata Capital Housing Finance Ltd. Warangal Branch నుండి ఋణము పొందదలిచారు. కావున ఎవరికైనా ఇట్టి ఆస్తిపై ఎటువంటి అభ్యంతరములు ఉన్న దిగువ అడ్రసులో 7 (ఏడు) రోజులలో తెలియ జేయగలరు. లేనిచో ఎటువంటి అభ్యంతరములు లేవని భావించబడును.

T. SAYANNA, Advocate
H.No. 2-11-297,
Vidyaranayapuri, Hanamkonda,
Cell : 9440536898

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT HANAMKONDA
O.S.NO. 82 OF 2021

Between:
Namindla Rakesh & others ...Petitioners
And
Namindla Jayapal & Others ...Respondents

To
D-2 Namindla Rakesh, S/o.Jayapal, Age : 29 years, Occu : Agriculture, R/o.Komatipally village, Hasanparthy Mandal of Warangal Urban District.
D-3 Namindla Nagaraju, S/o.Jayapal Age : 35 years, Occu : Agriculture, R/o.Komatipally village, Hasanparthy Mandal of Warangal Urban District.

NOTICE

Please take notice that the above named plaintiffs filed the above suit against you all and others and the said suit was posted for your appearance on 03-06-2023, as such your appear on personally or through your advocate on the above said date at 10.30 Am at the above said Hon'ble court, failing which the matter will be decided on merits.

//BY ORDER OF THE COURT//
M.VASANTH KUMAR
ADVOCATE
Hanamkonda

ఐటీ రంగంలో స్థానికులకే 2 వేల కొత్త ఉద్యోగాలు

రాష్ట్ర ఐటీశాఖ మంత్రి కేటీఆర్



నవతెలంగాణ-వరంగల్

వరంగల్,హన్మకొండలో ఐటీరంగంలో నాలుగు కంపెనీలు ప్రారంభమైతే దాదాపు 2వేల ఉద్యోగాలు స్థానికులకు ఉద్యోగాలు లభిస్తాయని ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. హనుమకొండ గవర్నమెంట్ ప్రాక్టీసింగ్ స్కూల్‌లో శుక్రవారం సాయంత్రం 6.25 గంటలకు విచ్చేసి సైన్స్‌పార్క్‌ను ప్రారంభించారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. గుడిసే వాసులకు పట్టాలు పంపిణీ చేశారు. అనంతరం నాలుగు ఐటీ కంపెనీలను ప్రారంభించిన అనంతరం మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ జన్పాక్, ఎల్ టి ఐ, హెచ్ ఆర్ హెచ్, ఎక్వాడ్ వంటి ఐటీ కంపెనీలో ప్రారంభిం చామని అన్నారు. టాలెంట్ ఉన్న ప్రతి ఒక్కరికి ఐటీరంగంలో ఉద్యోగఅవకాశాలు లభిస్తాయన్నారు. స్థానికులు కాబట్టి ఖర్చుకూడా తక్కువగా ఉంటదని అన్నారు.

అనంతరం పలు ఐటీరంగ ప్రతినిధులు మాట్లాడుతూ 2019లో ప్రారంభించాలనుకున్న ఐటీరంగం కంపెనీలు కరోనా కారణంగా మూడేళ్ల తర్వాత జన్పాక్, హెచ్‌ఆర్‌హెచ్, ఎల్‌టిఐ, ఎక్వాడ్ వంటి కంపెనీలు ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సహకారంతో ఏర్పాటు చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చారని కొనియాడారు. నాలుగు కంపెనీల వల్ల వరంగల్ జిల్లాలోని చాలామందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు.హైదరాబాద్ తర్వాత అతిపెద్ద నగరం వరంగల్ నగరమన్నారు. కార్యక్రమంలో మంత్రి సత్యవతి రాథోడ్, ఎర్రబెల్లి దయాకర్‌రావు, వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరురి రమేష్, పశ్చిమ ఎమ్మెల్యే దాస్యంవినయ్‌భాస్కర్, తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్, శంకర్‌నాయక్, మేయర్ గుండు సుధారాణి, వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు ప్రవీణ్య, సిక్తా పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కేటీఆర్‌ను కలిసిన ప్రెస్‌క్లబ్ కమిటీ

సానుకూలంగా స్పందించిన మంత్రి కేటీఆర్



నవతెలంగాణ-హన్మకొండ

హనుమకొండ జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర పురపాలక, ఐటీ, ఇండస్ట్రీస్ శాఖల మంత్రి కేటీఆర్‌ను హనుమకొండ బీఆర్ఎస్ కార్యాలయంలో గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారపు సదయ్య కలిసి వినతిపత్రం అందజేశారు.ప్రెస్ క్లబ్ పరిధిలోని 591మంది సభ్యులకు ఇళ్ల స్థలాలు అందించాలని కోరడంతో స్పందించిన మంత్రి కేటీఆర్ ప్రభుత్వ చీఫ్‌విప్, హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్‌ను ఇళ్లస్థలాల విషయంలో జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు కలిసి చర్చించి పరిష్కారం చూపాల్సిందిగా ఆదేశించారు. వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ స్థలాలు అందుబాటులో ఉన్నాయని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లగా. వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్‌తో మాట్లాడుతానని చెప్పారు. మంత్రిని కలిసిన వారిలో ప్రెస్‌క్లబ్ కోశాధికారి బోళ్ల అమర్, టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షులు గడ్డం రాజిరెడ్డి, టీయూడబ్ల్యూజే(హెచ్-143) జిల్లా అధ్యక్షులు మస్కపురిసుధాకర్, ప్రధాన కార్యదర్శి సుభాష్, టీజేఎఫ్ రాష్ట్ర నేత బి.దయాసాగర్, సీనియర్ జర్నలిస్టు నేతలు చిలుముల్ల సుధాకర్, చెరుకు వేణుప్రసాద్, అరుణ్, పిన్నింటి గోపాల్, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు శ్యాంకుమార్, బుడిగె శ్రీను, జాయింట్ సెక్రటరీలు విష్ణువర్ధన్, సుధాకర్, ఈసీ మెంబర్లు హరీశ్, భరత్ తదితరులు ఉన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేసిన మంత్రి కేటీఆర్



నవతెలంగాణ-హసన్‌పర్తి

బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పుట్టిన రోజు సందర్భంగా అరూరి గట్టుమల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కేసీఆర్ ప్రీమి యర్ లీగ్ - 2023 క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు, ఐటి, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ బహుమతులను అందజేశారు. హసన్‌పర్తి కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. క్రీడాకారులకు మెరుగైన క్రీడామైదానాల కోసం మినీ స్టేడియంలను ఏర్పాటు చేసే కషి చేస్తుందన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంగా సోషల్ మీడియా భవనం ఏర్పాటుకు త్వరలోనే ముహూర్తం పెట్టేందుకు కషి చేయాలని చీఫ్‌విప్ దాస్యం వినయభాస్కర్, ఎమ్మెల్యే అరూరి రమేష్‌ను ఆదేశించారు.

అనంతరం వర్ధన్నపేట నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన టోర్నమెంట్‌లో మొదటి బహుమతి 65వ డివిజన్ పరిధి మధు తండాకు లక్షా రూపాయలు, రెండవ బహుమతి జయగిరి క్రీడాకారులకు రూ.50వేల రూపాయల చెక్కులతో పాటు ట్రోఫీలను విజేతలకు అందజేశారు.

ఈ కార్యక్రమంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్యే ఒడితెల సతీష్, కార్పొరేటర్లు జక్కుల రజిత వెంకటేశ్వర్లు, గుగులోతూ దివ్యరాజు నాయక్, సిరంగి సునీల్, నాయకులు పావుశెట్టి శ్రీదర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీపీఎం నేత అక్రమ అరెస్ట్‌ను ఖండించాలి

సీపీఎం నాయకులు బొట్ల చక్రపాణి, ఎం.చుక్కయ్య



నవతెలంగాణ-కేయూ క్యాంపస్

సీపీఎం నాయకులు టీ.ఉప్పలయ్యను అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ సమయ్యనగర్ నుండి కేయూ క్రాస్ వద్ద రాస్తారోకో నిర్వహించి కేయూ పోలీస్‌స్టేషన్ ముందుసీపీఎం నాయకులు, కార్యకర్తలు వందలాది మందితో ధర్నా చేశారు. ఈ ధర్నా హనుమకొండ వెస్ట్ఏరియా కార్యదర్శి వాంకుడోతూ వీరన్న అధ్యక్షతన జరిగింది. కేయూ పోలీస్‌స్టేషన్ ముందు సీపీఎం ధర్నా సందర్భంగా జిల్లా కన్వీనర్ బొట్ల చక్రపాణి,ఎం.చుక్కయ్యలు మాట్లాడుతూ జిల్లాలో మంత్రి కేటీఆర్ కా ర్యక్రమం పేరిట సీపీఎం నాయకుడు ఉప్పలయ్యను అరెస్ట్ చేయడం సరైందికాదన్నారు. మా పార్టీ ఎలాంటి కార్యక్రమాలుకు పిలుపునివ్వకపోయినా ఇలా అరెస్టుచేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. పేదలకు జీవో58 ప్రకారం పట్టాలు, నిరుద్యోగభృతి, కాంట్రాక్టుఉద్యోగుల రెగ్యులరైజ్, వేతనాలు పెంచమంటే అరెస్టు చేస్తారా అని ప్రశ్నించారు. ప్రజా స్వామ్యంలో మాట్లాడే స్వేచ్ఛ లేదా సీపీఎం అంటే ఎందుకు ఈ ప్రభుత్వానికి భయమని ప్రజల కోసం పనిచేసే నాయకులను బెదిరించినా, కేసులు పెట్టినా పేదప్రజల కోసం జరిగే పోరాటాలను ఆపేదిలేదని స్పష్టం చేశారు. పోలీస్ చర్యలను ఖండించాలని పెద్దఎత్తున నినాదాలు చేస్తూ పోలీస్ స్టేషన్ ముందు ధర్నా చేయడంతో సీఐ వచ్చి ఉప్పలయ్యని పంపిస్తామని స్వంత పూచికత్తుతో విడుదల చేశారు. ఈ ధర్నాలో సీపీఎం జిల్లా నాయకులు ఎం. చుక్కయ్య, వంకుడోతూ వీరన్న, గొడుగు వెంకట్, రాజు, కుక్కముడి రవి, రమేష్, సారయ్య, సుధకర్, రమ, ఉమా, కవిత, భాగ్య, రాధికా, పావని, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

ఆపినా... ఆగని నిర్మాణపనులు - నోటీసులతో సరి.. చర్యలకు స్వస్తి

అక్రమ కట్టడం అంటూనే..అనుమతులకు పావులు..

ఎస్సారెస్పీ..పంచాయతీ అధికారుల మీనమేషాలు..



నవతెలంగాణ-నర్సంపేట

ఎస్సారెస్పీకాల్వను ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలు తిరిగి కొనసాగుతున్నాయి..అక్రమ కట్టడమని అధికారులు తేల్చినా..అసంపూర్తిగా ఉన్న నిర్మాణ పనులు ఇటీవల మొదలయ్యాయి.. అధికారులు నోటీసులతో సరిపుచ్చుకొని చర్యలకు స్వస్తి పలికారు.. అధికారులు విధించిన గడువుముగిసినా ఆక్రమదారుడి నుంచి స్పందన కొరవడింది.. అయినా అక్రమ నిర్మాణాలను కూల్చేందుకు అధికారులు వెనుకంజ వేయడం వెనుకమతలబు ఏంటాని పలువురు ప్రశ్నిస్తున్నారు..నర్సంపేట-వరంగల్ ప్రధాన రహదారి పక్కనే ఉన్న డీబీఎం 40/1 ఉపకాల్వ పరిధిలోని 1ఎల్ కాల్వపై ఓవైద్యుడు యథేచ్ఛగా ఆక్రమించి నిర్మాణాలు చేపట్టినా అధికారులు తగిన చర్యలు చేపట్టలేదు. కిందటి నెలలో 'నవతెలంగాణ'లో 'ఎస్సారెస్పీ కాల్వ ఆక్రమణ' అనేకథనం ద్వారా వెలుగులోకి తీసుకొచ్చింది పాఠకులకు తెల్సిన విధితమే. అదే నెల 3న ఎస్సారెస్పీ ఇంజనీరింగ్ అధికారులు సందర్శించి అక్రమ కట్టడమని తేల్చి నోటీసులు జారీ చేశారు. మరో వైపు రాములునాయక్‌తండా గ్రామపంచాయతీ అధికారులు తనిఖీచేసి మూడు దఫాలుగా నోటీసులు ఇచ్చి పనులను నిలుపుదల చేశారు. సంజాయిషీ నోటీసుల గడువు ముగిసి ఇప్పటికీ నెల రోజులు అయినా అక్రమ నిర్మాణాన్ని తొలగించడానికి అధికారులు తదుపరి చర్యలు చేపట్టలేదు. ఎస్సారెస్పీ కాల్వకు గండికొట్టినా, ఆక్రమించినా రైతులపై కేసులు పెట్టిన ఎస్సారెస్పీ అధికారులు ఇట్టి స్థలాన్ని కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టినా ఈడాక్టర్‌పై ఉదాసీనతా కనపర్చడంలో ఔచిత్యమేంటాని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ కాల్వకింద ఉన్న ఆయకట్టుకు నీరందం చాలనే ఆలోచన లేకుండా పోయింది. ఈ కాల్వ కింద లక్నెపల్లి, రామవరం, మహేశ్వరం రెవెన్యూ శివారు పరిధిలో 2,361 ఎకరాల ఆయకట్టు ఉంది. ఇదే కాల్వపై పక్కనే ఉన్న విద్యాసంస్థల ఆవరణంలో అడుగడుగునా ఆక్రమణలే కన్పిస్తున్నాయి. తాజాగా ఇక్కడ ఫంక్షన్‌హాల్, పక్కన బహిరంగంగానే డాబా హోటల్‌లో మద్యంవిక్రయ కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. వెరసి పూడికపోయిన కాల్వల్లోకి సాగు నీరు రాకుండాపోయిందని రైతులు వాపోతున్నారు.

చర్యలకై రెవెన్యూ, పంచాయతీ, పోలీసులకు ఫిర్యాదు చేశాం: ఇరిగేషన్ ఏఈ కిరణ్మాయి

ఎస్సారెస్పీ కాల్వపై నిర్మాణాలను అభ్యంతరం చెబుతూ నోటీసులను జారీచేశాం. అయినా నిర్మాణ దారుడి నుంచి స్పందన రాలేదు. చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని రెవెన్యూ, గ్రామ పంచాయతీ అధికారులకు, చివరకు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదుచేశాం. ఎస్సారెస్పీ డీబీఎం 40/1, 1ఎల్ పరిధిలోని పిల్ల కాల్వపై అక్రమ నిర్మాణాలను తొలగిస్తాం. పూడుకపోయిన కాల్వ మరమ్మత్తు పనులను చేపట్టడానికి అంచనాలు రూపొందించి ఉన్నతాధికారులకు నివేదిస్తాం. పై అధికారుల సూచనల మేరకు చర్యలు తీసుకుంటాం.

కట్టింది బారెడు.... కూల్చింది మూరెడు !

నవతెలంగాణ-ఖానాపురం

మండల పరిధిలోని ధర్మారావుపేట గ్రామపంచాయతీ పరిధిలో అనుమతులు లేకుండా ఫంక్షన్ హాల్ నిర్మిస్తున్న నేపథ్యంలో ఉన్నత అధికారు లు సందర్శించి అనుమతి లేని నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని బుధ వారం పంచాయతీ కార్య దర్శి చంద్రశేఖర్‌ని ఆదేశించగా అక్రమంగా నిర్మి స్తున్న ఫంక్షన్ హాల్ చుట్టూ కట్టే చిన్న ప్రహరీగోడ కూల్చేసి మొత్తంగా కూల్చేం" నట్టు పంచాయతీ కార్యదర్శి చూపిం చడంతో స్థానికులు ఆగ్రహానికి గురవుతు న్నారు. గత నాలుగునెలలుగా నిర్మిస్తున్న ఫంక్షన్‌హాల్ నిర్మాణాన్ని పంచాయతీ పాలకవర్గం, పంచాయతీ కార్యదర్శి పను ల నిలుపుదల చేయకపోవడంతో పనులు తారాస్థాయికిచేరాయి. గ్రామాలలో నిర్మించే కల్యాణ మండపాలు, వ్యాపార సముదాయాలు, ప్రైవేటు పాఠశాలల భవనాలు, ప్రైవేటు ఆసుపత్రులు వంటి వాటికి అగ్నిమాపకశాఖ అనుమతి అదనంగా ఉండాలి, అనంతరం డిటిసిపిఓ నుండి అనుమతి పొందాల్సి ఉంటుంది ఆ తర్వాతనే గ్రామపంచాయతీ నుండి పంచాయతీ కా ర్యదర్శి నిర్మాణానికి అనుమతి ఇవ్వాలి. పైన తెలిపిన అనుమతులు పొందిన త ర్వాతనే భవన నిర్మాణ పనులు చేపట్టాల్సి ఉంటుంది.



కానీ ఫంక్షన్ హాల్ నిర్మాణ విషయంలో ముందస్తు అనుమతులు లేకుండా ఫంక్షన్ హాల్ పూర్తిస్థాయిలో నిర్మాణంకావడానికి అధికారులు యజమానికి వత్తాసుపలుకుతున్నట్లు స్థానికులు చర్చించుకుంటున్నారు. అక్రమ కట్టడాలను ప్రోత్సహించకుండా బాధ్యులపై అధికారులు తగు చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.అక్రమ కట్టడాల వలన పంచాయతీ ఆదాయానికి గండిపడుతుందని,. తూ..తూమంత్రంగా నోటీసులు ఇచ్చి వదిలేయకుండా పంచాయతీరాజ్ చట్టం 2018 ప్రకారం చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

అప్పులబాధతో రైతు ఆత్మహత్య



నవతెలంగాణ-శాయంపేట

పంట సాగుకు అప్పుతెచ్చి పెట్టిన పెట్టుబడి, అకాలవర్షాలతో వచ్చే పరిస్థితి లేకపోవడం, కూతురు ప్రేమవివాహంలో లక్షరూపాయల అప్పు కావడంతో, అప్పులు ఎలాతీర్చాలని మదనపడుతూ రైతు వైద్యుల మల్లారెడ్డి (45) ఆత్మ హత్యకు పాల్పడగా, చికిత్స పొందుతూ గురువారం రాత్రి మరణించినట్లు ఎస్సై ఇమ్మడి వీరభద్రరావు తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన రైతు మల్లారెడ్డి తనకున్న ఎకరం భూమితోపాటు, మరో నాలుగు ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నాడు. వరి, మొక్కజొన్న పంట సాగు చేయగా పంట చేతికి అందివస్తుందనుకున్న తరుణంలో ఇటీవల కురిసిన అకాలవర్షాలకు పంట నష్టపోయారు. చిన్నకూతురికి వివాహం కుదరగా ఆమె ప్రేమ వివాహం చేసుకోవడంతో అట్టి విషయంలో లక్షరూపాయల అప్పు అయినట్లు తెలిపారు. పంటలకు నష్టం వాటిల్లడం, కూతురు ప్రేమ వివాహం చేసుకోవడంతో మనస్థాపం చెందిన రైతు మల్లారెడ్డి ఈనెల 3న వ్యవసాయ భూమివద్ద పురుగుల మందుతాగి అపస్మారక స్థితిలో పడిపోయాడు. గమనించిన తోటి రైతులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా వారు చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. చికిత్సపొందుతూ గురువారం రాత్రి మల్లారెడ్డి మరణించాడు. మతుడి భార్య ఇందిర ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వీరభద్రరావు తెలిపారు.

అక్రమ అరెస్టులను ఖండించాలి

సీపీఎం హనుమకొండ జిల్లా కమిటీ సభ్యులు మంద సంపత్



నవతెలంగాణ-ఎన్జీవోస్‌కాలనీ

సీపీఎం హన్మకొండ జిల్లా కమిటీ సభ్యులు టి. ఉప్పలయ్య నీ కేటిఆర్ పర్యటన కారణంగా కాకతీయ యూనివర్సిటీ పోలీసులు అరెస్ట్ చేయడాన్ని సీపీఎం హన్మకొండ జిల్లా కమిటీ సభ్యులు మంద సంపత్ ఖండించారు. ముందస్తు అరెస్టులతో ప్రశ్నించే గొంతులను ఆపలేరాన్నారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలైన డబుల్ బెడ్రూం, 58,59 జీవో ప్రకారం పట్టాలు ఇవ్వకుండా మాయమాటలు చెప్పిమభ్యపెడుతూ కాలంగడుపుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో సౌత్ మండల కమిటీ సభ్యులు దూడపాక రాజేందర్, నోములకిషోర్, కంచర్ల కుమారస్వామి, ఎన్నమ్ వెంకటేశ్వర్లు, పల్ల కొండ శ్రీకాంత్, సప్పిడి మనోహర్, రాజు, విజయ్, రమేష్, సంపత్‌కుమార్, రామ్మి శ్వేత, స్రవంతి, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

అరెస్టులు చేయకుండా పర్యటించే దమ్ముందా

నవతెలంగాణ-ఆత్మకూర్

రాష్ట్రంలో తుగ్లక్ నియంతత్వ పాలన నడుస్తుందని ముందస్తు అరెస్టులు లేకుండా జిల్లా పర్యటనలకు వచ్చే దమ్ము కెసిఆర్ కల్వకుంట్ల కుటుంబానికి ఉందా అంటూ బీజేపీ మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం సవాల్ విసిరారు.విద్యార్థి నాయకులను,వివిధపార్టీల, ప్రజాసంఘాల నాయకులనుఅరెస్టులు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. శుక్రవారం మంత్రి కల్వకుంట్ల తారక రామరావు పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించడానికి రావడంతో బీజేపీ నేతలు ఎక్కడ అడ్డుకుంటారో అని ముందస్తు అరెస్టులతో పాటు గృహ నిర్బంధం పోలీసులు చేసారు. ఆత్మకూరు మండల పార్టీ అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం, ఓబీసీ సెల్ అధ్యక్షులు వెల్దె సదానందం తోపాటు మండలంలోని బీజేపీ నేతలను గురువారం అరెస్టు చేసి నేటి వరకు పోలీస్ స్టేషన్ లోనే నిర్బంధించారు.రాబోయే ఎన్నికల్లో పతనం తప్పదని హెచ్చరించారు. మండలంలోని పలుగ్రామల ముఖ్య నేతలను గహ నిర్బంధం చేసి పోలీస్ లు పహారా నిర్వహించారు.

క్రీడలను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-రాయపర్తి

ఈ నెల 15,16,17వ తేదీలలో నిర్వహించబోతున్న సీఎం కేసీఆర్ కప్ - 2023 క్రీడలను విజయవంతం చేయాలని మండల ఎంపీపీ, స్పోర్ట్స్ కమిటీ చైర్మన్ జినుగు అనిమిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ క్రీడలను మండల కేంద్రం శివారు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల ఆశ్రమ పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 15 నుండి 36 సంవత్సరాల మధ్య వయసుగల క్రీడాకారులు ఫుట్‌బాల్, కబడ్డీ, ఖోఖో, వాలిబాల్ పాల్గొనవచ్చని పేర్కొన్నారు. క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరిస్తే జిల్లా నుంచి రాష్ట్ర స్థాయి వరకు కూడా తీసుకువెళ్లడం జరుగుతుందని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ, స్పోర్ట్స్ కమిటీ డైరెక్టర్ రంగు కుమార్ గౌడ్, స్పోర్ట్స్ కమిటీ డైరెక్టర్ కన్వినర్, ఎంపీడీఓ కిషన్, తహశీల్దార్ కుసుమ సత్యనారాయణ, ఎంఈఓ నోముల రంగయ్య సర్పంచ్ గారె నర్సయ్య, ఎంపీఓ రామ్మోహన్, అధికారులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధర పొందాలి : ఎంపీపీ



నవతెలంగాణ-సంగెం

రైతులు పండించిన మొక్క జొన్న, వరిధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తీసుకు వచ్చి మద్దతు ధర జొన్నలకు రూ.1962, వడ్లకు రూ.2060 లు పొందాలని ఎంపీపీ కంద గట్ల కళావతి, జెడ్పీటీసీ గూడ సురేందర్‌రెడ్డిలు అన్నారు. మండలంలోని కాపులకనపర్తి రైతుసేవాసహకార సంఘం ఆధ్వర్యంలో కాపులకనపర్తి, షాపూర్‌లో కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ఎంపీపీ, జెడ్పీటీసీలు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా మెరుగుపడాలని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతుల శ్రేయస్సుకు పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ కందగట్ల నరహరి, సొసైటీ చైర్మన్ దొమ్మటి సంపత్‌గౌడ్, సీఈవో రమణాచారి, సొసైటీ వైస్ చైర్మన్ శ్రీనివాస్, వ్యవసాయ శాఖ అధికారి చట్ల యాకయ్య, ఏఎంసీ డైరెక్టర్ పసునూరి సారంగపాణి, ఎంపీటీసీ సుతారి బాలకష్ణ,స్థానిక ఉప సర్పంచ్ సారంగం, సర్పంచ్‌లు సట్ల రాజు, దోనికెల రమాశ్రీనివాస్, డైరెక్టర్లు సదిరం చేరాలు, సోలగుడి భాస్కర్, కాలేరాజేందర్, పేరాలరాజు, తహసిల్దార్ రాజేశ్వరరావు, సహకారశాఖ అధికారి శ్రీనివాసరావు, గ్రామ వార్డు సభ్యులు, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌ఫామ్ సాగుతో అధిక లాభాలు



నవతెలంగాణ-రాయపర్తి

సాంప్రదాయ పంటలకు ప్రత్యా మ్నాయంగా ఆయిల్ పామ్ సాగు చేస్తే రైతులు అధిక లాభాలు పొందవచ్చని ఉద్యాన శాఖ అధికారి సుస్మిత అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో రామ్ చరణ్ ఫామ్ఆయిల్ ఇండస్ట్రీస్ ఆధ్వర్యంలో రైతులతో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నీటి వసతి తక్కువగా ఉన్న రైతులు ఉద్యాన పంటలు సాగు చేయాలన్నారు. ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన పెంచుకోవాలన్నారు. ఆయిల్‌ఫామ్ నాటిన మూడుసంవత్సరాల నుండి దిగుబడి ప్రారంభమవుతుందన్నారు. మొదటి మూడు సంవత్సరాలు చెట్లు ఆరోగ్యంగా పెరిగేందుకు యజమాన్యం తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నాలుగవ సంవత్సరం నుండి మంచి దిగుబడి వస్తుందని తెలిపారు. ఈ పంటలో చెట్ల వయసు బట్టి ఎరువుల వాడకంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుందని వివరించారు. రైతులు వరి పంట సాగు చేయడమే కాకుండా ఇతర వాణిజ్య పంటలు సాగు చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో రామ్ చరణ్ ఆయిల్ పామ్ ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్ సతీష్, జిల్లా రైతుబంధు సమితి మెంబర్ సుదర్శన్ రెడ్డి, ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్ దేవరాజు, ఏఈఓ రాజేష్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.







మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మండలంలోని మడిపల్లిలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య ప్రారంభించారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రతీగింజను కొనుగోలు చేయడానికి ఏర్పాటు కొనుగోలు కేంద్రాన్ని రైతులు ఉపయోగించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు రామా సహాయం కృష్ణ కిషోర్‌రెడ్డి, సర్పంచ్ వేల్పుల అంజలి ఐలయ్య, ఉపసర్పంచ్ రామలింగం రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆసక్తి పెంపొందించడానికే వేసవి శిబిరం

నవతెలంగాణ-కొత్తగూడ

క్రీడలపట్ల ఆసక్తి పెంపొందించడానికే సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు ఏసిఎంఓ వీరులాల్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ క్రీడా ఉన్నత పాఠశాలలో క్రీడా విద్యార్థుల కోసం సమ్మర్ క్యాంప్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారుల్లోని నైపుణ్యాలను వెలికి తీసేందుకు ఈ సమ్మర్ క్యాంప్ ఎంతగానో దోహదపడుతుందన్నారు. ప్రతి క్రీడా విద్యార్థులు సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకుంటూ జిల్లా,రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో మంచి ప్రతిభ కనబరిచి ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏటీడీవో భాస్కర్,ఎస్ఓ మోహన్, ప్రధానోపాధ్యాయులు దేవదాస్, పీడీలు కొమ్మాలు, వెంకన్న, లక్ష్మి, దేవేందర్,ధంజి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఖాళీ బిందెలతో వివోఏల వినూత్న నిరసన ప్రదర్శన



నవతెలంగాణ-గార్ల

వివోఏలతో వెట్టిచాకిరి చేయించుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం వారి సమస్యల ను పట్టించుకోకుండా వారి పట్ల వివక్షత చూపుతున్నారని సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్, జిల్లా నాయకులు మేదరమెట్ల గిరిప్రసాద్, న్యూడె మోక్రసి మండల కార్యదర్శి జి.సక్రులు అన్నారు. వివోఏలు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం 19వ రోజుకు చేరుకున్న సందర్భంగా స్థానిక నెహ్రూ సెంటర్‌లో ఐకెపి వివోఏల సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె సంఘీబావం తెలిపి మాట్లాడారు. వివోఏలకు నెలకు 26 వేల రూపాయలు, సంస్థ గుర్తింపు కార్డులు, ఇన్సూరెన్స్, భీమాసౌకర్యం కల్పించి వారికి డబుల్ బెడ్ రూం ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సమ్మె 19వ రోజుకు చేరుకున్న సందర్భంగా వివోఏలు ఖాళీ బిందెలను నెత్తిపైపెట్టుకుని పట్టణపురవీధులలో ప్రదర్శననిర్వ హించారు. కాగ గత మూడువారాలుగా చేస్తున్న సమ్మెలో పాల్గొన్న అ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల శోభ అస్వస్థతకు గురికాగా సీహెచ్‌సిలో చేర్చి వైద్యం అందించారు. ఈ సమ్మెలో వివోఏల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల శోభ,జిల్లా కార్యదర్శి సిహెచ్.మౌనిక, మండల అధ్యక్ష, కార్యదర్శులు బి.ఉమా, వినోద, వివోఏలు టి.రమా,లక్ష్మీకల్పన,శారదా,సునీత, ఉమా, శ్రీజ, చంద్రకళ, అనిత,అరుణ, సైదు లు, శ్రీను, మనోహర్ తదితరులు ఉన్నారు.

ఇనుగుర్తిలో వాలీబాల్ వేసవి శిక్షణ శిబిరం



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

అంతర్జాతీయస్థాయి క్రీడాకారులను క్రీడా నైపుణ్యాలు, అంకిత భావం స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని వాలీబాల్ శిక్షణ పొందుతున్న క్రీడాకారులను ఉద్దేశించి భారత మాజీ వాలీబాల్ కోచ్ టి.ప్రమోద్‌రెడ్డి మాట్లాడారు. ఇనుగుర్తి జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో నిర్వహిస్తున్న వేసవికాలం వాలీబాల్ శిక్షణ శిబిరంను శుక్రవారం ఆయన సందర్శించి క్రీడాకారులకు క్రీడా మెలకువలు నేర్పారు. క్రీడాకారులతో మాట్లాడుతూ ఇలాంటి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకొని ఉత్తమ క్రీడాకారులుగా ఎదగాలన్నారు. గత స్మృతులను నెమరు వేసుకొని ఈ గ్రామం నుండి భారత వాలీబాల్ జట్టు కెప్టెన్ స్థాయికి ఎదిగిన కన్నా వెంకటనారాయణను ఆదర్శంగా తీసుకోవాలని ఆకాంక్షించారు. కోచింగ్ క్యాంప్‌ను చక్కగా నిర్వహిస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులు కొమ్ము రాజేందర్‌ను, శిక్షణ శిబిరం కోచ్ కూటికంటి కిరణ్‌ను అభినందించారు. క్యాంపు సందర్శనకు విచ్చేసిన ప్రమోద్ రెడ్డిని ఇనుగుర్తి గ్రామ సర్పంచ్ దార్ల రామ్మూర్తి, పింగిలి శ్రీనివాస్, మాజీ వాలీబాల్ కోచ్ సట్ల బిక్షపతి ,బొబ్బిలి మల్లారెడ్డి , వ్యాయామ ఉపాధ్యాయులు కొమ్ము రాజేందర్ ,శిక్షణ శిబిరం కోచ్ కూటికంటి కిరణ్ కుమార్, రాజు, ఆవుల మధు, రాకేష్, బూర ఇస్తారి తదితరులు పాల్గొని ఘనంగా సన్మానించారు.

రైతులకు నష్ట పరిహారం అందించాలి



నవతెలంగాణ-గార్ల

గత ఐదు రోజులుగా మండలంలో కురుస్తున్న అకాల వర్షాలకు పంటల నష్టపోయిన రైతులను ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని ఏకెఎంఎస్ జిల్లా కార్యదర్శి గుగులోత్ సక్రు డిమాండ్ చేశారు. అకాలవర్షంతో తడిసిన పంటలను ప్రభుత్వం కొనుగోలు చేసి నష్టపరిహారం చెల్లించాలని ఎఐకేయంఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో నగరం, శేరిపురం, సత్యనారాయణ పురం,బాలాజీ తండాలలో క్షేత్ర స్థాయిలో పంటలను పరిశీలించి స్థానిక తహసిల్దార్ ఈ రాముకు శుక్రవారం వినతిపత్రం అందించారు.ఈ ఈ సందర్భంగా సక్రు మాట్లాడుతూ ఆకాల వర్షంతో తడిసిన వరి ధాన్యం, మొక్కజొన్నలు కొనుగోలు చేయకపోవడం వలన కల్లా లలోనే పంటలు నిల్వ చేయడం వలన మరింత వర్షానికి తడిసి ముద్ద అవుతుందని ఆవేదన వెలిబుచ్చారు. కౌలు రైతులకు నష్టపరిహారం చెల్లించి గుర్తింపుకార్డులు ఇవ్వాలని,ధరణి అవకతవకలపై విచారణ చేపట్టి అర్హులైన వారికి హక్కు పత్రాలు ఇవ్వాలని, ఉపాధి హామీ పనిని 200 వందల రోజులకు పెంచాలని డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దారు రాముకు అందించారు.ఈ కార్యక్రమంలోనాయకులు మనోహర్, మాన్య,గణేష్,చిన్న, ఎల్‌హెచ్‌పిఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ కిషన్, రైతులు సర్వాన్ తదితరులు ఉన్నారు.

వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

ఎంపీపీ వల్లూరి పద్మ వెంకట్ రెడ్డి



నవతెలంగాణ-చిన్నగూడూరు

వేసవి శిక్షణ శిబిరాలను విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ వల్లూరి పద్మ వెంకట్‌రెడ్డి కోరారు. శుక్రవారం మండలంలోని జయ్యారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు ఈ శిక్షణ శిబిరం గొప్పఅవకాశమని, సద్వినియోగంచేసుకొని క్రీడాశాస్త్రీయ, సంగీత రంగంలో రాణించాలని అభిలాషించారు. ప్రభుత్వం చదువుతోపాటు క్రీడల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు తేజోన్నత రెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ వెంకన్న, ఉపాధ్యాయులు ఉపేందర్, నవీన్, విజయరాజ్, రామ్మోహన్ రెడ్డి, సతీష్ రెడ్డి, సురేష్, పీఈటీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

కార్మికులకు ద్విచక్ర వాహనాలు అందజేయాలి



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం తహశీల్దార్ కార్యాలయం ముందు ఐక్య భవన నిర్మాణ కార్మిక సమాఖ్య ఏఐసిటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి డిమాండ్‌లతో కూడిన వినతి పత్రం ఆర్ఐకి అందించారు. ఈ సందర్భంగా ఏఐసీటియు జిల్లా అధ్యక్షులు కంచ వెంకన్న మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు టు వీలర్ వాహనములు ఇస్తానని చెప్పి ఏళ్లు గడుస్తున్నప్పటికీ ఆచరణలో అమలు చేసింది లేదని కాలం మాత్రం ప్రకటనలతో గడుపుతుందని ఆయన అన్నారు. భవన నిర్మాణ కార్మికులకు పనిముట్లు కూడా ఇవ్వాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ ధర్నా కార్యక్రమంలో ఐక్య భవననిర్మాణ కార్మిక సమాఖ్య మండల కార్యదర్శి ఎస్కే సలీం జాటోత్ బిచ్చ నాయక్, అనుమాల రమేష్, బి.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు ఖాయం



నవతెలంగాణ-చిన్నగూడూరు

వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు ఖాయమని కాంగ్రెస్ మండల అధ్యక్షులు మారబోయిన వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో చిన్నగూడూరు గ్రామ కమిటీ ఎన్నికను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ బీఆర్ఎస్ 8 ఏళ్ల కాలంలో ఎన్నికలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి బీఆర్ఎస్ పేరుతో మరో డ్రామాకు శ్రీకారం చుట్టబోతుందని అన్నారు.

ప్రజలు కేసీఆర్ చెప్పే మాయమాటలు మరోసారి నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. గ్రామ అధ్యక్షులుగా బత్తెం రమేష్, ఉపాధ్యక్షులు గంగాధర్ ఉప్పలయ్య, కార్యదర్శి దాసరి శ్రీనివాస్, కోశాధికారి మొగలగాని రాములు, కార్యవర్గ సభ్యులు మల్లయ్య, యాదగిరి, రాము, బిసిసెల్ అధ్యక్షులుగా నిరంజన్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సుదగాని నాగేష్, పగిడిపల్లి గ్రామ అధ్యక్షులు కొండ యాకన్న, శ్రీనివాస్, జీవన్, ఉప్పలయ్య, రవి, రాము తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతాన్ని తిరిగి ప్రవేశపెట్టాలి

ఎన్‌సీఈఆర్టీ పాఠ్యపుస్తకాల నుంచి తొలగించటం అన్యాయం

టిఎస్ యుటిఎఫ్ రాష్ట్రకార్యదర్శి ఎస్.మల్లారెడ్డి



నవతెలంగాణ-మహబూబాబాద్

డార్విన్ జీవపరిణామ సిద్ధాంతాన్ని తిరిగి ప్రవేశపెట్టాలని ఎన్సిఆర్టి పుస్తకాల నుంచి తొలగించడం అన్యాయం అని టీఎస్ యుటిఎఫ్ కార్యదర్శి ఎస్ మల్లారెడ్డి అన్నారు శుక్రవారం టిఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 'ఎన్ఇపి ముసుగులో చారిత్రక, శాస్త్రీయ అంశాల తొలగింపు' అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశాన్ని అధ్యక్షులు ఏ.మురళీకృష్ణ అధ్యక్షతన స్థానిక విజిడం స్కూల్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల , ఉపాధ్యాయ సంఘాల, ప్రజా సంఘాల, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొని ప్రసంగించారు. టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ మల్లారెడ్డి మాట్లాడుతూ ఎన్‌సీఈఆర్టీ పాఠ్యపుస్తకాల్లో డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతాన్ని పునరుద్ధరించాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. జన విజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. సీసీఎంబీ మాజీ డైరెక్టర్ డాక్టర్ రాకేష్ మిశ్రా మాట్లాడుతూ 'డార్విన్ పరిణామ సిద్ధాంతం జీవశాస్త్రానికి వెన్నెముక' అది హైస్కూల్ నుంచి విద్యార్థినీ విద్యార్థులకు బోధించాలి. జీవశాస్త్రంలోదాని అనువర్తనాలు అనేకం. పునరా లోచించి డార్విన్ జీవపరిణామ సిద్ధాంతాన్ని తిరిగి ప్రవేశపెట్టాలి. సిలబస్ ఎక్కువగా ఉన్నదని దానిని తొలగించడం అన్యాయమన్నారు. ఈ పరిణామ సిద్ధాంతం లేకుండా కోవిడ్‌ను ఎదుర్కోగలిగేవారమా? ఈ సిద్ధాంతం ఏ మతానికి వ్యతిరేకం కాదు. అది వసుదైక కుటుంబ భావన' అని తెలిపారు. జాతీయ పోషకాహార సంస్థ (ఎన్ఐఎన్) మాజీ డిప్యూటీ డైరెక్టర్ మెహతాబ్ బామ్జీ మాట్లాడుతూ డార్విన్ పరిణామ సిద్ధాంతం అనేక ఆధారాలతో చెప్పబడిందని తెలిపారు. వైరస్‌ల మధ్య సంబంధాలు, పోలికలను తెలుసుకోవడంతో పాటు కోవిడ్-19 ను ఎదుర్కోవడంలో ఈ సిద్ధాంతం ఎంతో ఉపయోగపడిందని తెలిపారు.

కేంద్ర ప్రభుత్వం చెప్పిన చప్పట్లు, దీపాలు వెలిగించడం, ఆవు మూత్రం పని చేయలేదనీ, జీనోమ్ సీక్వెన్సింగ్ ఉపయోగపడిందని గుర్తుచేశారు. సైన్సు పుస్తకాల రచయిత డాక్టర్ కేబి గోపాలం మాట్లాడుతూ పరిణామ సిద్ధాంతానికి, మతానికి మధ్య పంచాయతీ లేదని స్పష్టం చేశారు. డార్విన్ పరిణామ సిద్ధాంతం జీవశాస్త్రానికి ఒకపెద్ద రహదారిఅని తెలిపారు. సిలబస్ హేతుబద్ధీకరణ పేరుతో పరిణామ సిద్ధాంత పాఠాన్ని పూర్తిగా తొలగించడం సహేతుకం కాదని పేర్కొన్నారు. జీవ పరిణామ సిద్ధాంతాన్ని తిరిగి పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని, మత, మూఢ విశ్వాసాలని ప్రోత్సహించకుండా, శాస్త్రీయవైఖరులను ప్రోత్సహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్, ఎస్ స్వప్న, జీ సంజీవ, సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, సీపీఐ జిల్లా కార్యదర్శి విజయ సారథి, టీపీటిఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీశైలం, ఎస్సీ, ఎస్టీ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్, ఎంఎల్ పార్టీ నాయకులు లింగన్న, కేవీపీఎస్ జిల్లా నాయకులు రాంమూర్తి, మాల మహానాడు నాయకులు పిల్లి సుధాకర్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు సాయికుమార్, సామాజిక కార్యకర్త లక్ష్మణ్, పీవైఎల్ నాయకులు చైతన్య, జన విజ్ఞాన నాయకులు దయానంద్, మైస నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

ధాన్యాన్ని కొనుగోలు చేయాలంటూ అన్నదాతల ధర్నా



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

ఆరుగాలం కష్టించి పనిచేసిన రైతులకు ధాన్యాన్ని అమ్ముకోవడంలో తిప్పలు తప్పడంలేదు. గత నెల రోజులుగా వర్షాలతో ఇబ్బందులు పడుతున్న రైతులు కష్టపడి ధాన్యాన్ని కొనుగోలు సెంటర్లలో పోసి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు సెంటర్లలో అమ్ముకోవడానికి వచ్చిన రైతులకు తూర్పార పట్టడం, ధాన్యం మ్యాచరైజ్ వచ్చే విధంగా చేసినా కూడా కటింగ్ లపేరుతో ఇబ్బందులు పెడుతున్నారని రైతులు వాపోయి దిక్కులేక మండలంలోని అమ్మాపురం గ్రామంలో రైతులు శుక్రవారం తొర్రూర్ నర్సంపేట ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గ్రామ ఎంపీటీసీ ముద్దం విక్రం రెడ్డి మాట్లాడుతూ స్థానిక పిఎసిఎస్ సెంటర్లలో రైతులు ధాన్యం పోసి నెల రోజులు గడుస్తున్నా ఇంతవరకు ధాన్యాన్ని తూకం వేయకుండా కటింగ్‌ల పేరుతో రైతులను ఇబ్బందులు పెడుతున్నారని రైతుల వద్ద అక్రమంగా సంతకాలు తీసుకొని ధాన్యాన్ని తూకం వేస్తున్నారని ఆరోపించారు ప్రభుత్వం ఇప్పటికైనా రైతుల ధాన్యాన్ని ఈ కటింగ్ లు లేకుండా మొలకెత్తిన ధాన్యం కూడా కొనుగోలు చేయాలని ఆయన అన్నారు. అలా కొనుగోలు చేయని పక్షంలో మళ్లీ ధర్నా నిర్వహిస్తామని అన్నారు.

రైతులు ధర్నా చేస్తుండడంతో స్థానిక ఎస్సై ఆర్డీఓ రమేష్ పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాదరావు రైతులకు నచ్చజెప్పి ధాన్యం కాంటాయే విధంగా చూస్తానని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నా విర మించారు.

జేపీఎస్‌ల సమ్మెకు పార్టీలు, ప్రజా సంఘాల మద్దతు













నవతెలంగాణ-పెద్దవంగర

మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట కొనసాగుతున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మెకుశుక్రవారం టీపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు మద్దతుతెలిపారు. ఈ సందర్భంగా టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు చిక్కాల సతీష్, జిల్లా ఉపాధ్యక్షుడు సోమారపు ఐలయ్య మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషిచేస్తున్న జూనియర్ కార్యదర్శుల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కరించాలన్నారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరించాలని, ఓపీఎస్‌లను జీపీఎస్ లుగా ప్రమోషన్ కల్పించాలని, చనిపోయిన జూనియర్ కార్యదర్శుల కుటుంబంలోని వ్యక్తికి కారుణ్య నియామకం ద్వారా నియమకాలు చేపట్టాలని కోరారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు టైంస్కేల్స్‌తోపాటుగా, కారుణ్య నియామకాలు, సెలవు నిబంధనలు మొదలైన సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి ధరావత్ దేవేందర్, జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బిర్రు పరమేశ్వర్, ప్రధాన కార్యదర్శి మహేష్, మణికుమార్,మురళి,నరేష్,రవి, సురేందర్, అశోక్, భరత్, పావని, రమాదేవి, రజిత, హేమలత తదితరులు పాల్గొన్నారు.

గూడూరు : గ్రామీణ ప్రాంతాలలో క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తూ ఉన్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే రెగ్యులర్ చేయాలని బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు జాటోత్ హుస్సేన్ నాయక్ అన్నారు శుక్రవారం మండలం మండలపరిషత్ కార్యాలయంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా పలు డిమాండ్‌తో కూడిన పత్రాన్ని న్యాయం చేయాలని జూనియర్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా హుస్సేన్‌నాయక్ మాట్లాడుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మేరెడీ సురేందర్, జిల్లా సీనియర్ నాయకులు సమ్మెట సుధాకర్, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు రాంబాబు, మండల ప్రధాన కార్యదర్శి రాసమల్ల వెంకన్న,మౌల, నవీన్, విమలకార్ తదితరులు పాల్గొన్నారు.

నెల్లికుదురు : జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలను తక్షణమే ప్రభుత్వం పరిష్కరించాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షుడు రాకేష్ జీపీఎస్ కార్యదర్శులు విప్లవ రాజామణి గణేష్ సంపత్ ప్రభుత్వ అన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో చేపడుతున్న సమ్మె శుక్రవారం కొనసాగింది. ఈకార్యక్రమంలో జేపీఎస్‌లు చందన గణేష్ శరత్ ప్రవీణ్ సారిక మణిదీప్ ఉమేష్ శరత్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

బయ్యారం : మండల కేంద్రంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న నిరవధిక సమ్మెకు శుక్రవారం మండల యువ నాయకులు బానోతు మురళీకృష్ణ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శుల న్యాయబద్ధమైన సమస్యను తప్పకుండా తీర్చాలని, వారిని ప్రభుత్వం వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

గార్ల : జూనియర్ పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరిస్తామని వాగ్దానం చేసిన సియం కేసీఆర్ ప్రొబేషనరి కాలంముగిసిన పట్టించుకోకపోవడం శోచనీయమని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండ్ల అప్పిరెడ్డి అన్నారు. జేపీఎస్‌ల సమ్మె కు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేపీఎస్ లు కిషన్ నాయక్, రామకృష్ణ, సరిత, లలిత,సరస్వతి, కిరణ్, రమేష్, క్రాంతి, వెంకటేష్,మంగిలాల్, నరసింహారావు,కుమార్, వెంకటేశ్వర్లు,అభిలాష్, సురేందర్, రాజేందర్,అనిల్,కిషోర్, మహేష్ తదితరులు ఉన్నారు.

కేసముద్రం రూరల్ : కేసముద్రం మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో ఆఫీసు జూనియర్ పంచాయతీ కార్యదర్శుల శిబిరాన్ని మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, మహబూబాబాద్ నియోజకవర్గ నాయకులు డాక్టర్ మురళీనాయక్, పిసిసి సభ్యులు దసురు నాయక్ , మండల పార్టీ అధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, సందర్శించి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ మురళి నాయక్ మాట్లా డుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు నిరసన దీక్ష కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ పూర్తిగా సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో గంట సంజీవరెడ్డి, తోట వెంకన్న, అల్లం నాగేశ్వరరావు బండారు దయాకర్, పోలేపాక నాగరాజు, గుజ్జునూరి బాబు రావు, సత్యానందం, కూరెల్లి సతీష్, ధరావత్ బాలు నాయక్, ఎంపీటీసీ పెరుమాండ్ల ఎల్లగౌడ్, సురేం దర్, గుగులోత్ వెంకన్న, సబ్‌స్టేషన్ సర్పంచ్ చిన్న వెంకన్న, ధనసరి ఉప సర్పంచ్ గండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మూఢ నమ్మకాల వల్ల బతుకు దుర్భరం

కేయూ ఫార్మసీ ప్రిన్సిపాల్ గాదె సమ్మయ్య



నవతెలంగాణ-హసన్‌పర్తి

మూఢ నమ్మకాలు వల్ల బతుకు దుర్భరం అవుతుందని కేయూ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ గాదె సమ్మయ్య అన్నారు. బుద్ధ పూర్ణిమ సందర్భంగా కాకతీయ యూనివర్సిటీ ఫార్మసీ కళాశాలలో నిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కోరిక దుఃఖమునకు కారణమని అలాంటి కోరికలు ఉండకూడదన్నారు. ఎదుటి వారి దుఃఖమునకు మనం కారణం కాకూడదన్నారు. యోగ, ధ్యానం ద్వారా మంచి ఫలితాలు ఉంటాయన్నారు. అజ్ఞానంవలన భయం ఉంటుందని భయం వల్ల మూఢనమ్మకం ఏర్పడుతుందన్నారు. విశ్వ మానవాళి సహనాన్ని, ప్రేమతత్వాన్ని, అహింసను, శాంతిని పంచిన బుద్ధుని బోధనలు సదా ఆచారనియమన్నారు. ఆ మహానియునీ బాటలో విద్యార్థులు నడవాలనీ ప్రజలందరికీ గౌతమ బుద్ధుడు భోధన చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జనపరెడ్డి కష్ణవేణి, డాక్టర్ బీఆర్.అంబేద్కర్ స్టడీ సెంటర్ డైరెక్టర్ ఎల్ పి.రాజకుమార్, శమిత, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ సుకన్య, విద్యార్థులు పాల్గొన్నారు.

గజ వాహనంపై ఊరేగిన మత్స్య గిరిశుడు

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని అతి పురాణ దేవాలయమైన శ్రీ మత్స్యగిరి స్వామి తిరు కళ్యాణ బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించిన గజవాహనంపై పురవీధుల గుండా ఊరేగించారు. మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఉత్సవ విగ్రహాలను డిజె సౌండ్స్, డప్పు చప్పుళ్ల నడుమ మచ్చర్లయ్య గుట్టపై వెలసిన ఆలయం వద్దకు తీసుకెళ్లి ఆలయ అర్చకులు ఆరుట్ల కష్ణమాచార్యులు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు దర్శనం కావించారు. స్థానిక సర్పంచ్ కందగట్ల రవి గుట్టవద్ద రాత్రివేళలో భక్తులకు ఎలాంటి ఆటంకాలు కలుగకుండా విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కందగట్ల రవి, ఆలయ కమిటీ చైర్మన్ సామల బిక్షపతి, ఉపసర్పంచ్ సుమన్, గ్రామపెద్దలు జిన్న ప్రతాప్ సేనారెడ్డి, మాజీ కార్పొరేటర్ బాసాని శ్రీనివాస్, నాయకులు చింతల భాస్కర్, చిందం రవి, సామల రవీందర్, పరమేశ్వర్, సాంబయ్య, రమేష్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.



యువత క్రీడారంగంలో రాణించాలి

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు



నవతెలంగాణ-మరిపెడ

గ్రామీణ మారుమూల ప్రాంతాల్లోని యువత క్రీడారంగంలో రాణించాలని క్రీడాకారులు జాతీయ స్థాయికి ఎదగాలి అని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు అన్నారు. మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో శుక్రవారం చిన్నారులకు వేసవి షటిల్ బ్యాడ్మింటన్ సమ్మర్ కోచింగ్‌సెంటర్‌ను ఆయన పురపాలక చైర్మన్‌గుగులోతు సింధూరరవినాయక్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి లో విద్యార్థులు సమయం దుర్వినియోగం చేయకుండా అభిరుచి కలిగిన రంగాల్లో రాణించాలన్నారు. విద్యార్థులు, యువత క్రమ శిక్షణ కలిగిన జీవన విధానం అలవాటు చేసుకోవాలన్నారు. చదువుతోపాటు క్రీడలు సంస్కృతిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనలనాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ అరుణ రాంబాబు, కుడితి మహేందర్ రెడ్డి, కమిషనర్ రాజు, కౌన్సిలర్స్ పానుగోతు సుజాత వెంకన్న, ఎడెల్లి పరుశురాములు, కనకదుర్గ శ్రీనివాస్, కోటేష్, బానోత్ శ్రీను, లతీఫ్, వస్రం నాయక్, అజయ్, సబ్దార్ ఎడెల్లి రవి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ చెక్కు పంపిణీ



నవతెలంగాణ-మరిపెడ

మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపీపీ గుగులోతు అరుణరాం బాబు ఎంపిడిఓ కేలోతు ధన్సింగ్‌తో కలిసి మరిపెడ మండలం ఎడ్జెర్ల గ్రామానికి చెందిన దుడపాక అనిత‌శ్రీహరికి మంజూరైన ఎస్సీ కార్పొరేషన్ 2018-19 చెక్కు15,000ను శుక్రవారం అందచేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు చేయూతనివ్వడం కోసం కార్పొరేషన్ రుణాల రూపంలో వారికి సాయపడుతున్నాను అన్నారు. కార్పొరేషన్‌లోన్లు యువతకు చేయూతను ఇస్తుందని ఎటువంటి సహాయం లేనప్పుడు ఆర్థికంగా ఎదుర్కొనే ఇబ్బందులలో యువత ఉన్నప్పుడు ఈ కార్పొరేషన్ లోన్ ఎంతో సహాయపడుతుందని వారు కూడా ఈ కార్పొరేషన్ లోన్లను సద్వినియోగం చేసుకొని ఎదగాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కాలు నాయక్,నారాయణా సుపరిండెంట్ శేషశైనం పాల్గొన్నారు.

హక్కులు అడిగితే అరెస్టు చేస్తారా

నవతెలంగాణ-నెల్లికుదురు

మా హక్కుల కోసం అడుగుతే మమ్మల్ని పోలీసులచే అక్రమంగా ఈ ప్రభుత్వం అరెస్టు చేపిస్తారా అని వీఆర్ఏల సంఘం మండల అధ్యక్షుడు మద్దెల భాస్కర్ మండల ఉపాధ్యక్షుడు ఎండి రహిమాన్ అన్నారు కనీసం మా హక్కుల అడిగే స్వేచ్ఛ లేదాఅని ప్రశ్నించారు. మా పనులు మేము నిర్వహించుకుంటుంటే అక్రమంగా శుక్రవారం మా ఏడుగురిని అక్రమంగా అరెస్టు చేశారన్నారు. వీఆర్ఏలను మాకు పే స్కేల్ ఇవ్వకుండా ఇచ్చిన హామీలు నిలబెట్టకుండా నిర్లక్ష్యం చేయడం తగునా అని వారు ప్రశ్నించారు ఇప్పటికైనా మా సమస్యలు పరిష్కరించాలని ఇచ్చిన పే స్కేల్ హామీ నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు సందీప్ ప్రకాష్ రాజేష్ బిర్రు రామచంద్రు వెంకన్న ఉన్నారు.

ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధం



నవతెలంగాణ-పెద్దవంగర

ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లు తగిలి గడ్డివాము దగ్ధమైంది. ఈ ఘటన పెద్దవంగర మండలం బావోజీ తండా పంచాయతీపరిధి కిష్టు తండాలో చోటుచేసుకుంది. తండాకు చెందిన రైతు జాటోత్ మంగ్యా పొలం వద్ద గడ్డివాము ఏర్పాటు చేశాడు. ఆ పక్కనుంచే కరెంట్ వైర్లు ఉన్నాయి. శుక్రవారం మధ్యాహ్నం రెండు వైర్లు తగిలి నిప్పురవ్వలు వెలువడ్డాయి. అవి గడ్డివాముపై పడి మంటలు చెలరేగడంతో గడ్డివాము పూర్తిగా దగ్ధమైంది. గడ్డివాము విలువ రూ.20వేలు ఉంటుందని బాధిత జాటోత్ మంగ్యా తెలిపాడు. తన పశువులు ఆకలితో అలమటిస్తాయని, తిరిగి పశుగ్రాసం కొనడానికి తన వద్ద ఆర్థిక స్తోమత లేదని, తమను ప్రభుత్వం ఆదుకోవాలని రైతు ఆవేదన వ్యక్తం చేశారు.

చిన్నారులను ఆశీర్వదించిన జెడ్పీచైర్‌పర్సన్



నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని సాంబతండాలో మిరియాల పెంట ఉప సర్పంచ్ గుగులోత్ పూల-రమేష్ నాయక్ ల కుమార్తె భావన చెవులుకుట్టించు , కుమారుడు చరణ్‌రాజ్‌కు పంచె కట్టించు కార్యక్రమంలో మహబూబాబాద్ జెడ్పీ చైర్మన్ బిందునాయక్ పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు తమ్మిశెట్టి వెంకటపతి, చంద్ర, బాలు తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిత్వ వికాసానికి వేసవి శిబిరం దోహదం



నవతెలంగాణ-కొత్తగూడ

గణితం, సామాన్యం, ఆంగ్లంపై పట్టు సాధించడంతోపాటు యోగ వ్యక్తిత్వ వికాసం పెంపొందించడానికి వేసవిశిక్షణ శిబిరంతోడ్పాటు అందిస్తుందని మండల నోడల్ అధికారి గుమ్మడి లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రత్యేక వేసవి శిబిరం ఎంఈఓ శ్రీదేవి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వేసవి సెలవుల్లో ఈ వేసవి సెలవుల్లో శిక్షణ వల్ల విద్యార్థుల్లో పలు అంశాలపై కనీస సామర్థ్యాన్ని పెంపొందించడం వల్ల మేధో వికాసం పెరుగుతుందన్నారు. విద్యార్థులందరూ వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ మస్తాన్, జుమ్యాలాల్,పి ఈ టి పుష్పనిల, సీఆర్పీలు ఉపేందర్, వెంకన్న, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన జేడీ



నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని జిల్లా వ్యవసా య సహాయ సంచాలకులు లక్ష్మీనారాయణ, మండల వ్యవసాయ శాఖ అధికారి బానోత్ రాంజీనాయక్, సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డితో కలిసి కేంద్రంలో పోసిన మొక్కజొన్న రాశులను శుక్రవారం పరిశీలించడం జరిగింది. రైతులు మొక్కజొన్న కేంద్రానికి తీసుకువచ్చేటప్పుడు ఎండబెట్టి, శుభ్రపరిచి, బూజు, నల్లనిగింజలు, బెండ్లులేకుండా తీసుకురావాలని రైతులకు సూ చించారు. మార్క్ ఫెడ్ నిర్ణయించిన నాణ్యతప్రమాణాల లోపు ఉన్న మొక్కజొన్నలను మాత్రమే కొనుగోలు చేయబడుతుందని రైతులకు తెలియజేయడం జరిగింది. అదే విధంగానాణ్యత ప్రమాణాల పరీక్ష గురించి ఏఈఓ లకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈవోలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

వీఆర్‌ఏలను ముందస్తు అరెస్టు

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని కొంతమంది వీఆర్‌ఏలను ముందస్తు అరెస్టు చేసినట్లు నెల్లికుదురు ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపారు శుక్రవారం నలుగురు మండల విఆర్ఏలను ఏడుగురుని ముందస్తు అరెస్టు చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా ఎవరు చేయకూడదని వీఆర్‌ఏలు సమావేశాన్ని ముట్టడిస్తారని సమాచారం తెలవగా అలాంటిది ఏ సభలు సమావేశాలను అడ్డుకోకూడదని ఉద్దేశంతో ముందస్తు అరెస్టు చేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వ్యాకరణ కానిస్టేబుల్ యాకస్వామి పోలీసు సిబ్బంది ఉన్నారు.

మల్లికుదుర్లలో కంటి వెలుగు ప్రారంభం



నవతెలంగాణ-వేలేరు

వేలేరు మండలం మల్లికుదుర్లలో కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ గోదల రాజిరెడ్డి శుక్రవారం ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగు కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ గోవింద సురేష్, ఎంపిటిసి బాల్నే వెంకటేశ్వర్లు, ప్రోగ్రామ్ ఆఫీసర్ సురేష్, ఏఎన్ఎం లత, ఆశాలు పద్మ రజిత, కార్యదర్శి వెంకటేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.







బీఆర్ఎస్ కార్యాలయాన్ని లాంఛనంగా ప్రారంభించిన కేటీఆర్



నవతెలంగాణ-హనుమకొండ

హనుమకొండ బీఆర్ఎస్ పార్టీ కార్యలయాన్ని లాంఛనంగా ప్రారంభించి దాస్యం వినయ్ భాస్కర్ ని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్ష స్థానంలో కుర్చోబెట్టి శు భాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు

వర్గీకరణపై మాయావతి వైఖరి స్పష్టం చేయాలి

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్



నవతెలంగాణ-కాశిబుగ్గ

ఈనెల 7న హైదరాబాదులో జరుగుతున్న తెలంగాణ భరోసా సభకు హాజరవుతున్న బీఎస్పీ అధినేత్రి మాయావతి ఎస్సీ వర్గీకరణపై తన వైఖరి స్పష్టం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్ నరేష్‌మాదిగ అన్నారు.శుక్రవారం గ్రేటర్ వరంగల్ 18వ డివిజన్‌లోని అంబేద్కర్‌భవన్‌లో జన్ను మధుకర్ అధ్యక్షతన జరిగిన ఎమ్మార్పీఎస్ తూర్పు నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరైన నరేష్ మాట్లాడుతూ ఎస్సీలలో ఎవరి జనాభా ఎంత ఉందో వారికి అంత వాటా ఉండాలనేది కాన్షీరామ్ సిద్ధాంతం సిద్ధాంతమని. ఆసిద్ధాంతానికి బహుజన సమాజ్ పార్టీ కట్టుబడి ఉంటే మాయావతి తక్షణమే ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలపాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి బొర్ర బిక్షపతి, ఎంఎస్పి జాతీయ నాయకుడు వేల్పుల సూరన్న, వరంగల్ మండల కన్వీనర్ గంగారపు మల్లన్న ఎమ్మార్పీఎస్ నాయకులు ఇనుముల పూర్ణయ్య, కొమ్ము వినయ్, అభిలాష్, కోట్ల నీకోస్, సంపత్, అనిల్, దేవి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

పంపిణీ చేసిన భూములకు పట్టాలు ఇవ్వాలి

కేవీపీఎస్ మండల కార్యదర్శి మామిడి రమేష్



నవతెలంగాణ-శాయంపేట

దళితులకు పంపిణీ చేసిన ప్రభుత్వ భూములకు పట్టాలు అందించి ఆదుకోవాలని కేవీపీఎస్ మండల కార్యదర్శి మామిడి రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇదే విషయమై కెవిపిఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పరకాల ఆర్డిఓ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1983లో అప్పటి ప్రభుత్వం కడు నిరుపేదలైన దళితులను గుర్తించి, వారి జీవనోపాధికై కొప్పుల గ్రామంలోని చలివాగు ప్రాజెక్ట్ పారకం క్రింద ఉండబడిన సర్వేనెంబర్ 696, 699లలో 30 ఎకరాల భూమిని 80మంది నిరుపేదలకు పంచినారనీ, పట్టాలు మాత్రం ఇవ్వడం మరిచిపోయారన్నారు. ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెడుతున్న అనేక సంక్షేమ పథకాలకు ఇట్టి దళిత రైతుకూలీలకు అందడం లేదని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ నిరుపేద దళిత రైతులను ఆదుకొని వారికి పట్టాలు ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ మండల ఉపాధ్యక్షులు బొట్ల కుమార్, నాయకులు మామిడిరాజు, శ్రీనివాస్, బిక్షపతి, మొగిలి, రైతులు గుర్రం సుధాకర్, కుమ్మరి మూగయ్య, మామిడి జంపయ్య, మొగిలి, రాజయ్య, భద్రయ్య, వెంకటయ్య, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పోతన గోశాల ఆధ్వర్యంలో దూడలు పంపిణీ



నవతెలంగాణ-వేలేరు

మండలంలోని కమ్మరిపేట గ్రామంలో శ్రీ పోతన గోశాల ఆధ్వర్యంలో శుక్రవారం దూడలు పంపిణీ చేశారు. తెలంగాణగోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవఅధ్యక్షులు మహేష్ అగర్వాల్ చేతుల మీదుగా లేగ దూడలు పంపిణీ చేశారు. పంపిణీని ఉద్దేశించి కొమ్రం భీమ్ జిల్లా గోరక్ష సమితి అధ్యక్షురాలు, ఆఫీసు సూపరింటెండెంట్ దుర్గం రోజా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మహేష్‌అగర్వాల్ అనేక చోట్ల పశువులను కాపాడుటకు శ్రద్ధ చూపిస్తున్న విధానాన్ని బట్టి హర్షంవ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఏ సంపత్, సంపత్, రవి, రమేష్, సోమల, గోశాల అధ్యక్షుడు దేవేందర్ నాయక్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా బుద్ధ పూర్ణిమ వేడుకలు



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పత్తిపాక గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం బుద్ధ పూర్ణిమను పురస్కరించుకొని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కొంగరి విజయ్ పంచశీల జెండా ఆవిష్కరణ చేశారు. బుద్ధుడి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ ప్రపంచానికి శాంతి మార్గాన్ని చూపిన బుద్ధుడి మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని అన్నారు, బౌద్ధం మతం కాదని, మంచి జీవన విధానం అని అన్నారు.ప్రపంచ దేశాలు బౌద్ధ ఆచరణతో అభివద్ధి పథంలో ముందుకు దూసుకు వెళ్తున్నాయని అన్నారు. బుద్ధుడి ఆశయ మార్గాలను ప్రతి ఒక్కరు పాటించాలని, అదే బుద్ధుడికి మనం ఇచ్చే నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సుమన్, కళ్యాణ్,కుమార్, మనోహర్, తరుణ్, వికాస్, కన్నా, మిథున్, నాగులు తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ నియోజకవర్గ మహిళ కన్వీనర్‌గా మౌనిక



నవతెలంగాణ-కాశిబుగ్గ

బహుజన సమాజ్ పార్టీ పరకాల నియోజకవర్గ మహిళా కన్వీనర్‌గా గీసుకొండ మండలం గొర్రెకుంట శివారు కీర్తినగర్ కాలనీకి చెందిన పోతునూరి మౌనిక నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం మౌనికకు బీఎస్పీ పరకాల నియోజకవర్గం ఇంచార్జి ఎల్తూరి శ్రీనివాస్, హన్మకొండ జిల్లా మహిళా కన్వీనర్ సుజాత నియామక ఉత్తర్వులు అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీలో మహిళలకు ప్రా ధాన్యత ఉంటుందని మహిళల హక్కులకోసం పోరాడి ఏకైక పార్టీ తమదేనన్నారు. రాజ్యాంగ నిర్మా త డాక్టర్ బిఆర్.అంబేద్కర్ నాయశాఖ మంత్రిగా ఉన్న సమ యంలో మహి ళల హక్కుల కోసం తన మంత్రి పదవి కి రాజీనామా చేసి మహిళ లకు రిజర్వే షన్ ఖండించడంవల్లే నేడుఎంతో మంది ఉన్నత ఉద్యోగులుగా ప్రజా ప్ర తి నిధులుగా ఉన్నారన్నారు.

కంటి జబ్బులు నిర్లక్ష్యం చేయవద్దు

నవతెలంగాణ-చెన్నారావుపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎం తో ప్రతిష్టాత్మకంగా నిర్వహి స్తున్న కంటివెలుగు శిబిరాన్ని గ్రామస్తులు సద్వి నియోగం చేసుకోవాలని అక్కల్ చెడ సర్పంచ్ తూటి పావనిరమేష్ అన్నా రు. శుక్రవారం మండల పరిధిలో అక్క ల్‌చెడ గ్రామపంచాయతీలో కంటి వెలుగు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు నిం పేది చూపు ఒకటే అన్నారు. ఈ కార్య క్రమంలో అంగన్వాడి టీచర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కేటీఆర్ సభకు తరలిన నాయకులు



నవతెలంగాణ-కాజీపేట

రాష్ట్ర ఐటీశాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామా రావు హనుమకొండ జిల్లా పర్యటనలో భాగంగా కాజీ పేట ఫాతిమా నగర్ నందు గల సెయింట్ ఆన్స్ పాఠ శాల మైదానంలో నిర్వహించినసభకు కడిపికొండ నుండి మాజీ కార్పొరేటర్ బస్కే శ్రీలేఖ కష్ణ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు భారీసంఖ్యలో తరలి వెళ్లా రు. ఈ సం దర్భంగా వారు జెండాఊపి ఆటోలను ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కర్ర హరీష్, రజినీకాంత్, ఓంకార్,రాకేష్, జిడిరాజేష్, తేలు పున్నం చందర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డుకు భరోసాగా కొత్త పోలీస్ స్టేషన్

సమస్యల పరిష్కార దిశగా పురోగతి

భద్రతా వలయంలో పరిసరాల ప్రజలు



నవతెలంగాణ-వరంగల్

ఆసియా ఖండంలో అతి పెద్దదైన ఎనుమాముల మార్కెట్ సమీపంలో ఏర్పాటైన కొత్త పోలీస్ స్టేషన్ పరిధిలో కొన్ని ప్రాంతాల్లో శాంతిభద్రతలు బంగం వాటిల్లకుండా నూతన పోలీస్ స్టేషన్ ఏర్పడడం వల్ల పోలీస్ స్టేషన్ పరిధిలోనీ ప్రజలకు ఆశాజనక మే అనిపలువురు చర్చించుకుంటు న్నారు. గతంలో పోలిస్తే పోలీస్ స్టేషన్ ఏర్పాటు కావడం పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రాంతాల్లో శాంతి భద్రతలు అసాంఘిక కార్యకలాపాలు చోరీలుతదితర కార్యకలాపాలను నిలువరించే దిశగా ఏ నుమాముల పోలీస్ స్టేషన్ తనదైన శైలిలో ప్రత్యేకమైన కార్యచరణను తీసుకొని పటిష్టమైన చర్యలను చేపట్టడంతో చుట్టుప్రక్కల పరిసర ప్రాంతాల్లో చాలావరకు సత్వరన్యాయ పరిష్కారం జరుగుతుందనే ఆశాభావం పలువురు వ్యక్తం చేయడం విశేషం. గతంలో ఏనుమాముల మార్కెట్ యార్డుకు వివిధ రాష్ట్రాలలో నుండి ధాన్యం పత్తి, మిర్చి పసుపు తదితర వాణిజ్య పంటలు అమ్మకాలు కొనుగోలు విషయాల్లో రద్దీగా ఉన్న సందర్భాల్లో పలుసార్లు చోరీలు సమస్యలు తలెత్తిన సంఘటనలు ఉన్నప్పటికీ ఇలాంటి పరిస్థితుల్లో అప్పుడు పోలీస్ స్టేషన్ దరిదాపుల్లో లేకపోవడం కొంత ఆటంకంగానే ఉండేది. ప్రస్తుతం నూతన పోలీస్ స్టేషన్ ఏర్పడిన తర్వాత ఇలాంటి సంఘటనలకు తావివ్వ కుండా వెనివెం టనే కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవ డం మార్కెట్ యార్డుకు వచ్చేవారికి భద్రత దుష్ట ఎంతోకొంత ఆశాజనకం. గతంలో పరిసర ప్రాంతాలలో కొనసాగుతున్నాయని ఇలాంటి వార్తలు తరచుగా వినవచ్చినప్పటికీ ప్రస్తుతం అలాంటివి చాలా వరకు తగ్గుముఖం పట్టు తున్నాయని పలువురు అను కుంటున్నారు. ఏనుమా ముల పోలీస్‌స్టేషన్ పరిధిలో భూకబ్జాలు దందా ఎ క్కువనే ఉన్నప్పటికీ వాటిని నియంత్రించేక్రమంలో నూతన పోలీస్‌స్టేషన్ కొంతవరకు నివారించే దిశగా చర్యలు చేపట్టడం వలన భూ కబ్జాదాతులను కొం తవరకు నియంత్రించగలరని ఆశాభావం పలువురి లో లేకపోలేదు.

పోలీస్ స్టేషన్ ఉండడం ఆశాజనకం :

ఈర్ల కుమార్, ఎన్టీఆర్ నగర్



ఎ నుమామల పోలీ స్‌స్టేషన్ ఏర్పాటు కా వడం చుట్టుప్రక్కన ఉన్న ప్రజలకు కొంత ఆశాజనకం.నేరాలు పూర్తిగా పడతాయని ఆశిస్తున్నాం. గతంలో కంటే ఇప్పుడు సత్వర న్యాయ పరిష్కారానికి ఎక్కువ అవకాశం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నాం.

తరచుగా పెట్రోలింగ్ ఉండాలి :

యాదగిరి, బాలాజీ నగర్



మార్కెట్ యార్డ్ పరిసరాల్లో అనేక పరిశ్రమలు ఉన్నాయి వివిధ రాష్ట్రాల నుంచి వెళ్లి వచ్చి కూలీలు సంఖ్య ఎక్కువ వారి యొక్క భద్రత కూడా ముఖ్యమే కాబట్టి పెట్రోలింగ్ వ్యవస్థను ఎక్కువ చేసి నేరాలు జరగకుండా చట్టపరమైన విధానంతో చర్యలు చేపట్టాలి.

ప్రమాద రహిత విద్యుత్ సరఫరా అందించాలి

వడగండ్లు, ఈదురు గాలుల ప్రమాదాలపై అప్రమత్త చర్యలు చేపట్టాలి

విద్యుత్ భద్రతా వారోత్సవాలలో నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నవతెలంగాణ-నర్సంపేట

ప్రమాద రహిత విద్యుత్ సరఫరా అందించడానికి అప్రమత్తమైన చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం కాన్ఫరెన్స్ హాల్‌లో ఎన్‌పీడీసీఎల్ ఆధ్వర్యంలో విద్యుత్ భద్రతా వారోత్సవాలలో 'విద్యుత్ ప్రమాదాల నివారణ, విద్యుత్ భద్రతా ప్రమాణాలు'పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తదిపరి సీఎం కేసీఆర్ విద్యుత్ రంగంలో పెను మార్పులు చేపట్టి దిగ్విజయంగా 24గంటల విద్యుత్‌ను సరఫరా చేయడానికి కృషి చేశారన్నారు. విద్యుత్ సరఫరాలో మెరుగైన ఫలితాలను సాధించి దేశ చరిత్రలోనే తెలంగాణ రాష్ట్రం ఓ ప్రత్యేక మైలురాయిని సాధించిందని తెలిపారు. ఇందుకు విద్యుత్ శాఖలో ప్రతి ఇంజనీరు అధికారులు, ఉద్యోగులు సమర్థవంతంగా నిర్వర్తించడమే సాధ్యపడిందన్నారు. వర్షాకాలం, అకాలవర్షాలు, ఈదురు గాలులు సంభవించినప్పుడు ప్రధానంగా విద్యుత్‌శాఖ తీవ్రంగా నష్టపోతుందన్నారు. ట్రాన్స్‌ఫర్మార్‌లు కాలిపోవడం, స్థంభాలు విరిగి, తీగలు తెలగిపోవడం వంటి ప్రమాదాలు ఆందోళనను కలిగిస్తున్నాయన్నారు. మనుషులు, పలు జీవులు విద్యుత్ ప్రమాదాలతో అకాల మత్యువాతకు గురైతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అత్యంత ప్రమాదాకర పరిస్థితులు ఎదురైతన్నప్పుడు విద్యుత్ ఉద్యోగులు తమ విధులను నిర్వర్తించే క్రమంలో అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు.



ప్రమాదాలు చోటుచేసుకోకుండా ముందస్తూ జాగ్రత్తలు తీసుకొంటూ నివారణచర్యలు చేపట్టాలని సూచించారు. విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడినప్పుడు వినియోగదారులచే ఒత్తిడి రావడం సహజమని ఇలాంటి తరుణంలో ఉద్యోగులు సంయనం పాటించాలన్నారు. ప్రధానంగా వ్యవసాయానికి విద్యుత్ సరఫరా చేస్తున్న క్రమంలో రైతులు పంట పొలాల్లో మోటర్ వద్ద షాట్ సర్క్యూట్, తీగలు తెగిపోతూ వంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు, వినియోగదారులకు సకాలంలో విద్యుత్ సరఫరా సేవలు అందించడంలో పాటుపడాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఎన్‌పీడీసీఎల్ ఎస్‌ఈ మధుసుధన్‌రావు, డీఈ ఆనందం, సదానందం, ఏడీఈ, ఏఈ, సబ్ ఇంజనీర్లు, తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలి



నవతెలంగాణ-కేయూ క్యాంపస్

తెలంగాణ రాష్ట్రంలో 12 విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను అందర్నీ రెగ్యులరైజ్ చేయాలని కాకతీయ యూనివర్సిటీ ఇంజనీరింగ్ కో ఎడ్యుకేషన్ కళాశాల ముందు కేయూ సీటీఏలు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకతీయ యూనివర్సిటీ కాంట్రాక్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ శ్రీధర్ కుమార్‌లోధ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 12 విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న 1335 మంది కాంట్రాక్ట్ అధ్యాపకులను అందరిని రెగ్యులరైజ్ చేయాలని చెప్పి డిమాండ్ చేశారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2015వ సంవత్సరంలో యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్‌కు సంబంధించిన పూర్తి వివరాలను సర్కుల రూపంలో తీసుకోవటం అనేది జరిగింది కానీ ఈరోజు వరకు కూడా రెగ్యులరేషన్ కాకపోవటం బాధాకరమని ఆయనే ఆవేద వ్యక్తం చేశారు తక్షణమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి యూనివర్సిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులనులందర్నీ రెగ్యులరైజ్ చేయాలని చెప్పిడిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ కాంట్రాక్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆర్ది ప్రసాద్, డాక్టర్ మ ధుకర్‌రావు, లక్ష్మీ, ప్రసన్న, డాక్టర్ కల్పన, మంజుల, డాక్టర్ కొమురయ్య, డాక్టర్ అనిల్‌కుమార్, డాక్టర్ విజయ్‌రాజేష్, స్వప్న, వీణ, వందన, సౌజన్య, లక్ష్మణ్ నా యక్, దయాకర్, శివప్రసాద్ అమరేందర్, రాజన్ బాబు,డాక్టర్ రామచందర్ శ్రీలత శ్రీధర్ కుమార్ భాగ్యలక్ష్మి, రాజశ్రీ, ఫరైన్‌ఫాతిమా, శైలజయశ్వంతర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో ఉపాధిహామీ పనుల్లో జనజాతర





నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని హుస్సేన్ పల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న చెరువు పూడికతీత పనులలో కూలీలు అధికసంఖ్యలో పాల్గొని పనులు చేపడుతుండడంతో అక్కడి వాతావరణం జన జాతరను తలపించింది. స్థానిక సర్పంచ్ గుండెకారి రజిత శ్రీనివాస్ గ్రామస్తులకు వ్యవసాయ పనుల కోసం ప్రక్క మండలాలకు ప్రైవేటు వాహనాలలో వెళ్లి ప్రమాదాల బారిన పడవద్దని, గ్రామాలలో జరుగుతున్న ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలని అవగాహన కల్పించడంతో శుక్రవారం 76 మంది కూలీలు పాల్గొని పనులు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి సిబ్బంది, కూలీలు పాల్గొన్నారు.

'ఉపాధి'ని సద్వినియోగం చేసుకోవాలి : ఎంపీడీవో

పర్వతగిరి : ఉ పాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ చక్రాల సంతోష్ కుమార్ అన్నారు.మండలం లోని వడ్లకొండ గ్రామపంచాయతీలో జరిగే ఫారం పాండు ఉపాధి హామీ పనిని శుక్రవారం ఎంపీడీవో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పనికి హాజరైన కూలీల హాజరు తీసుకొని వారితో చెప్పారు. ఖచ్చితంగా ఆరుగంటల పాటు పనిచేయాలని సూచించారు.

వ్యక్తిగత పనులు, నీటి సంరక్షణ పనులు ఎక్కువ సంఖ్యలో చేపట్టవలసినదిగా తెలియజేశారు. ఎంపీడీవో వెంట పంచాయతీ కార్యదర్శి సునీల్, క్షేత్ర సహాయకురాలు రజిత ఉన్నారు.

నేటి టీఎస్ఆర్‌జేసీ సెట్‌కు అన్నిఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ-హసన్ పర్తి

వరంగల్ ఉమ్మడి జిల్లాలో శనివారం నిర్వహించనున్న తెలంగాణ గురుకుల విద్యాలయాల సంస్థ నిర్వహించే టీఎస్ ఆర్‌జేసీ సెట్-2023 ప్రవేశ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు జిల్లా కో-ఆర్డినేటర్, హసన్‌పర్తి తెలంగాణ బాలికల విద్యాలయం ప్రిన్సిపాల్ బాలరాజు గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 27 పరీక్షా కేంద్రాల్లో ప్రవేశం కోసం దరఖాస్తు చేసుకున్న 6449 మంది విద్యార్థులు పరీక్ష రాసేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. జిల్లా కోఆర్డినేటర్, అసిస్టెంట్ కమిషనర్ గవర్నమెంట్ ఎగ్జామ్స్ వారి పర్యవేక్షణలో పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్ మెంటు ఆఫీసర్లతో సమావేశం ఏర్పాటు చేసి పరీక్షకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తిచేయడం జరిగిందన్నారు. "పరీక్షా కేంద్రం నెంబరు :12124 గవర్నమెంట్ హై స్కూల్ హనుమకొండ".

ఈ పరీక్ష కేంద్రం అశోక థియేటర్ వెనుక ఉన్నది కనుక ఈ పరీక్ష కేంద్రానికి కేటాయించిన అభ్యర్థులు గమనించాలని ఆయన తెలిపారు. మొత్తం ఉమ్మడి వరంగల్ జిల్లాలో పరీక్ష కోసం దరఖాస్తు చేసుకున్నఅభ్యర్థులుసంబంధిత వెబ్‌సైట్‌ల ద్వారా తమహాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకొని తమకు కేటాయించిన పరీక్ష కేంద్రాలకు అరగంట ముందుగా చేరుకొని పరీక్షకు హాజరు కావాలని కోరారు. పరీక్ష హాల్‌లోకి ఎటువంటి మొబైల్‌ఫోన్, ఎలక్ట్రానిక్ డివైస్ వాటిని అనుమతించరన్నారు.

ముదిరాజ్‌ల ఐక్యతకు మెపా కృషి

నవతెలంగాణ-చెన్నారావుపేట

రానున్న కాలంలో ఇదే ప్రాంతం నుండి ముదిరాజులను బిసి-డి నుండి బీసీ-ఏ లోకి మార్చడం కోసం ప్రత్యేక ఉద్యమలు చేపడతామని మోపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ అన్నారు. మండల కేంద్రంలోని తెలంగాణ ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెసనల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యూనియన్ ఉగాది డైరీ, క్యాలెండర్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో మెపా కార్యక్రమాలు మొట్టమొదటిసారిగా చేపట్టిందని,అందుకు మండలంలోని ముదిరాజ్ సభ్యులందరికీ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అనంతరం జిల్లాఉపాధ్యక్షులు దొంతర బోయిన నాగేష్ ముదిరాజ్ మాట్లాడుతూ మండలంలో ముదిరాజ్ విద్యార్థుల ఐక్యత కోసం మెపా ఏళ్లవేళలా అందుబాటులో ఉంటుందని,ముదిరాజ్ యువత ఉద్యోగులు ఈ సంఘం చేస్తున్న కార్యక్రమాలు నచ్చి ముందుకు రావడం శుభపరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో కుమారస్వామి, మంద శంకర్, దొంతరబోయిన అశోక్, నాగమల్లు, నరేష్, నర్సయ్య, శివ శంకర్, రాజాలు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కారల్ మార్క్స్ 205 జయంతి



నవతెలంగాణ-మట్టెవాడ

కష్టజీవుల విముక్తి ప్రదాత, ప్రపంచ గతిని మార్చిన సిద్ధాంతకర్త, ప్రపంచ మానవాళికి దోపిడి విముక్తి సిద్ధాంతాన్ని అందించిన ప్రపంచ మేధావి, ప్రపంచ ప్రసిద్ధ తత్వవేత్త, మహనీయుడు కామ్రేడ్ కార్ల్‌మార్క్స్ అని సీపీఐ వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి అన్నారు. శుక్రవారం శివనగర్ తమ్మెర భవన్ సీపీఐ పార్టీ జిల్లా కార్యాలయంలో కారల్ మార్క్స్ 205 జయంతినీ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్మనీలోని ట్రెయర్‌లో జన్మించిన మార్క్స్ బాన్‌బెర్లిన్ విశ్వవిద్యాలయాలలో న్యాయశాస్త్రం , తత్వశాస్త్రాన్ని అభ్యసించారన్నారు. రాజకీయ ప్రచురణల కారణంగా, మార్క్స్ దేశరహితుడయ్యాడనీ దశాబ్దాలుగా లండన్‌లో తన భార్య పిల్లలతో ప్రవాసంలో ఉంటూ జర్మన్ ఆలోచనాపరుడు ఫ్రెడరిక్‌తో కలిసి తన ఆలోచనను అభివృద్ధి చేయడం కొనసాగించాడని ఎంగెల్స్, బ్రిటిష్ మ్యూజియం రీడింగ్ రూమ్‌లో పరిశోధన చేస్తూ తన రచనలను ప్రచురించారని సోషలిజం తీరుతెన్నులను తన రచన ద్వారా తెలియజేశారని పేర్కొన్నారు. మార్క్స్ మానవచరిత్రలో అత్యంత ప్రభావవంతమైన వ్యక్తులలో ఒకరిగా వర్ణించబడ్డారని ఆర్థికశాస్త్రంలో అతని పని శ్రమ మూలధనంతో దాని సంబంధంగురించి కొన్ని ప్రస్తుత సిద్ధాంతాలకు ఆధారం ప్రపంచ వ్యాప్తంగా అనేకమంది మేధావులు, కార్మికసంఘాలు, కళాకారులు, రాజకీయ పార్టీలు మార్క్స్ పనితో ప్రభావితమయ్యారని చాలామంది అతని ఆలోచనలను సవరించుకుంటూ స్వీకరించారన్నారు. మార్క్స్ సాధారణంగా ఆధునిక సాంఘికశాస్త్రం ప్రధానవాస్తుశిల్పులలో ఒకరిగా పేర్కొనబడతారు ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ల్యాదల్ల శరత్, డీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు సంఘీఎలేందర్, రాజేందర్, మహేష్, అక్రమ్, సాంసన్, రాములు, మహేష్, తదితరులు పాలుగోన్నారు.

కరాటే శిక్షణ కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-వరంగల్

బల్దియా పరిధి 23వ డివిజన్ కొత్తవాడలోని మహిళా కమ్యూనిటీ హాల్ అవరణం లో ఉచిత కరాటే శిక్షణకేంద్రాన్ని 23వ డివిజన్ మాజీ కార్పొరేటర్ యెలుగం లీలావతి సత్యనారాయణ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి సమాజంలో స్వీయ రక్షణ అవసరమని యువతీ యువకుల కోసం ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. ప్రతీఒక్కరు కరాటే శిక్షణ శిబిరాన్ని వినియోగం చేసుకోవాలని కోరారు. తల్లిదండ్రులు వేసవిసెలవుల్లో పిల్లలకు కరాటే శిక్షణ ఇప్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువజన నాయకులు భాషకర్ల హరిక్రిష్ణ, డివిజన్ ఉపాధ్యక్షులు లక్కర్స్ మొగిలి, అడుప రాజేష్, ఎండీ.రహీం, రాము, ఎస్‌డీ.అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-పర్వతగిరి

రైతులు తాము పండించిన మొక్కజొన్న పంటలకు గిట్టుబాటు ధర కల్పించడం కోసం రాష్ట్ర ప్రభుత్వంకొనుగోలుకేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిం దని వాటిని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ కమల, జెడ్పీటీసీ సింగులాల్‌లు అన్నారు. మండల కేంద్రంలో పీఏసీఎస్ ఆ ధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ యార్డులో మొక్క జొన్నల కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మోటపోతుల మనోజ్ కుమార్, జెడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్, రైతుబంధు మండల కో-ఆర్డినేటర్ చిన్నపాక శ్రీనివాస్,మండల పార్టీ అధ్యక్షుడు రంగు కుమార్, ఏఎంసి డైరెక్టర్ రతన్‌రావు, సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వరరావు, ఎంపీటీసీలు మాడుగుల రాజు, డీసీవో వరంగల్, ఎంపిడిఓ చక్రాల సంతోష్ కుమార్, ఏపిఎం టి. కృష్ణమూర్తి, సొసైటీ వైస్‌చైర్మన్ సందెల నవీన్, డైరెక్టర్లు, నాయకులు, రైతులు, గ్రామస్తులు, సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి సర్పంచ్ ఆర్థిక సహాయం

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలో అర్షం రాములు ఇటీవల రోడ్డు ప్రమాదం లో గాయపడగా శుక్రవారం సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్ రావు పరామర్శిం చి అనంతరం ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మాడుగుల రాజు, బోట్ల మహేంద్ర, ఉపసర్పంచ్ రంగు జనార్ధన్, బీ ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు రంగు కుమార్, అర్షం బాబు తదితరులు ఉన్నారు.

పద్మశాలి కమ్యూనిటీ హాల్‌లో బోరు ఏర్పాటు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని చింతనెక్కొండలో శుక్రవారం పద్మశాలి కులస్తుల కమ్యూని టీ హాల్ నిర్మాణంలో భాగంగా శుక్రవారం సర్పంచ్ గటిక సుష్మ బోరు ఏర్పాటు కు ప్రారంభించారు.పద్మశాలి కులస్తులకు, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లలో మంచి నీటి కోసం ప్రత్యామ్నాయంగా బోరు వేయించడం జరుగుతుందని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దర్నోజు దేవేందర్,ఎంపిటిసి ముద్రబోయిన సుభాషిణి, మాజీ ఎంపీటీసీ కుడికాల శ్రీధర్, పద్మశాలి కులస్తులు పాల్గొన్నారు.

కర్ణాటక ఎన్నికల ప్రచారంలో కూరాకుల భారతి



నవతెలంగాణ-పర్వతగిరి

కర్ణాటక రాష్ట్రంలో మస్కి నియోజకవర్గంలో శుక్రవారం ములుగు ఎమ్మెల్యే సీతక్క తో పాటు ఎస్సీసెల్ రాష్ట్ర అధ్యక్షురాలు, రిటైర్డ్ అసిస్టెంట్ లేబర్ కమిషనర్ కూరాకుల భారతి, నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు తొర్రి పద్మ పాల్గొని అక్కడి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్‌పార్టీ ప్రచారం జోరుగా సాగుతున్నట్లు తెలిపారు. అనంతరం వర్ధన్నపేట నియోజక వర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు తొర్రి పద్మ మాట్లాడుతూ దేశంలోనే కాకుండా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని చెప్పారు.

శ్రీసాయి కాలేజీలో కంటి వెలుగు



నవతెలంగాణ-హసన్‌పర్తి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవవిడత కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా రామారం శ్రీసాయి జూని యర్ కళాశాల కొనసాగు తుంది. ఈ సందర్భంగా కంటి వెలుగు పరీక్ష కేంద్రాన్ని వినియోగదారుల సమాచార కేంద్రం హసన్‌పర్తి చైర్మన్ అనుమాండ్ల విద్యాసాగర్ సందరాయించారు.కంటి పరీక్ష కోసం ఏర్పాటు చేసిన సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ క్యాంపులో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనూష మాట్లాడుతూ కంటి వెలుగు రెండో విడత కార్యక్రమం జనవరి 16న ప్రారంభమైందని మే 28 వరకు కొనసాగుతుందని తెలిపారు. పేద వర్గాలకు కంటి వెలుగు పథకం చాలా ఉపయోగపడుతుందన్నారు. ఇక్కడికి వచ్చిన వాళ్లలో మధ్య వయస్కులు, వద్దులు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలియజేశారు. పరీక్షలు నిర్వహించి అవసరాన్నిబట్టి కంటిఅద్దాలను వెంటనే అందజేయడం జరుగుతుందన్నారు. క్యాంపు నిర్వహించడానికి సదుపాయాలు కల్పించిన జీడబ్ల్యూఎంసీ 55 డివిజన్ కార్పొరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లుకి నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు. ప్రజలు మే 28 వరకు వారికి అందుబాటులో ఉన్న కంటి వెలుగు పరీక్ష కేంద్రాలలో పరీక్ష చేయించుకుని ప్రభుత్వం కల్పించిన సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో వినియోగదారుల సమాచార కేంద్రం జాయింట్ సెక్రెటరీ తోట రమేష్, ల్యాబ్ టెక్నీషియన్ రాజ్ కుమార్, ఆప్తాలమిక్ వైష్ణవి, ప్రశాంతి, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.







కేటీఆర్‌ను కలిసిన టీజీవోస్



నవతెలంగాణ-సుబేదారి

శుక్రవారం సాయంత్రం హనుమకొండ జిల్లా కు విచ్చేసిన పుర పాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావుని ఉమ్మడి వరంగల్ జిల్లా టీజీఓ కోఆర్డినేటర్ ఎన్నమనేని జగన్ మోహన్ రావు నేతృత్వంలో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందించారు. మంత్రిని కలిసిన వారిలో తెలంగాణ గెజిటెడ్ అధికారులు, హనుమకొండ జిల్లా కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి కోలా రాజేష్ కుమార్ గౌడ్, హనుమకొండ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పెరుమాండ్ల రాజేష్ కుమార్ తదితరులు ఉన్నారు.

వీఆర్ఏల ముందస్తు అరెస్టు

పెద్దవంగర : రాష్ట్ర మున్సిపల్, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి తారకరామారావు హన్మకొండ పర్యటన నేపథ్యంలో వీఆర్ఏలను శుక్రవారం పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వీఆర్ఏసంఘం మండల ప్రధానకార్యదర్శి రమణబోయిన రవి మాట్లాడుతూ..తమను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి, పోలీస్‌స్టేషన్‌కు తరలించడం అప్రజాస్వామికం అన్నారు. వీఆర్ఏలు గ్రామాల్లో ప్రభుత్వ కార్యాలయాల్లో వెట్టిచాకిరి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అయినగాని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం బాధాకరమన్నారు. అలాంటిది ముందస్తు అరెస్టు చేయడమేంటని ప్రశ్నించారు. వీఆర్ఏల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలన్నారు. అరెస్ట్ అయిన వారిలో వీఆర్ఏల మండల ఉపాధ్యక్షుడు నాగరాజు, నాయకులు జలగం సతీష్, ముద్దరబోయిన అంజయ్య, తొగరు సతీష్, యాకయ్య తదితరులు ఉన్నారు.

త్రీ 'ఐ' నినాదంతో ప్రథమశ్రేణి దేశంగా భారత్ ఎదుగుదల : మంత్రి కేటీఆర్











నవతెలంగాణ-హసన్‌పర్తి

త్రీ 'ఐ'నినాదంతో ప్రపంచంలో అభివద్ధి చెందిన ప్రథమ శ్రేణి దేశాల జాబితాలో భారత్ ఆవిర్భవిస్తుందని రాష్ట్ర ఐటీ పరిశ్రమల పురపాలక శాఖ మంత్రి కెటిఆర్ అన్నారు. శుక్రవారం హసన్ పర్తిలోని కాకతీయ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్‌సైన్స్‌లో రూ.1.26 కోట్ల వ్యయంతో ఏఐసీటీఈ ఐడియా ల్యాబ్ కేంద్రాన్ని రాష్ట్ర ఐటి పరిశ్రమల, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ లక్ష్మీకాంతరావు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, రాష్ట్రమహిళా గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ శాసనసభ సభ్యులతో కలిసి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో వినూత్న ఆవిష్కరణల గురించి మంత్రి కేటిఆర్ చర్చించారు. అనంతరం అక్కడ నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం లభించి 75 సంవత్సరాలు పూర్తయిన నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ అభివద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై దేశంలో అన్ని రాజకీయ పార్టీలతో నిర్వహించిన సమావేశంలో తనకు పాల్గొనే అవకాశం వచ్చిందని, పెద్దపెద్ద నాయకులు ముఖ్యమంత్రులు తర్వాత తనకు ఇచ్చిన సమయంలో త్రి 'ఐ' నినాదంతో దేశం ఫస్ట్ వరల్డ్ దేశం అవుతుందని , ఇన్నోవేషన్, ఇన్ఫ్రాస్ట్రక్చర్, ఇంక్లూజివ్ గ్రోత్ లక్ష్యంగా పని చేయాల్సిన అవసరం ఉందని తెలియజేసానని మంత్రి తెలిపారు. 1997 సంవత్సరంలో తాను ఉన్నత విద్యల కోసం అమెరికా వెళ్లడం జరిగిందని, అక్కడి ప్రజల ఆలోచన విధానం, మౌలిక వసతులు దేశ అభివద్ధికి అనుసరిస్తున్న పద్ధతులు అద్భుతంగా ఉన్నాయని మంత్రి తెలిపారు. దేశంలో ఉన్న మౌలిక వసతులతో, ఇన్ ఫ్రాస్ట్రక్చర్ కల్పించడం వల్ల అభివృద్ధి సాధ్యమవుతుందని, తాగునీరు సాగునీరు రోడ్లు గ్రామీణ ప్రాంతాలలో వసతులు పట్టణ ప్రాంతాలలో వసతులు కోట్లు రైల్వే విద్యుత్ సౌకర్యం వంటి పలు రకాల ఇన్ఫ్రాస్ట్రక్చర్ దేశంలో సష్టించాల్సిన అవసరం ఉందని అన్నారు.

దేశంలో అత్యుత్తమమైన ఇన్ఫ్రాస్ట్రక్చర్ వేగంగా ఏర్పాటు చేసేందుకు అవసరమైన మేర పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టాలని దీనికి అవసరమైతే అప్పులు చేయడంలో తప్పు లేదని మంత్రి తెలిపారు. మన తల్లిదండ్రులు ఉద్యోగంలో చేరిన తర్వాత డబ్బు జమ చేసి రిటైర్మెంట్ వయసులో ఇల్లు కొనుక్కోవాలని లక్ష్యంతో ఉండేవారని, ప్రస్తుత జనరేషన్ ఉద్యోగంలో చేరిన వెంటనే తమ వద్ద ఉన్న నైపుణ్యాల పై నమ్మకంతో ఈఎంఐ పద్ధతిలో ఇండ్లు,కార్లు కొనుగోలు చేస్తున్నారని మంత్రి తెలిపారు. సమాజంలో వచ్చిన మార్పులకు అనుగుణంగా ప్రభుత్వాలలో మార్పు ఆశించినస్థాయిలో రాలేదని, మన దేశ ఆర్థిక విధానాలు మరింత మెరుగు పరచుకోవాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొ న్నారు. సాంకేతికత వినియోగిస్తూ చేసేది మాత్రమే ఇన్నోవేషన్ కాదని, మననిత్య జీవితంలో ఉన్న సమస్యల పరిష్కారానికి ఇన్నోవేషన్ ఉపయోగించాలని, ప్రతి రంగంలో ఇన్నోవేషన్ అవసరం అవుతుందని మంత్రి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారానికి ఆలోచించి నూతన పంచాయతీ రాజ్ చట్టం నూతన మున్సిపల్ చట్టం, టీఎస్ బీపాస్ , టీఎస్ ఐపాస్ వంటి పాలసీలను రూపొందించిందని , 20 రోజులలో భవన నిర్మాణ అనుమతులు, 15 రోజులలో పరిశ్రమల ఏర్పాటుకు అనుమతులు, 85శాతం మేర మొక్కల సంరక్షణ వంటివి రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఇన్నోవేషన్ పాలసీల కారణంగా వచ్చాయని మంత్రి తెలిపారు.

దేశంలో ఒక నగరం, ప్రాంతం బాగుపడితే సరిపోదని, అభివద్ధి ఫలితాలు ప్రతి ఒక్కరికి లభించాలని, దీనినే ఇంక్లూజివ్ గ్రోత్ అంటామని మంత్రి తెలిపారు. హైదరాబాద్ తో పాటు ద్వితీయ శ్రేణి వరంగల్, కరీంనగర్ వంటి నగరాలకు సైతం ఐటీ విస్తరణ కు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలిపారు. కరోనా అనంతరం ఇంటి వద్ద నుంచి అనేక కంపెనీలు తమ కార్యకలాపాలను నడిపాయని, తమిళనాడు కు చెందిన జోహో అనే సంస్థ కార్యాలయం లేకుండా గ్రామీణ ప్రాంతాల నుంచి నైపుణ్యం కల్గిన యువకులను నియమించుకొని సేవలు అందిస్తున్నారన్నారు. త్రీఐ నినాదం ప్రభుత్వంతో పాటు ప్రజలు భాగస్వామ్యం కావాలని, విద్యార్థులు పాసైన తరువాత ఔత్సాహిక వేత్తలుగా ఎదిగేందుకు రిస్క్ తీసుకోవాలని మంత్రి కోరారు. ప్రపంచంలో మేటి కంపెనీలకు భారతీయులు సత్యనాథెల్లా, సుందర్‌పిచ్చై, లీనానాయర్, శాంతనానారాయణ్, లక్ష్మీ నారాయణ్ వంటి అనేకమంది సీఈఓగా ఉన్నారని, వీళ్ళంతా మన భారతదేశంలో చదువుకోని ఇతరులు స్థాపించిన ప్రఖ్యాతి గాంచిన సంస్థలో అగ్రస్థానానికి ఎదిగారని, మన భారత దేశం నుంచి ప్రపంచ వ్యాప్తంగా ఖ్యాతి పొందిన సంస్థ మాత్రం లేదనేది కఠిన వాస్తవమని మంత్రి అన్నారు. మన చుట్టుపక్కల మనం వాడే వస్తువులలో అత్యధికం ఇతర దేశాల కంపెనీలకు చెందినవి మాత్రమేనని అన్నారు. జపాన్ దేశంలో 15శాతం మాత్రమే భూ భాగం నివాసయోగ్యంగా ఉంటుందని, వనరులు లేకపోయినా, ప్రకతి వైపరిత్యాలు నిరంతరం సంభవించినా, న్యూ క్లియర్ దాడులు జరిగినప్పటికీ అక్కడ ప్రజలు మానవ మేధస్సు పెట్టుబడిగా ప్రపంచంలోనే 3వ అతి పెద్ద ఆర్థిక శక్తిగా ఎదిగారని అన్నారు. 1987 నాటికి భారత దేశం, చైనా ఆర్థికంగా ఒకే స్థాయిలో ఉన్నాయని, చైనా దేశంలో అభివద్ధే లక్ష్యంగా ప్రభుత్వం ప్రజలు చిత్తశుద్ధితో పని చేయడం వల్ల నేడు చైనా జీడీపీ 18 ట్రిలియన్ డాలర్లు ఆర్థిక శక్తిగా అంటే మనకంటే 6 రెట్లు పెద్ద శక్తిగా ఎదిగిందని మంత్రి తెలిపారు.

చైనా ప్రపంచంలో ఉన్న అగ్రగామి దేశాలైన అమెరికా, రష్యా, జర్మనీ, జపాన్ దేశాలతో పోటీపడ్డాయని, భారతదేశం పాకిస్తాన్, శ్రీలంక, ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్ తో పోల్చుకుంటూ, పక్కన వాడి ఏం తింటున్నాడు, ఏం కులం, ఏం మతం, ఏం ధరించాడు అని ఆలోచిస్తూ వెనుకపడ్డామని మంత్రి పేర్కొన్నారు. చైనా, జపాన్ దేశాల స్ఫూర్తితో కనీసం భవిష్యత్తు తరాలు విద్వేషాలు వదిలిపెట్టి, అనవసర అంశాల పై కాకుండా దేశ అభివద్ధి కోసం మహాకవి శ్రీశ్రీ చేసినట్లు నేను సైతం (ప్రపంచం) దేశ అభివద్ధికి కషి చేయాలనే భావన అందరికి రావాలని మంత్రి కోరారు. యువత జాబ్ సీకర్‌గా కాకుండా జాబ్ క్రియేటర్ గా తయారు కావాలని, ఔత్సాహిక వేత్తలుగా ప్రారంభంలో అత్యంత కఠిన పరిస్థితులు ఎదురైనప్పటికి చాలా నేర్చుకునే అవకాశంలభిస్తుందన్నారు.

యువతకు అవకాశాలు కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం టీ హబ్, టీ వర్క్స్, రిచ్, వీ హబ్, టిఎస్ఐఎస్సి లను ఏర్పాటు చేసిందని తెలిపారు. పర్యటనలో భాగంగా హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ మార్కెట్ లో రూ.1.6 లక్షల విలువ గల రోటోవేటర్ ను రూ.70 వేలతో మహేందర్ అనే వ్యక్తి తయారు చేశారని పరిచయం చేశారు. అదేవిధంగా సిరిసిల్ల జిల్లాలో వైష్ణవి అనే చిన్నారి 9వ తరగతి చదువుతుందని, తండ్రి ఆరోగ్యం బాగా లేదని, ఆమె సిలిండర్ ను రెండవ ఫ్లోర్ కు తీసుకెళ్ళెందుకు ఒక లివర్ తయారు చేసిందన్నారు. ఈ విధంగా మన చుట్టుపక్కల ఉన్న సమస్యల పరిష్కారం దిశగా ఆలోచనలు సాగాలని మంత్రి సూచించారు. నేససరి ఈజ్‌దమదర్ ఆఫ్ ఇన్నోవేషన్ అనే అంశం గుర్తుంచుకోవాలన్నారు. ఊబర్‌యాప్ రూపకర్త పారిస్ నగరంలో రాత్రి సమయంలో ట్యాక్సీ దొరకుండా ఇబ్బంది పడ్డారని, అలా అతనికి ఆలోచన వచ్చి యాప్ కనిపెట్టడం జరిగిందని, మన చుట్టూ ఉండే నిజమైన సమస్యల పరిష్కారానికి మన చదువు, ఆవిష్కరణలు ఉపయోగపడాలని మంత్రి సూచించారు.

విద్యార్థులు నూతన ఆవిష్కరణలు ఓరిజనల్‌గా ఉండాలని, వైఫల్యాలను సెలబ్రెట్ చేసుకోవాలని, వైఫల్యం చెందిన తరువాత వదలకుండా కషి చేసి విజయం సాధించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ లక్ష్యాన్ని విడిచిపెట్టవద్దని, సీఎం కేసీఆర్ కు అనేక అవరోధాలు, అవమానాలు, ఆటంకాలు ఏర్పడ్డాయని, వాటిని ఎదుర్కొంటూ నిలబడటం వల్ల తెలంగాణ సాధ్యమయిందని, ఆ స్ఫూర్తి విద్యార్థులందరిలో ఉండాలని మంత్రి పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు సత్యవతి రాథోడ్ ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎంపీలు కెప్టెన్ లక్ష్మీకాంతరావు, పసనూరి దయాకర్ , వరంగల్ మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీలు సురభి వాణి దేవి కడియం శ్రీహరి పాడి కౌశిక్ రెడ్డి, బసవరాజ్ సారయ్య , ప్రణాళిక బోర్డ్ వైస్ చైర్మన్ బోయిన్పల్లి వినోద్ కుమార్ ఎమ్మెల్యేలు సతీష్ కుమార్ దాస్యం వినయ భాస్కర్ చల్ల ధర్మ రెడ్డి ఆరూరి రమేష్ శంకర్ నాయక్, హనుమకొండ, వరంగల్ జిల్లా కలెక్టర్లు సిక్త పట్నాయక్ ప్రావీణ్య, కిట్స్ ప్రిన్సిపాల్ అశోక్ రెడ్డి, సంబంధిత అధికారులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చెరువు స్థలంలో బీఆర్ఎస్ కార్యాలయానికి శంకుస్థాపన

భూమి పూజలో పాల్గొన్న మంత్రి కేటీఆర్



నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్‌తూర్పు నియోజకవర్గంలో భారత రాష్ట్ర సమితి పార్టీ నూతన కార్యాలయానికి ఐటీ, మున్సిపల్‌శాఖ మంత్రి కేటీర్ శుక్రవారం భూమి పూజను చేశారు. ఖిలా వరంగల్ మండలం ఉర్సు శివారులోని నాయుడుపెట్రోల్ పంపు దగ్గర ఉన్న పుల్లయ్య కుంట చెరువుకు సంబంధించిన భూమిలో తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భూమి పూజల పాల్గొనడానికి విచ్చేసిన మంత్రి కేటీఆర్‌కు బోనాలు, బతుకమ్మలతో కోలాటాలు ఆడుతూ మహిళ లు ఘన స్వాగతం పలికారు. మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు సత్యవతి రాథోడ్ తోకలిసి శంకుస్థాపనకు విచ్చేసిన ఆయన కొబ్బరికాయ కొట్టి పార్టీ కార్యాలయానికి శంకుస్థాపన చేశారు. ఆయనతోపాటు ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎంపీ పసునూరి దయాకర్, ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యేలు ఆరూరి రమేష్, చల్లా ధర్మారెడ్డి, మేయర్ గుండు సుధారాణి కార్పొరేటర్లు అధికారులు పాల్గొన్నారు.

పుల్లయ్య కుంట పూడ్చివేతపై విమర్శలు

చెరువులను ప్రభుత్వ స్థలాలను రక్షించి భావితరాలకు అందించాల్సిన ప్రజా ప్రతినిధులే నిబంధనలను బేకాతరు చేస్తూ ఆక్రమణలు చేసి కట్టడాలు నిర్మించడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎఫ్ టి ఎల్ నిబంధనలను తుంగలో తొక్కుతూ 141 సర్వే నెంబర్‌లోని పుల్లయ్య కుంట చెరువును తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ స్వయంగా దగ్గరుండి పూడ్చడంపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఒక్క రాత్రిలో జక్కలొద్దీ గుట్ట నుండి జెసిబి లతో టిప్పర్లతో మొరాన్ని తరలించి చెరువును దగ్గరుండి పూర్తి చేస్తున్న అధికారులు కానీ జిల్లా కలెక్టర్ కానీ అభ్యంతరాలు చెప్పకుండా చోద్యం చూడడంపై ప్రశ్నిస్తున్నారు. ఇదే సామాన్యులు చేస్తే అధికారులు ఇలాగే ఊరుకుంటారా అని చర్చించుకుంటున్నారు.

రాజ్యాంగ హక్కులను నీరుగారిస్తే సహించేదిలేదు



నవతెలంగాణ-నెల్లికుదురు

వివోఏలకు సమాన పనికి సమాన వేతనం రాజ్యాంగపరంగా రావాల్సిన కనీస వేతనచట్టం ప్రకారం రూ.26వేలవేతనాన్ని అందించాలని సీఐటీయూ మండల కార్యదర్శి ఈసంపల్లి సైదులు, మైనార్టీ విభాగ మండల కన్వీనర్ యాకూబ్ పాషా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మండల కేంద్రంలోని వివో ఎలా సమ్మె శుక్రవారం రోజుకి 19వ రోజు చేరిన సందర్భంగా సంఘీభావం తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం కనీసం చట్టం సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు ప్రభుత్వాలు అమలు పరచకపోవడం విచారకరమని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్పందించి వివోఏల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు కేవలం 3900 వేతనం కల్పించి లతో వెట్టిచాకిరి చేస్తున్నారని, ప్రభుత్వంపై మండిపడ్డారు. అర్హులైన వివోఏలను సీసీలుగా గుర్తించే విధంగా ప్రభుత్వాలు ఒక చట్టం తీసుకువచ్చి తక్షణమే అమలు పరచాలని జీవో విడుదల చేయాలన్నారు. లేనియెడల రాష్ట్రస్థాయిలో పెద్ద మొత్తంలో ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పెరుమాండ్ల తిలక్‌బాబు, వివోఏల మండల అధ్యక్షులు గుగులోతు హనుమంతునాయక్ కోశాధికారి గడ్డాల అశోక్ సమ్మే ఇన్చార్జి నిమ్మ కంటి ఇందిరా భూక్యా బాలాజీ, భానోత్ రమేష్ నాయక్, గుగులోత్ లింగ నాయక్, గుగులోతు సరిత, ఉమారాణి, విజయలక్ష్మి ,ఆదిలక్ష్మి, నష్యాబేగం, గడ్డాల రాము, బీరు యాకయ్య, ఉపేందర్ ,ఆదిలక్ష్మి, స్వాతి ,శ్వేత, ఆవుల లక్ష్మి, రాధిక, మంజుల బండి, హైమావతి, నరేష్,హెచ్.సరిత, కళావతి, సుమతి, ముప్పు ఉమా పాల్గొన్నారు.

జీపీ సిబ్బంది సమస్యలు తక్షణమే పరిష్కరించాలి





నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్

గ్రామపంచాయతీలో పారిశుద్ధ్యపనులు గ్రామ అభివృద్ధిలో తమవంతు పాత్ర వహిస్తున్న జీపి సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలు తక్షణమే పరిష్కరిం చాలని గ్రామపంచాయతీ కారోబార్స్, పంచాయతీ కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గంగారబోయిన సంతోష్‌డిమాండ్ చేశారు జీపి సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎంపీడీవో కార్యాలయం ఎదుట శుక్రవారం రాష్ట్రవ్యాప్త సమ్మెలో భాగంగా నిరవధిక సమ్మె చేపట్టారు ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ గ్రామపంచాయతీలో విధులు నిర్వహిస్తున్న కారోబార్లను బిల్ కలెక్టర్లుగా గుర్తించాలని, ఎవరిపని వారికేకేటాయించాలని 52 జీవో ప్రకారం తమ న్యాయమైన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్య తీసుకోవాలని కోరారు. వాటర్ మెన్‌లను, ట్రాక్టర్ డ్రైవర్‌గా, మల్టీపర్పస్ వర్కర్లుగా ఉపయోగించడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని సకాలంలో వేతనాలనుఅందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కారోబార్‌లు, జీపి సిబ్బంది మధు, రాజు, మహేందర్ , గుంషావళి, యాకన్న, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

పెద్దవంగర : గ్రామ పంచాయతీ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించాలని టీజీకేఎస్‌యూ మండల అధ్యక్షుడు అశోక్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట జీపీ కార్మికులు నిరవధిక సమ్మె చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికులకు నామమాత్రంగా జీతాలు పెంచి, చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. పంచాయతీ కార్మికుల వివిధ కేటగిరిలను రద్దుచేసి, మల్టీపర్పస్‌వర్కర్ విధానాన్ని తీసుకొచ్చిందన్నారు. కారోబార్, బిల్ కలెక్టర్ల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా జీవో51 తీసుకుని రావడం వల్ల కారోబార్‌తో మల్టీపర్పస్‌వర్కర్ విధానంలో భాగంగా ప్రజా ప్రతినిధుల ఇండ్లలో వ్యక్తిగత పనులు కూడా చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే జీవో 51 రద్దు చేసి, జీపీకార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు సుమన్, కార్యదర్శి దేవా, కోశాధికారి కళ్యాణ్, రమేష్, దేవేందర్, కుమారస్వామి, చిలుక పవన్, ప్రమీల, వెంకటమ్మ, యాకయ్య, ఎల్లమ్మ, రాజు, మైసయ్య, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

మరిపెడ : కారోబార్ల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఆ సంఘం మండల అధ్యక్షులు ఎస్ కె జానీమియా ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. శుక్రవారం మరిపెడ మండలం ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో గ్రామ పంచాయతీ సిబ్బంది చేపట్టిన నిరవధిక సమ్మెను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సిబ్బంది స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈనెల ఐదు నుండి నిరవధిక దీక్ష చేపట్టాలని రాష్ట్రకమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఈ దీక్షను ప్రారంభిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం జానీమియా సంఘం నేతలతో కలిసి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తర్వాత 51వ జీవో తీసుకువచ్చిందన్నారు. ఆ జీవో ద్వారా మల్టీపర్పస్ వర్కర్స్ సిబ్బందితో కలిసి కారోబార్లు కూడా పనిచేయాలని పెట్టిన నిబంధనాలనుఉపసంహరించుకోవాలని ప్రభుత్వానికి గతంలో కోరినట్లు వారు తెలిపారు. తొమ్మిదేళ్లయిన ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలే దన్నారు. సీనియర్ గ్రామపంచాయతీ సిబ్బంది కారోబార్లను గుర్తించి వారికి అసిస్టెంట్ కార్యదర్శిగా పోస్టింగ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

అంతేగాక సిబ్బందికి 15,500 రూపాయల వేతన ఇవ్వాలని కారోబర్లకు 21,500 కనీస వేతనంకింద చెల్లించాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతీ కారోబార్లసిబ్బందియూనియన్ మండల కార్యదర్శి అలవాల యాదగిరి, మండల ఉపాధ్యక్షులు గుగులోతు నరేష్, కోశాధికారి గంగుల మహేష్, నాయకులు ఎ వేణుగోపాల చారి, ఆర్ వెంకన్న, జి నగేష్, ఎం యాకయ్య, ఏ.నర్సయ్య హుస్సేన్, తదితరులు ఉన్నారు.

చైతన్యానికి ప్రతిగా ఓరుగల్లు : కేటీఆర్



అభివృద్ధి సంక్షేమ పథకాలలో రాష్ట్రం ముందంజ

చిల్లర రాజకీయాలు చేస్తున్న బీజేపీ ప్రభుత్వం

సభ ప్రారంభానికి ముందే వెనుదిరిగిన ప్రజలు

నవతెలంగాణ-కాజీపేట

చారిత్రాత్మక ఓరుగల్లు నగరం చైతన్యానికి ప్రతిగా నిలుస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో అభివద్ధి సంక్షేమ పథకాల అమలులో రాష్ట్ర ముందంజలో ఉందని, హైదరాబాద్ తర్వాత వరంగల్ నగరాన్ని అన్ని విధాల అభివద్ధి చేయడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుందని, మతాల పేరుతో ప్రజల మధ్య బిజెపి ప్రభుత్వం చిచ్చులు రేపుతుందని రాష్ట్ర ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. హనుమకొండ జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం కాజీపేట సెయింట్ ఆన్స్ పాఠశాల మైదానం నందు ఏర్పాటుచేసిన బహిరంగసభలో కేటీఆర్ మాట్లాడుతూ ప్రభుత్వ చీఫ్ దాస్యం వినయ భాస్కర్ మాస్ లీడర్ అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధిసంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయని తెలిపారు. హనుమకొండ ఉద్యమాలకు పురిటి గడ్డాన్ని, ఉద్యమకారుడు మేధావులు, యువకులు ఉంటారన్నారు. 37వేల మెజారిటీతో గెలిచిన వినయభాస్కర్‌ను రానున్న ఎన్నికల్లో 70వేల మెజార్టీతో గెలిపించాలన్నారు. వరంగల్ నగరంలో మంచినీరు అందించడానికి మిషన్ భగీరథ పేరుతో రూ.645 కోట్లు, హెల్త్ సిటీ ఏర్పాటుకు రూ.1116 కోట్లు, కలెక్టరేట్ భవనాల నిర్మాణానికి రూ.148 కోట్లు, నాలాల బలోపేతానికి రూ.70 కోట్లు, 20 పార్కుల అభివృద్ధికి రూ.28 కోట్లు, వైకుంఠ ధామాలకు రూ.10 కోట్లు కేటాయించి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. వరంగల్ హైదరాబాద్ రహదారి ఫాతిమా నగర్ సమాంతర బ్రిడ్జి నిర్మాణానికి రూ.78 కోట్లు కేటాయించి బ్రిడ్జి నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు. చైతన్యానికి ప్రతీకగా ఓరుగల్లు నగరం నిలుస్తుందని, భద్రకాళి అమ్మవారి ఆశీస్సులతో నగరంలో అనేక అభివద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు.

కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో చిల్లర రాజకీయాలు చేస్తూ ఇటీవల పదవ తరగతి పరీక్షలలో ప్రశ్నాపత్రాలు లీక్ చేసి విద్యార్థులను తల్లిదండ్రులను అయోమయం చేశారన్నారు. ఎన్నికలు వస్తున్నాయని కాంగ్రెస్ బిజెపి ప్రభుత్వాలు ప్రజలకు మాయమాటలు చెబుతూ ప్రచారం చేస్తున్నారన్నారు. మతాల మధ్య చిత్తూరు రేపు ప్రజలను కేంద్ర ప్రభుత్వం మోసం చేస్తుందని, టిఆర్ఎస్ ప్రభుత్వం అన్నిమతాలను సమానంగా చూస్తుందన్నారు. తెలంగాణ విభజన చట్టంలో కాజీపేట ప్రాంతానికి రైల్వే కోచ్‌ఫ్యాక్టరీ, ములుగు గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని తెలిపినప్పటికీ బిజెపి ప్రభుత్వం కాజీపేటలో రైల్వే పరిశ్రమలు, యూనివర్సిటీ ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. రైల్వే పరిశ్ర మలకు రాష్ట్ర ప్రభుత్వం భూమి కేటాయించినప్పటికీ పరిశ్రమల ఏర్పాటుకు భూ మి పూజచేయకుండా జాప్యం చేస్తుందన్నారు. తెలంగాణ విభజన చట్టంలో వరంగల్ నగరానికి కేటాయించిన రైల్వే పరిశ్రమలు యూనివర్సిటీ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నప్పటికీ స్పందించడం లేదన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాల మాట మరిచారని, ప్రజలను మాయమాటలతో మోసం చేస్తున్న కేంద్ర ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. వరంగల్ నగరాన్ని ఐటీ హబ్ గా తీర్చిదిద్దడానికి రాష్ట్ర ప్రభుత్వం కషి చేస్తుందని అందులో భాగంగానే ఐటీ కంపెనీలో ఏర్పాటు జరుగుతుందన్నారు.

అనంతరం ప్రభుత్వ చీఫ్ విప్ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ మాట్లాడుతూ 30 సంవత్సరాల రాజకీయ అనుభవంలో మాజీ ఎంపీ వినోద్ కుమార్, మంత్రి రామన్న సూచన సలహాలతో ముందుకు వెళుతున్నానని, పదవి ఉన్నా లేకున్న ప్రజల మధ్యలో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కషి చేస్తున్నాను అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో నియోజకవర్గానికి నిధులు తీసుకురావడానికి ఇబ్బందిగా ఉండేదని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటయ్యాక సీఎం కేసీఆర్ నియోజకవర్గానికి కోట్లనిధులు కేటాయించారన్నారు. హైదరాబాదుకు ధీటుగా వరంగల్ నగరం అభివృద్ధి చెందుతుందని ఐటీకంపెనీలో ఏర్పడుతూ 2 వేలమంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు అందించనున్నట్లు తెలిపారు. కార్మికుల కొరకు కార్మికమాసం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 30 సంవత్సరాలుగా ప్రభుత్వ స్థలాలలో గుడిసెలు వేసుకొని నివసిస్తున్న ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల పట్టాలు అందిస్తుందన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు మాజీ పార్లమెంట్ సభ్యులు వినోద్ కుమార్, ఎమ్మెల్సీలు పళ్ళ రాజేశ్వర్‌రెడ్డి, కడియం శ్రీహరి, బసవరాజ్ సారయ్య, బండ ప్రకాష్, తక్కలపల్లి రవీందర్, కౌశిక్ రెడ్డి, పోచంపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యేలు ఆరూరి రమేష్, నన్నపనేని నరేందర్, తాటికొండ రాజయ్య, చల్ల ధర్మారెడ్డి, ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, సుదర్శన్‌రెడ్డి చల్లా ధర్మారెడ్డి, శంకర్‌నాయక్, ఎంపీలు పసునూరి దయాకర్, మాలోతు కవిత, సీతారాంనాయక్, నగర మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ సుందర్ రాజ్‌యాదవ్, గ్రంథాలయ చైర్మన్ అజిత్‌ఖాన్, వికలాంగుల చైర్మన్ వాసుదేవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సభ ప్రారంభానికి ముందు వెనుతిరిగిన జనం .....

కేటీఆర్ బహిరంగ సభ ప్రారంభానికి ముందే సభకు వచ్చిన జనాలు వెనుతిరిగారు. సభ ప్రారంభం ఆలస్యం అవ్వడంతో అసహనానికి గురైన ప్రజలు వెనుతిరగడంతో సభా ప్రాంగణం బోసిపోయింది. ఊహించిన స్థాయిలో సభకు ప్రజలు హాజరు కాకుండానే సభ ముగిసింది.

స్తంభించిన ట్రాఫిక్ ......

మంత్రి కేటీఆర్ సభ జరుగుతుండగా సభకు హాజరై వాహనాలతో ట్రాఫిక్ స్తంభించింది. ఫాతిమా బ్రిడ్జిపై వాహనాలు నిలిచిపోయాయి. ట్రాఫిక్ స్తంభించడంతో స్థానిక ప్రజలు ఇబ్బందులు పడ్డారు.

మొలకెత్తిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

నవతెలంగాణ-దంతాలపల్లి

అకాల వర్షలకు మొలకెత్తిన యాసంగి వరి,మొక్కజొన్న తదితర పంటలను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా వెంటనే కొనాలని అఖిలభారత ప్రగతి శీల రైతు సంఘం అఖిల భారత ప్రగతి శీల వ్యవసాయకార్మిక సంఘం, సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథాల అధ్వర్యంలో శుక్రవారం దంతలపల్లి మండలం పెద్దముప్పారంలో మొలకెత్తిన వరిపంటను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు ఉడుగుల రాములు, కె.రాజశ్వర్‌రెడ్డిలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చెప్పేదొకటి చేసేదొకటి అంటూ విమర్శించారు. రైతులు అకాల వర్షాలతో తీవ్రంగా నష్టపోతుంటే వేడుకలలో మునిగి ఉండటం సరికాదని అన్నారు.గత కొన్నిరోజుల నుండి కొనుగోలు కేంద్రాలలో ధాన్యం రాశులు పోసుకొని రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గత కొద్దీ రోజుల నుండి కురుస్తున్న అకాల వర్షాలు రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. తడిసిన వరి,మొక్కజొన్న తూకాలు చేపట్టకుండా అధికారులు మీనా మేషాలు లెక్కబెట్టడం రైతుల పాలిట శాపంగా మారిందని అన్నారు. ఈకార్యక్రమంలో లినాయకులు కొమ్మనబోయిన వెంకన్న, పెద్ద యాకయ్య, దుడిమెట్ల లింగన్న, గంద్ర ప్రవీణ్, బండి మధులి తదితరులు పాల్గొన్నారు.

బీరప్ప కామరావతి కళ్యాణ మహోత్సవ వేడుకలు

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని గాజులగట్టు గ్రామంలో కురుమల కుల దైవం బీరప్ప కామారావతి కళ్యాణ మహొత్సవంలో భాగంగా శుక్రవారంఎట్టిముల్లెలు మోయడం గొర్లకు బాసింగాలు కట్టడం చల్ల పెరుగు మోయడం సంప్రదాయ ఆచార కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కులపెద్ద కంచఅనిల్,ఆరే వీరన్న, చీర అశోక్, కోరే గౌరయ్య చిర చిన్నమల్లయ్య ఆరే కుమార్, అన్న శ్రీనివాస్, చీర శ్రీనివాస్, కొండే కుమారస్వామి, ఐలయ్య, కుల బంధువులు పాల్గొన్నారు

భర్త మృతిఘటనలో భార్య అరెస్ట్

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని సౌలతండ గ్రామపంచాయతీ శివారు శనిగకుంట తండాకు చెందిన మహిళ నిందితురాలిని అరెస్టుచేసి రిమాండుకు తరలించినట్లు నెల్లికుదురు ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2023 జనవరి 15న శనిగకుంట తండాలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన గుగులోతు ఈర్య కేసులో భార్య కొట్టడం, తిట్టడంతో ఈర్య ఉరి వేసుకొని చనిపోగా భార్యగుగులోతూ అనూషను రిమాండ్‌కి తరలించినట్లు తెలిపారు.

శ్రమజీవులందరి సంపదపై హక్కు ఉంటుంది

నవతెలంగాణ-కొత్తగూడ

కష్టాలకు, దరిద్రానికి మూల కారణం శ్రమదోపిడియేనని, శ్రమజీవులందరికీ సంపదపై హక్కు ఉంటుందని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని ముస్మి గ్రామంలో ముస్మిం ప్రాంతీయ కమిటీ ఆధ్వర్యంలో గట్టి సురేందర్ అధ్యక్షతన కారల్ మార్క్స్ 205 వ జయంతి సందర్భంగా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా పాల్గొన్న గౌని ఐలయ్య మాట్లాడుతూ ప్రపంచ పురోగతి మొత్తం శ్రమజీవి చెమట బొట్టుపై ఆధారపడి ఉందన్నారు. ఆ శ్రమతో సంపద పోగు చేయబడుతుందని ఆ సంపదపై శ్రమజీవులకే హక్కు ఉంటుందని అన్నారు. శ్రమ దోపిడి వల్లనే దేశంలో అంబానీ,అదాని,జిందాల్ వంటి వారు ప్రపంచ కుబేరులుగా తయారవుతున్నారని విమర్శించారు. పెట్టుబడి అనేది దోపిడికి పునాదిగా మారిందని ఈ పెట్టుబడిదారులు రాజకీయాన్ని, పోలీస్, న్యాయ వ్యవస్థను ప్రభావితం చేస్తూ తమ గుప్పెట్లో పెట్టుకుంటున్నారని ఆరోపించారు. శ్రామికులు కార్మికులు కర్షకులు అందరూ



కార్పొరేట్ శక్తులపై తిరుగుబాటు చేసి దీర్ఘకా ల ప్రజాయుద్ధ పందాలో పోరాటంచేసి శ్రమజీవుల రాజ్యం ఏర్పాటు చేయలని పెట్టుబడు దారుల వర్గాన్ని అంతం చేయడం శ్రామిక వర్గప్రజల ఏకైక ఏజెండాగా అదే అంతిమ పోరాటంగా ఉండాలని చెప్పారు.

ఈ కార్యక్రమంలో ముస్మి సర్పంచ్ కల్తీ రమ, ఏఐకేఎంఎస్ జిల్లా సహాయ కార్యదర్శి గుజ్జు దేవేందర్, పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీశైలం, మండల ప్రధాన కార్యదర్శి యాదగిరి యుగంధర్, ఇప్పా ఏరియా కార్యదర్శి పసునూరి రాజమల్లు, గజ్జి సోమన్న, జిట్టబోయిన రామచంద్రు, సిద్ధబోయిన జీవన్, పిట్టల దేవేందర్, ఉప సర్పంచ్ మోహన్ రావు, సతీష్, వెంకన్న, సమ్మక్క,విజయ, జ్యోతి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.





సంక్షిప్త వార్తలు............



మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ రాజు దేవ్‌డేను కలిసిన ప్రజా ప్రతినిధులు

నవతెలంగాణ-భూపాలపల్లి

జయశంకర్ భూపాలపల్లి ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ రాజుదేవ్ డే నియామకమయ్యారు. జిల్లా కేంద్రంలోని వంద పడకల ఆస్పత్రిలోని బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇన్చార్జి ప్రిన్సిపాల్‌గా వ్యవహ రిస్తున్న ప్రొఫెసర్ నాగార్జునరెడ్డి నుంచి బాధ్యతలు స్వీకరించారు. కాకతీయ మెడికల్ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ గా ఉన్న ప్రొఫెసర్ రాజు దేవ్ డేను జిల్లా మెడికల్ కాలేజీకి ప్రిన్సిపాల్ గా నియమించింది. కాగా శుక్రవారం జిల్లా ప్రజా ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించి స్వాగతం పలికారు. ప్రిన్సిపాల్ ను కలిసిన వారిలో జెడ్పి వైస్ చైర్ పర్సన్ కళ్లెపు శోభ రఘుపతిరావు, మున్సిపల్ చైర్ పర్సన్ ఎస్ వెంకటరాణి సిద్దు, బీఆర్ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గండ్ర హరీష్ రెడ్డి, కౌన్సిలర్ మేకల రజిత, టిఆర్ఎస్ మహిళా నాయకులు తిరుపతమ్మ తదితరులు ఉన్నారు.



ఆత్మ చైర్మన్ రమణయ్యకు జడ్పీ చైర్మన్, ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ -తాడ్వాయి

ఇటీవల మండల కేంద్రంలో బైక్ పై నుండి పడి హాస్పిటల్లో వైద్యం పొంది ఇంటి వద్ద ఉన్న ఏటూర్ నాగారం ఆత్మ కమిటీ చైర్మన్ దుర్గం రమణయ్యను ములుగు జడ్పీ చైర్మన్, బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కుసుమ జగదీష్, నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పరామర్శించారు. రమణయ్య త్వరగా కోలుకోవాలని, మళ్ళీ పార్టీ రాజకీయాలలో క్రియాశీలకంగా పనిచేయాలని ఆకాంక్షించారు. మండల ఇన్‌చార్జి పిన్నింటి మధుసూదన్‌రెడ్డి, మల్లంపల్లి ఎంపీటీసీ ప్రభాకర్, విజయ్ క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఉచిత కరాటే శిక్షణ

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కాలేశ్వరంలో మాస్టర్ మహేష్ ఆధ్వర్యంలో కాళేశ్వరం పాఠశాల అవరణలో నిర్వహిస్తున్న ఉచితం కరాటే క్లాస్ నిర్వహిస్తున్నారు. గురువారం 4వ రోజు 27మంది పిల్లలు హాజరు అయ్యారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు ఉపయోగించుకోవాలని మాస్టర్ కోరారు

కార్మికులకు రూ.1000 పెంపు కంటితుడుపు చర్యే : యువైఏప్ఐ

నవతెలంగాణ-మల్హర్‌రావు

మేడే రోజున సిఎం కేసీఆర్ సపాయి కార్మికులకు వెయ్యి రూపాయల వేతనాన్ని పెంచుతామని ప్రకటించడం కంటితుడుపు చర్య అని యువైఏప్ఐ (బారత యువజన సమైక్య) రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు యాదవ్ శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్కడి మున్సిపల్ కార్మికులకు రూ.21వేల వేతనాన్ని అమలు చేస్తుందన్నారు. రాష్ట్ర మొదటి పిఆర్సిలో కాంట్రాక్ట్ ఉద్యోగ కార్మికులకు వేతనాలు 19వేల రూపాయలు నిర్ణయించారని, కానీ తెలంగాణ ప్రభుత్వం 3,400 వేల రూపాయల భారీ కోత విధించి రూ.15,600 ఇస్తూ జీవో 60 జారీచేసి అన్యాయం చేశారన్నారు. ఏపీ ప్రభుత్వం మాదిరిగా వేతనాన్ని అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించి,కార్మికులను పర్మినెంట్ చేయాలని, సమస్యలను పరిష్కరించాలని కోరారు.

బుద్ధ పూర్ణిమ వేడుకల్లో ఎమ్మెల్యే శ్రీధర్

నవతెలంగాణ-మల్హర్‌రావు

కర్ణాటక రాష్ట్రంలోని గుల్బర్గా జిల్లాలో బుద్ధ పూర్ణిమ (జయంతి) సందర్భంగా బుద్ధ పూర్ణిమ వేడుకల్లో జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేతో కలిసి ఏఐసీసీ సెక్రెటరీ ,మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేశ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

వధూవరులకు ఆశీర్వాదం

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల నాయకులు, పొలంపల్లి శ్రీనివాస్ మేన కోడలు రవళి-అన్వేష్ వివాహం శుక్రవారం జరిగింది. సర్పంచ్ శ్రీపతిబాపు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. కాళేశ్వరం దేవస్థాన డైరెక్టర్ సిద్ధాంతి భాను ప్రకాష్, మాజీ డైరెక్టర్, మండల సీనియర్ నాయకులు కూరతోట శ్రీహరి, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్, సీనియర్ మండల మహిళా నాయకురాలు అన్నమనేని అరుణ పాల్గొన్నారు.

పీఏసీఎస్ చైర్మన్ చల్ల ఆశీర్వాదం

మహాదేవపూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు పొలంపల్లి శ్రీనివాస్ మేన కోడలు రవళి-అన్వేష్ వివాహం శుక్రవారం జరిగింది. పిఏసిఎస్ చైర్మన్ సల్ల తిరుపతి రెడ్డి పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఉపసర్పంచ్ సల్మాన్ ఖాన్, యువ నాయకులు గఫ్ఫార్ ఖాన్, ఫరాజ్ ఖాన్, మనోజ్ పాల్గొన్నారు.

దుద్దిళ్ల శ్రీను బాబు ఆశీర్వాదం

మహాదేవపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అక్బర్ ఖాన్ కుమార్తె వివాహం శుక్రవారం జరిగింది. వధూవరులను దుద్దిళ్ల శ్రీనుబాబు ఆశీర్వదించారు. అనంతరం రాపెల్లికోట గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న పరిసవేనా ఐలయ్యను పరామర్శించారు. ఆయన వెంట గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కళ్ల గట్టయ్య, తిరుపతి, నీలయ్య ఉన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం

పాల్గొన్న ఎమ్మెల్యే రాజయ్య

నవతెలంగాణ-రఘునాథపల్లి







మండల కేంద్రంలో శ్రీవిజయదుర్గ మాత,ఎల్లమ్మ, పోచమ్మ, ముత్యాలమ్మ మైసమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం ఘనంగా జరిగింది. శుక్రవారం నాలుగవ రోజు సందర్భంగా దుర్గామాత ఆలయం వద్ద వేద పండితులు, గ్రామ పురోహితులు చోల్లేటి వెంకటరమణ శర్మ, చోల్లేటి సంతోష్ శర్మ, పిండిపోలు శ్రీనివాస్ ఆచార్య నేతృత్వంలో, కూచి వెంకటసాయి ప్రసాద్ శర్మ, అనంతసాగర్ సరస్వతి దేవి దేవాలయ ప్రధాన పూజారి విద్యాధర శర్మ, చంద్రశేఖర శర్మలు పూజలు హెూమాలు, శాంతి కళ్యాణం లాంటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య, సర్పంచ్ పోకల శివకుమార్-లావణ్య దంపతులు హాజరయ్యారు. అనంతరం నిర్వాహకులు మహా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ స్టేషన్‌ఘనపూర్ ఇన్‌చార్జి, మాజీ ఎంపీపీ ఎర్రోళ్ల కుమార్ గౌడ్, జనగామ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ముసిపట్ల విజయ్, కంచనపల్లి పీఏసీఎస్ చైర్మన్ చీమలపాటి రవీందర్ జీ, బీఆర్ఎస్ మండల సమన్వయ కమిటీ కోఆర్డినేటర్ నామాల బుచ్చయ్య, మండల యూత్ అధ్యక్షుడు దుబ్బాక హరీష్ గౌడ్, ఉత్సవ కమిటీ నిర్వాహకులు జనగామ జిల్లా జడ్పిటిసిల ఫోరమ్ అధ్యక్షుడు బొల్లం మణికంఠ (అజయ్) పోరెడ్డి రాఘవ రెడ్డి,దుబ్బాక నాగేష్, శ్రీహరి, చీమలపాటి శ్రీనివాస్, మర్కాల వెంకటరెడ్డి, శాత్రాశి రాములు, కల్ప గురి ప్రభాకర్, వెంకటయ్య, మాజీ సర్పంచ్ చీమలపాటి మల్లయ్య జీ, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కూరెల్లి ఉపేందర్, దుర్గామాత ఆలయ పూజారి మొగిలి ఆంజనేయులు ముదిరాజ్ పాల్గొన్నారు.

హనుమాన్ విగ్రహ ఏర్పాటుకు మంత్రి భూమి పూజ

నవతెలంగాణ-పాలకుర్తి



మండల కేంద్రంలోని శ్రీ పాటిమీది ఆంజనేయ స్వామి ప్రాంగణంలో 51 అడుగుల ఆంజనేయ స్వామి విగ్రహం ఏర్పాటుకు దాతలు పసునూరి సత్యనారాయణ మాధవి , బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పసునూరి. నవీన్‌కుమార్ మాలశ్రీ దంపతుల సహకారంతో విగ్రహ ప్రతిష్టపన కోసం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఆంజనేయ స్వామి తొలి మాలదరణ గురూజీ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ దుర్గా ప్రసాద్, ఎంపీపీ నల్లా నాగిరెడ్డి, జడ్పీటీసీ పుస్కురి. శ్రీనివాసరావు, జడ్పీ కో అప్షన్ సభ్యులు ఎండ మాదార్, సర్పంచ్ వీరమనేని యాకాంతారావు, ఆలయ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్యశర్మ ప్రజా ఆలయ అర్చకులు గంగు రఘు శర్మ ప్రజాప్రతినిధులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జంగ్ సైరన్‌ను విజయవంతం చేయాలి : కొమ్మూరి

నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్



ఈనెల 8న హైదరాబాదులోని సరూర్‌నగర్ లో నిర్వహించే నిరుద్యోగ జంగ్ సైరన్‌ను విజయవంతం చేయాలని పిసిసి సభ్యులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కోరారు. శుక్రవారం జనగామలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థి, నిరుద్యోగ వ్యతిరేక విధానాలపై పేపర్ లీక్‌లకు నిరసనగా నిరుద్యోగ జంగ్ సైరన్ సభ సందర్భంగా ఏర్పాటు చేసే భారీ బహిరంగ సభకు ప్రియాంక గాంధీ హాజరవుతున్నట్లు తెలిపారు. పార్టీ ముఖ్య నాయకులంతా గ్రామాల వారీగా సమావేశాలు ఏర్పాటు చేసుకొని జన సమీకరణ చేయాలని కోరారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించలేని పరిస్థితుల్లో నిరుద్యోగులకు ఉద్యోగ భృతి ఇస్తామన్న ప్రభుత్వం ఆ విషయాన్ని మరిచిందని ఆరోపించారు. ఆ విధంగా 51 నెలలుగా ఒక్కో నిరుద్యోగికి 1,60, 000 నిరుద్యోగ భృతి ప్రభుత్వం బాకీ ఉందని, రాష్ట్రంలో 30 లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు 8న నిర్వహించే నిరుద్యోగ జంగ్ సైరన్ సభకు వేలాదిగా తరలిరావాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర సేవాదళ్ ఆర్గనైజర్ సుంరి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిటిసి దూడల సిద్ధయ్య గౌడ్, ఆలేటి సిద్ధిరాములు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు లింగాల నర్సిరెడ్డి, జాయ మల్లేశం, లింగాల రాజేందర్ రెడ్డి, పిడుగు సుదర్శన్, తమ్మడపల్లి గ్రామ నాయకులు మూల రాజిరెడ్డి, పసరమట్ల గ్రామ శాఖ అధ్యక్షుడు నారాయణ, సూదగాని కష్ణ, కామిడి జీవన్ రెడ్డి, రాగుల శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

టికెట్ ఎవరికిచ్చినా గెలుపు కోసం కృషి చేయాలి

బెల్లంకొండ నరసింహరావు

నవతెలంగాణ-మహదేవపూర్



మంథని నియోజకవర్గంలోటిఆర్ఎస్ పార్టీ టికెట్ ఎవరికీ ఇచ్చినాఅందరూ కలిసికట్టుగా పనిచేయాలని మాజీ డిఎస్పి సీనియర్, బీఆర్ఎస్ నాయకులు బెల్లంకొండ నరసింహారావు అన్నారు. రిటైర్డ్ సింగరేణి ఉద్యోగిబొమ్మిరెడ్డితో కలిసి శుక్రవారం మండల కేంద్రంలో సట్టా మురళి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రావడానికి అనేకపట్టుదలతో పోరాటం చేశారని నేడు దేశవ్యాప్తంగా వచ్చే ఎన్నికలలో పోటీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. మంథని నియోజకవర్గంలో నెల రోజుల నుండి అన్ని మండలాలు తిరుగుతూ పార్టీ గెలుపు కోసం కృషి చేయా లని అన్నారు. ఇందుకు పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో కమాన్పూర్ మాజీ ఎంపీపీఎం రామచంద్ర గౌడు మహదేవపూర్ సింగల్ విండో మాజీ చైర్మన్ మోహన్ రెడ్డి ఉన్నారు

జిల్లా కలెక్టర్‌కు శ్రీనివాసరావు ఆత్మీయ స్వాగతం

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి దేవస్థానంకు వచ్చిన భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా దంపతులకు శుక్రవారం దేవస్థానం చైర్మన్ లింగంపల్లి శ్రీనివాసరావు ఆలయ అర్చకులతో కలిసి ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం జిల్లా కలెక్టర్ దంపతులు స్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వారి వెంట దేవస్థానం డైరెక్టర్లు దేవస్థానం సిబ్బంది, అర్చకులు ఉన్నారు.

వాహనాల తనిఖీలు

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండల కేంద్రంలో శుక్రవారం వాహనాలు తనిఖీలు చేపట్టి సరియైన ధ్రువీకరణ పత్రాలు లేని వాహనదారులకు జరిమానా విధించి అనుమానితులను ప్రశ్నించి వదిలిపెట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ భవాని సేన మాట్లాడుతూ డ్రైవర్లు అజాగ్రత్తగా, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని అన్నారు. ప్రతి డ్రైవర్ సరైన ధృవీకరణ పత్రాలు వెంట ఉంచుకోవాలన్నారు. సివిల్ సిఆర్పి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆన్లైన్ దరఖాస్తుల స్వీకరణ : డీఈఓ పాణిని

నవతెలంగాణ - ములుగు

డైరెక్టర్ పాఠశాల విద్యాశాఖ, రాష్ట్ర పథక సంచాలకులు సమగ్ర శిక్ష, తెలంగాణ ఆదేశానుసారం రాష్ట్రంలో సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో నడుస్తున్న కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో తాత్కాలికంగా కాంట్రాక్టు పద్ధతిపై పనిచేస్తున్న స్పెషల్ ఆఫీసర్లు, పిజిసి. ఆర్టిలు, సిఆర్ టిలు, ఎఎన్ఎం, అకౌంటెంట్లు, పిఇటీలు ప్రస్తుతం ఉన్న కెజిబివి నుండి ఇతర కెజిబివిలకు మార్పును కోరేవారు తమ అభ్యర్థనలను సమగ్ర శిక్షా వెబ్సైట్ https://transfers.cdse.telangana.gov.inనందు ఆన్లైన్లో ఈనెల 6 నుండి 9 వరకు సమర్పించాల్సి ఉంటుందని జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని శుక్రవారం తెలిపారు. ఈ ప్రక్రియ పూర్తిగా ఆన్లైన్ ద్వారా నిర్వహిస్తారన్నారు. సమగ్ర వివరాలు, సూచనలు, మార్గదర్శకాల కోసం వెబ్సైట్‌ను సందర్శించాలన్నారు.

పంచాయతీ కార్యదర్శుల సమ్మె @8వ రోజు

నవతెలంగాణ- కాటారం

తమను రెగ్యులైజేషన్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మె మండలంలో శుక్రవారం 8వ రోజు కొనసాగింది. ప్రభుత్వం జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులైజేషన్ చేయాలని మండలంలోని కారో బార్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సిబ్బంది మాట్లాడుతూ.. పంచాయతీ కార్యదర్శుల సమస్యలపై, వాళ్లకు జరిగే అన్యాయాలపై పలు అంశాలపై మాట్లాడుతూ... గ్రామపంచాయతీ సిబ్బంది తరపున పూర్తి అండదండలు సహకారం ఉంటుందన్నారు. కోవిడ్ సమయంలో కార్యదర్శులు చేసిన సేవలకు జాతీయ అవార్డులు తెచ్చిపెట్టారు కానీ, కార్యదర్శులను రాష్ట్ర ప్రభుత్వం ఇలా దిక్కుతోచని పరిస్థితుల్లోకి తేవడం దౌర్భాగ్యమని సంఘీభావం తెలిపారు. కారోబార్ సంఘం మండల నాయకులు కోడెల దామోదర్, దామరకుంట, గుండ్రాత్ పల్లి, గూడూరు గ్రామపంచాయతీ సిబ్బంది, జూనియర్ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు



గణపురం : జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలని సమ్మె చేస్తున్న సమ్మె శుక్రవారం నాటికి ఎనిమిదవ రోజుకు చేరుకుంది. మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు చేస్తున్న పంచాయితీ కార్యదర్శుల వినూత్న రీతిలో వంటావార్పు చేసి నిరసన తెలిపారు. పంచాయతీ కార్యద ర్శులను నాలుగు సంవత్సరాలుగా వెట్టి చాకిరి చేయించుకొని వారిని నట్టెట ముంచాడన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పరిష్కరించాలని వేడుకున్నారు. పంచాయతీ కార్యదర్శులు శరత్, పుప్పాల శ్రీకాంత్, ముక్కెర హేమంత్, సాయిని రమేష్, శఫీ, రాజు, అజయ్, నరేష్, రాకేష్, నవీన్, శ్రావణి, దివ్య శ్రీ, సరిత, గౌతమి, తదితరులు పాల్గొన్నారు.

నర్మెట్ట :జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సమ్మె న్యాయబద్ధమైన ప్రభుత్వం స్పందించి వారి సమస్యలను పరిష్కరించాలని జడ్పీటీసీ మాలోతు శ్రీనివాస్ నాయక్ అన్నారు. శుక్రవారం నర్మెట మండలంలో వారి నిరవధిక సమ్మె 8వ రోజులో భాగంగా సమ్మెకు ఆయన మద్దతు తెలిపారు. సర్పంచ్‌లు,ఉప సర్పంచ్‌లు సంఘీభావం తెలిపారు. బొమ్మకూరు సర్పంచ్ బానోత్ శంకర్‌నాయక్, సూర్య బండ తండ ఉపసర్పంచ్, దరంసోత్ కోమురెల్లి లోకీయా తండా సర్పంచ్ కిరణ్ నాయక్ పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి : డీటీఎఫ్

నవతెలంగాణ-భూపాలపల్లి

రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాల వల్ల జిల్లాలో నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్(డీటీఎఫ్) జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి రమణ రెడ్డి, ఏ తిరుపతి డిమాండ్ చేశారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ పంట నష్టం జరిగిన ప్రాంతాలను సర్వే చేసి ప్రతిపాదనలు పంపినప్పటికీ, ఇప్పటికీ రైతులకు నష్టపరిహారం రాలేదని పేర్కొన్నారు. 2020 నుండి పంటల బీమా పథకం అమలు కాకపోవడంతో రైతులకు పరిహారం అందడం లేదని, పంటల బీమా ను ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. పొలాల నుండి దాన్య సేకరణ జరుగుతున్న ప్రస్తుత తరుణంలో కొనుగోలు కేంద్రాలు పెంచి తడిసిన ధాన్యాన్ని కూడా సేకరించాలని పేర్కొన్నారు. జిల్లా అంతా లోతట్టు ప్రాంతమైనందున, వ్యవసాయ సౌకర్యాలు కూడా అంతంత మాత్రంగానే ఉన్న జిల్లా అని ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అకాల వర్షాల కారణంగా మూడేళ్లలో దాదాపు 56 వేల కోట్ల పంట నష్టం జరిగిందని, ఇలాంటి నష్టాల నుండి గుణపాటాలు తీసుకుని రైతులకు ప్రత్యామ్నాయం చూపించి ఆదుకోవాలని పేర్కొన్నారు. ఇలాంటి పంట నష్టాలతో చిన్న సన్న కారు మధ్యతరగతి రైతులు అకాల వర్షాల నష్టంతో పంటలు చేతికి రాక వారి పిల్లల ఫీజులు కట్టలేక చదువులకు దూరమై డ్రాప్ అవుట్ గా మారే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఇవ్వాల్సిన పంట నష్టపరిహారం సకాలంలో ఇవ్వాలన్నారు.

దళితబంధులో లంచం తీసుకోవడం సిగ్గుచేటు

ఎంఎస్పీ జిల్లా ఇన్‌చార్జి అంబాల చంద్రమౌళి

నవతెలంగాణ-భూపాలపల్లి



దళితబంధులో లంచం తీసుకోవడం సిగ్గుచేటు అని అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేలను బర్తరఫ్ చేయాలని ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు అంబాల చంద్రమౌళి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ బట్టు విజయకుమార్ ఆధ్వర్యంలో నిరవధిక దీక్షలు చేపట్టారు. ముఖ్య అతిథిగా ఆయన హాజరై ప్రారంభించి మాట్లాడుతూ...దళిత బంధు పథకంలో లబ్ధిదారుల వద్ద రూ 2 నుండి 3 లక్షల రూపాయలు తీసుకున్న ఎమ్మెల్యేల చిట్టాను బహిరంగపరచాలని డిమాండ్ చేశారు. అవినీతి ఎమ్మెల్యేల చిట్టా ఉందని మాట్లాడుతున్న కేసీఆర్ ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోకుండా హెచ్చరిక చేసి వదిలేయడమంటే అవినీతిని ప్రోత్సహించడమేనన్నారు. ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ బట్టు విజయ్‌కుమార్ మాట్లడుతూ... అవినీతి ఎమ్మెల్యేలను పార్టీ నుండి సస్పెండ్ చేయకపోతే కేసీఆర్ ప్రభుత్వమే అవినీతి ప్రభుత్వమని దళిత సమాజం భావిస్తుందని అన్నారు. రాష్ట్ర గవర్నర్ తక్షణమే స్పందించి ముఖ్యమంత్రి కార్యా లయం నుండి ఎమ్మెల్యేల చిట్టాను తెప్పించుకోవాలని అన్నారు. తీసుకున్న డబ్బులను తిరిగి లబ్ధిదారులకు ఇప్పించాలని డిమాండ్ చేశారు. అవినీతి లేకుండా దళిత బంధును అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలు గమ నించి ప్రబుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు మే 10 న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కలెక్టరేట్లను దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా కన్వీనర్ గట్ల రాజన్న, నియోజకవర్గ ఇన్చార్జ్ గాజుల బీక్షపతి, మండల కన్వీనర్ అంతడుపుల సురేష్, పట్టణ కన్వీనర్ దోర్నాల రాజేందర్, నాయకులు వైనాల శోభన్ బాబు మంద తిరుపతి, మంద తిరుపతి,దోర్నాల భరత్, దోర్నాల భార్గవ్ రేణిగుంట్ల లడ్డు, నర్సింగరావు , భద్రయ్య రాజకుమార్, డేవిడ్, తదితరులు పాల్గొన్నారు.



అంగరంగ వైభవంగా నాంచారమ్మ జాతర

నాలుగు రాష్ట్రాల నుంచి తరలొచ్చిన జనం

పట్టు వస్త్రాలు సమర్పించిన జాతర కమిటీ చైర్మన్ రాజు దంపతులు

నవతెలంగాణ-వెంకటాపూర్



వెంకటాపూర్ మండలంలోని రామాంజాపూర్ గ్రామపంచాయతీ పరిధి పంటపొలాల మధ్య ఎరుకల నాంచారమ్మ జాతర శుక్రవారం వైభవంగా జరిగింది. ఉదయం లక్ష్మీదేవిపేట గ్రామం నుంచి ఆనవాయితీగా దేవుడి విగ్ర హం తీసుకువచ్చారు. జాతర కమిటీ చైర్మన్ లోకిని రాజు దంపతులు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఐదుగురు పేద పండితులతో హెూమగుండం కాల్చి నాంచారమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల్లో లోకిని రాజు తో పాటు ములుగు జిల్లా అధ్యక్షుడు బిక్షపతి ప్రధాన కార్యదర్శి పల్లకొండ భాస్కర్ కోశాధికారి పాలకుర్తి సురేష్ దంపతులు పాల్గొన్నారు. భక్తులకు సౌకర్యాలు కల్పించడంతోపాటు సహకరించిన వారిని సన్మానించారు. అనంతరం జాతరకు తరలివచ్చిన నాలుగు రాష్ట్రాల ఎరుకలకులస్తులతో పాటు చుట్టుపక్కల గ్రామాల భక్తులకు సర్వర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ములుగు ,భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహమ్మద్ మహా అన్నదానం ఏర్పాటు చేశారు. జాతర ప్రాంగణంలో సబ్ రిజిస్ట్రార్ చేతుల మీదుగా ఎరుకల చరిత్ర, సంస్కృతి పుస్తకాన్ని ఆవిష్కరించారు. రామానుజపూర్, నారాయణగిరి పల్లి, లక్ష్మీదేవి పేట గ్రామాల సర్పంచులు తుమ్మేటి రాజిరెడ్డి, మాడ ప్రకాష్ , గట్టు కుమారస్వామి, బిజెపి మండల అధ్యక్షుడు భూక్య జవహర్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ క్యాంపు ఏర్పాటు

జాతరకు వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నాంచారమ్మ జాతర వద్ద డాక్టర్ భవ్య ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. ఏఎన్ఎం లు స్వర్ణలత, శశికాంత ఆశా వర్కర్లు జ్యోతి, రమ, శోభ, సునీత, సరిత, కనకలక్ష్మి, సంధ్య ఉన్నారు.

నాంచారమ్మను జీఎస్ఆర్ సందర్శన

కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి గండ్ర సత్యనారాయణ రావు, జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్‌హెచ్‌ఆర్‌సి) రాష్ట్ర అధ్యక్షుడు మొగుళ్ల భద్రయ్య, ములుగు జిల్లా ప్రజాసంఘాల నాయకుడు ముంజాల బిక్షపతి ప్రత్యేకంగా దర్శించారు. ఎరుకల సంఘం నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి మల్లేశం ,మంగరాయి రాజు, హనుమకొండ జిల్లా లోకిని, సమ్మయ్య, మానుపాటి రమేష్ భూపాలపల్లి జిల్లా సంసారం రాజు ,కేతిరి సారయ్య, కేతిరి రమేష్, పెద్దపల్లి జిల్లా నాయకులు రేవెల్లి తిరుపతి, కుర్ర లింగయ్య, కరీంనగర్ జిల్లా నాయకులు కూతాటి శ్రీనివాస్, బండి సమ్మయ్య, రాష్ట్ర మహిళా నాయకులు వనం భవాని, రాణమ్మ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోనేటి రాజు, కేతిరి రాజశేఖర్, ములుగు జిల్లా నాయకులు పాలకుర్తి ప్రమీల, దాసరి గంగయ్య ,కూరాకుల సరోజన, యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ లోకిని పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

పురాతన దేవాలయాలను కాపాడుకోవాలి : ఎన్‌ఎచ్‌ఆర్‌సి

కాకతీయుల కాలంనాటి పురాత న దేవాలయాలు కాపాడుకోవాలని జాతీయ మానవ హక్కుల కమిటీ(ఎన్ హెచ్‌ఆర్‌సీ) రాష్ట్ర అధ్యక్షులు మొగుళ్ళ భద్రయ్య అన్నారు. శుక్రవారం రామాంజపూర్ గ్రామ శివారులో ఎరుకల నాంచారమ్మ జాతర సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ లోకిని రాజు అధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాకతీయుల కాలం నాటి ఈ ఆలయం శిథిలావస్థకు చేరిందని, పునరుద్ధరణకు నోచుకోకపోవడం దురదష్టకరమని అన్నారు. రామప్ప దేవాలయం యునెస్కో గుర్తింపు పొందిన సందర్భంగా వాటి ఉప ఆలయాలను కూడా పునరుద్ధరణ పనులు చేపట్టాలని కోరారు. ఐకమత్యంతో పెద్ద ఎత్తున జాతరను నిర్వహించుకుంటున్న ఆలయ కమిటీని కుల సంఘం నాయకులను అభినందించారు. సర్పంచులు తుమ్మెటి రాజిరెడ్డి, మాడ ప్రకాష్,కుమారస్వామి ఎరుకల సామాజిక వర్గం ప్రముఖులు జాతీయ సేవారత్న అవార్డు గ్రహీత పాలకుర్తి సూరయ్య, జిల్లా నాయకులు పల్లకొండ భాస్కర్, కేతిరి బిక్షపతి, అశోక్, పాలకుర్తి సురేశ్, కిషన్, దేవర్ల సతీష్, వివిధ జిల్లాల నాయకులు పాల్గొన్నారు.

నవగ్రహ విగ్రహ ప్రతిష్ఠాపన.. హాజరైన నేతలు

నవతెలంగాణ -తాడ్వాయి



మండలంలోని కాల్వపల్లి గ్రామంలో శుక్రవారం నవగ్రహ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి ములుగు జిల్లా జెడ్పి వైస్ చైర్ పర్సన్ బడే నాగజ్యోతి దంపతులు, బిఆర్ఎస్ నాయకులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద బ్రాహ్మణ మంత్రోచ్చారణల మధ్య నవగ్రహ విగ్రహ ప్రతిష్టాపన నిర్వహించారు. కాల్వపల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ భక్తులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్థులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే సుధాకర్‌రావు దంపతుల పూజలు

నవతెలంగాణ పాలకుర్తి



శ్రీసోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే, ప్రముఖ వైద్యుడు డాక్టర్ ఎన్. సుధాకర్ రావు, విజయలక్ష్మి దంపతులు శుక్రవారం స్వామివారికి అభిషేకం, అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు స్వామివారి శేష వస్త్రాలతో సన్మానించి, స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ,ఆలయ ఈవో బి. లక్ష్మీ ప్రసన్న ,సూపర్డెంట్ కొత్తపల్లి వెంకటయ్య ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

కనుల పండుగగా స్వామి వారల శోభాయాత్ర

నవతెలంగాణ-పాలకుర్తి



పాలకుర్తి మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర లక్ష్మి నరసింహ స్వామి ఆలయ కార్య నిర్వహణ అధికారి బి లక్ష్మీ ప్రసన్న పర్యవేక్షణలో శివ పార్వతి ,లక్ష్మి నరసింహస్వామి ఉత్సవ విగ్రహాలను పల్లకిలో ఏర్పాటు చేసి రంగురంగుల పూలతో అలంకరించారు. శుక్రవారం ఉదయం నాలుగు గంటలకు ఆలయ అర్చకుల మధ్య స్వామివారి రథోత్సవాన్ని ఊరేగింపుగా ఆలయం నుండి పురవీధుల గుండా రథోత్సవ యాత్ర కొనసాగించారు. ఆలయ అర్చకులు మతగజం నాగరాజు ఆలయ సిబ్బంది బోనగిరి అశోక్ , గూడూరు నిరంజన్ తదితరులు పాల్గొన్నారు









మంగపేటలో శ్రీలక్ష్మీనసింహస్వామి, ఆదిలక్ష్మీ, చెంచులక్ష్మీ అమ్మవార్ల



కల్యాణం... వైభోగం..

భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య దంపతుల పట్టు వస్త్రాలు సమర్పణ

రాష్ట్ర ప్రభుత్వం నుండి ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు అందజేత

తరలివచ్చిన లక్ష మంది భక్తులు

పోలీసుల భారీ బందోబస్తు

నవతెలంగాణ-మంగపేట

మలుగు జిల్లా మంగపేటలో శ్రీలక్ష్మీనసింహస్వామి, ఆదిలక్ష్మీ, చెంచులక్ష్మీ అమ్మవార్ల కల్యాణం లక్షలాదిగా తరలివచ్చిన సందర్శకుల కోలాహలం మధ్య శుక్రవారం మధ్యాహ్నం 12గంటలకు అంగరంగ వైభవంగా జరిగింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయం నుండి ప్రత్యేకంగా విచ్చేసిన ఆగమశాస్త్ర పండితులు, యాజ్ఞికులు అమరవాది మురళీ కష్ణమాచార్యుల బంధం ఆధ్వర్యంలో వేదమంత్రోచ్ఛరణలతో రమనీయంగా కల్యాణం జరిపించారు. స్వామి వారి కల్యాణానికి భ్రదాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య, పద్మ దంపతులు ముఖ్య అతిధిగా హాజరై పట్టు వస్త్రాలు సమర్పించగా తెలంగాణ ప్రభుత్వం నుండి ఆలయ పునరుద్ధరణ కమిటీ చైర్మన్ నూతులకంటి ముకుందం-స్వప్న దంపతులు, దేవాదాయ ధర్మదాయశాఖ కార్యనిర్వహణాధికారి శ్రవణం సత్యనారాయణ-హైమావతి దంపతులు ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పించారు. కల్యాణాన్ని తిలకించేందుకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, చత్తీస్గడ్, మహారాష్ట్ర రాష్ట్రాల నుండి భక్తులు (సందర్శకులు) భారీగా తరలివచ్చి కల్యాణాన్ని తిలకించారు. కల్యాణం తంతును భక్తులకు అర్థమయ్యే రీతిలో భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయం రామాయణ పారాయణం వేదపండితుడు ఎస్వీజీ కష్ణమాచార్యులు తెలుగులోకి అనువదించారు. కల్యాణం తిలకించేందుకు లక్షలాదిగా తరలివచ్చిన సందర్శకులకు దేవాదాయ ధర్మదాయశాఖ అధికారులు హేమాచలం కల్యాణ మండపంలో ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో పాటు భక్తులు కల్యాణం వీక్షించేందుకు ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటుచేశారు. ఆలయ ప్రాంగమంతా చలువ పందిర్లు, పచ్చిపూల అలంకరణలు, విధ్యుత్ దీపాలంకరణ, క్యూలైన్లు, ఆలయ, టీటీడీ ఆలయ వాలంటీర్లతో చల్లని తాగునీటి, మజ్జిగ ప్యాకెట్ల సరఫరా సదుపాయాలు ఏర్పాట్లు చేశారు.

చింతామణి వద్ద సందర్శకుల రద్దీ

కల్యాణంకు హాజరైన సందర్శకులు చింతామణి సెలయేరు సందర్శించి నీటిని పట్టుకునేందుకు పోటీపడ్డారు. గర్భాయలయంలోని స్వామివారి పాదాల చెంత నుండి ప్రవహించే చింతామణి సెలయేటి నీరుకు ఎంతో ప్రాముఖ్యత ఉండడంతో బ్రహ్మోత్సవాలకు హాజరైన సందర్శకులు ముందుగా చింతామణి చేరుకుని స్నానాలు చేసి గర్భాలయంలో స్వామిని దర్శించుకోవడం ఆనవాయితీ. దీంతో లక్షలాదిగా తరలివచ్చిన సందర్శకుల సౌకర్యార్థం దేవాదాయ ధర్మాదాయశాక అధికారులు చింతామణి వద్ద స్నానపు గదులు, మరుగుదొడ్లు ఏర్పాటు చేశారు. సందర్శకుల రద్దీ ఎక్కువగా ఉండడంతో మరిన్ని సౌకర్యాలు కల్పించాల్సిఉందని అసౌకర్యాలపై పెదవి విరిచారు. చింతామణికి చేరుకున్న వేలాది సందర్శకులు అదికారుల అసౌకర్యాలపై ఒకింత విమర్శలు చేశారు. సందర్శకులకు శుక్రవారం మండలంలోని గాంధీనగర్, నర్సింహాసాగర్ గ్రామాలకు చెందిన ముఖ్యులు మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కల్యాణంకు హాజరైన లక్ష మందికి మహా అన్నదానం నిర్వహించడం దష్టంగా భావిస్తున్నట్లు అన్నదాన నిర్వాహకులు, కమిటీ సభ్యులు, గ్రామస్తులు తెలిపారు. అన్నదానంలో గ్రామస్తులు ఆచంట శ్రీనివాస్, దోనేపూడి ప్రభాకర్, దోనేపూడి వెంకట్రావు, గాదె



శ్రవన్ కుమార్, నర్సింహారావు, వెంకన్న, దొప్పలపాటి అప్పారావు, సీతారామయ్య, ఉప్పలపాటి ప్రభాకర్, మల్లేష్ యాదవ్, ఈదుగంటి దేవేందర్, కరుటూరు సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాలకు భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య దంపతులు, ములుగు జడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి దంపతులతో పాటు ఇతర ప్రముఖులు హాజరుకావడంతో ఏటూరునాగారం సీఐ మండల రాజు, ములుగు సీసీఎస్ నుండి మరో సీఐ, మంగపేట ఎస్సై తాహిర్ బాబాల ఆధ్వర్యంలో ఏటూరునాగారం, తాడ్వాయి, కన్నాయిగూడెం, పేరూరు ఎస్సైలతో పాటు ములుగు హెడ్ క్వాటర్ నుండి ఇద్దరు ఆర్ఎస్సైలు సుమారు నూట ఇరవై మంది సివిల్, సీఆర్పీఎఫ్ సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కల్యాణం తిలకించేందుకు మూడు రాష్ట్రాలకు చెందిన సుమారు లక్షకు పైగా సందర్శకులు వస్తున్నట్లు తమకున్న అంచనా మేరకు పోలీస్, దేవాదాయ ధర్మదాయ శాఖ అధికారుల సమన్వయంతో భక్తులకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ ఆంక్షలు చేపట్టినట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాలకు కార్లు, ట్రావెల్స్ వెహికిల్స్ లతో మాజరయ్యే





భక్తుల కోసం గుట్టకు కిలోమీటర్ దూరంలో పార్కింగ్ ఏర్పాటు చేశారు. పోలీసు బలగాలు ట్రాఫిక్ నియంత్రణకు అడుగడుగునా భద్రాతా చర్యలు చేపట్టడంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోలేదు. జాతరకు హాజరైన సందర్శకుల భద్రతే లక్ష్యంగా తమ సిబ్బంది పని చేసినట్లు సీఐ మండల రాజు, ఎస్సై తాహిర్ బాబాలు తెలిపారు.

మంత్రి కేటీఆర్ పర్యటన దృశ్యమాలిక



